ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, మార్చి 19, 2015,

ఇరవై మూడవ సమావేశం, సంపుటం-2, నంబరు-9,

**THURSDAY, THE 19th DAY OF MARCH, 2015,**

**TWENTY THIRD SESSION, VOLUME - 2, NO.9,**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**గురువారం, మార్చి 19, 2015.**

## అధికార నివేదిక

---

### విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం, ప్రకటన

(2) ప్రశ్నోత్తరాలు

(3) బడ్జెటుపై చర్చ కొనసాగింపు

(4) ప్రత్యేక హోదాతో సహా, 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్ట నిబంధనల అములుపై లఘు చర్చ.

---

# ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
# THURSDAY, THE 19th DAY OF MARCH, 2015.

(THE HOUSE ASSEMBLED AT 10.00 a.m.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

(1) **వాయిదా తీర్మానం ః**

MR. CHAIRMAN: Today, I have received one Adjournment Motion.

The Adjournment Motion given notice of by Dr. M. Geyanand with regard to ensuring job security and timely payment of salaries to contract and outsourcing employees working in different organizations coming under Medical and Health Department, has been disallowed.

డా. ఎం. గేయానంద్ ః (ఉపాధ్యాయ నియోజక వర్గం – కడప, అనంతపురం, కర్నూలు) అధ్యక్షా, ఈ రోజు వైద్య, ఆరోగ్య శాఖలో చాలావిచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది. వేలాది మంది కాంట్రాక్ట్, పొరుగుసేవల సిబ్బంది నెలల తరబడి జీతాలు లేకుండా పనిచేస్తున్నారు. వాళ్లలో సుమారు 15 నుంచి 20 మంది వరకు హైదరాబాదులోని ఇందిరా చౌక్ వద్దకు రావాలని అనుకున్నారు, వస్తున్నారు. వాళ్లు ఉద్యోగ భద్రత కల్పించాలని అడుగుతున్నారు. దాదాపు 15 నుండి 20 కేటగిరీలలో సుమారు 15 నుండి 20 సంవత్సరాలుగా వారు పనిచేస్తున్నారు. అయినప్పటికి మహిళలకు మెటర్నిటీ లీవ్‌గాని, వాళ్లకు ఉద్యోగ భద్రత కాని, సక్రమమైన సెలవులుగానీ లేవు, నెలకు సరిగా జీతాలు రావు, ఎప్పుడు బడితే అప్పుడు వారిని తీసేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో ఈ కాంట్రాక్ట్, పొరుగుసేవల గురించి కాబినెట్ కమిటీ వెంటనే సమావేశమై తక్షణం నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. ఇది చాలా ముఖ్యమైన సమస్య. ప్రభుత్వం దీనిమీద తక్షణం స్పందించాలని కోరుకుంటున్నాము.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు ః అధ్యక్షా, నిన్ననే శాసనసభలో దీని గురించి చెప్పాము. వీలైనంత త్వరగా కమిటీతో సమావేశం అయి మీకు సమాచారం తెలియజేస్తాము.

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, ఇప్పటికి సుమారు 6 నుంచి 7 నెలల వరకు అయ్యింది. కానీ ఒక్క సమావేశం కూడా సరిగా జరుగలేదు. వేలాది మంది ప్రభుత్వం యొక్క నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు.

శ్రీ పి.జె. చంద్రశేఖర్‌రావు ః (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు డా. ఎం. గేయానంద్ రెయిజ్ చేసిన విషయం పై ఒక కమిటీ వేశారు. అయితే అదృష్ట వశాత్తు మా కార్మికశాఖమంత్రిగారు ఒక కీలకమైన పదవిలో ఉన్నారు. ఈ విషయంపై మూడు నెలల లోపల రిపోర్ట్ ఇస్తారు, చర్య తీసుకుంటామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఆరు నెలలు గడిచిపోయింది. అందరూ ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. గౌరవ ఆర్థికశాఖ మంత్రిగారు దీనిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెబితే సంతోషంగా ఉంటుంది.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు ః అధ్యక్షా, ఇప్పటికి రెండు మూడు సమావేశాలు జరిగాయి. ఇంకో రెండు మూడు సమావేశాలు జరిపి, వీలైనంత తొందరగా ఒక నిర్ణయం తీసుకుని, మా ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టిన విధంగా, వాళ్లందరికి ఇచ్చిన హామీని నెరవేర్చడానికి ప్రయత్నం చేస్తామని సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN:

**ANNOUNCEMENT**

I am to announce to the House that working lunch has been arranged at 1.00 p.m. for the Members in the Dining Hall, as such all the Members are requested to participate in it. The Press is also invited to participate in the lunch.

Now, question hour.

(2) **ప్రశ్నోత్తరాలు ః**

**పెట్రో పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు**

ప్రశ్న నెం. 8123 (81)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి, శ్రీ బొడ్డు భాస్కర రామారావు ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఇప్పటివరకు ఏజీస్‌పిఎల్, ఓఎస్‌పిఎల్, ఓఎన్‌జిసి, రిలయన్స్, గుజరాత్ పెట్రోలియం సంస్థలలో ఉపాధి పొందిన వ్యక్తుల సంఖ్య వివరాలేమిటి ?

ఆ) అట్టి సంస్థలలో స్థానిక ప్రజలకు ఉపాధిని సమకూర్చడానికి తీసుకుంటున్న చర్యల వివరాలేమిటి ?

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీలు, వై & ఎస్, ఎస్ & ఇ శాఖమంత్రి (శ్రీ కింజరపు అచ్చన్నాయుడు):

అ) ఉపాధికల్పన, శిక్షణ శాఖ నుండి అందిన యజమానుల రిటర్ను - 1 నివేదిక ప్రకారం, జిఎస్‌పిఎల్ లో 900 మంది ఉద్యోగులు, ఓఎన్‌జిసి లో 1807 మంది ఉద్యోగులు, రిలయన్స్‌లో 340 మంది ఉద్యోగులు ఉన్నారు.

ఆ) (i) జిల్లా పరిపాలన శాఖను సంప్రదించి ఉపాధి కల్పన కేంద్రాలు స్థానిక అభ్యర్థులకు అవగాహన కల్పిస్తున్నాయి.

(ii) స్థానిక అభ్యర్థుల కోసం సదరు సంస్థల యజమానుల సమన్వయంతో జాబ్–మేళాల నిర్వహణకు ప్రణాళికను రూపొందించబడుతుంది.

శ్రీమతి నన్నపునేని రాజకుమారి ః (శాసనసభ నియోజక వర్గం): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో సహజవనరులు ఉన్నాయి. కానీ ఈ సహజవనరులని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తెలుగుబిడ్డలకి ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉండాలని, లబ్ధి చేకూరాలని తప్పకుండా భావిస్తారు. కానీ దురదృష్టమేమిటంటే ఇతర రాష్ట్రాల నుండి రిలయన్స్ గాని, గుజరాత్ పెట్రోలియమ్స్ వంటి సంస్థల్లో, ఇక్కడి వాళ్లకంటే బయటి నుండి వచ్చే వాళ్లు ఎక్కువ ఉంటున్నారని సమాచారం వచ్చింది. మన ప్రభుత్వం వచ్చి కొత్త కానీ,ఇంతకు ముందు వరకు ఉన్న పరిణామాలు చెబుతున్నాను. మన ప్రభుత్వం వచ్చిన తరువాత అయినా భూములు కోల్పోయిన వారికి, స్థానికంగా ఉంటున్నవారికి, ఆ జిల్లాల వారికే కాకుండా ఆంధ్రరాష్ట్రంలో ఉన్న ఈ పదమూడు జిల్లాలకు చెందిన వారికి, అక్కడ ఉన్న ఉద్యోగానికి అర్హత ఉన్న వాళ్లు వెళ్లినప్పుడు,వారికి అవకాశాలు తక్కువగా ఉంటున్నాయనే సమాచారం వల్ల నేను మంత్రిగారికి మీ ద్వారా చెప్పేదేమంటే, మనకు 75 శాతం పైగా ఇక్కడ ఉన్న మన బిడ్డలకి ఉద్యోగ

అవకాశం రావాలని నేను కోరుకుంటున్నాను. తరువాత ఈ సంపద ఏదైతో ఉందో గోదావరి బేసిన్, జిఎస్‌పిఎల్, ఓఎన్‌జిసి దానిలో మనకు ఎంత వరకు రాయితీ వస్తుంది. నష్టం వస్తుందా? లాభం వస్తుందా? కేంద్రప్రభుత్వంతో వాళ్లకున్న పరిచయాలతో, పలుకుబడితో మనకు నష్టం కలిగించే విధానం ఏ మైనా కొనసాగుతుందేమో మంత్రిగారు చెప్పగలరని ఆశిస్తున్నాను.

శ్రీ బొడ్డు భాస్కర్ రావు : (స్థానిక సంస్థల నియోజక వర్గం – తూర్పుగోదావరి) అధ్యక్షా, ఓఎన్‌జిసి, గెయిల్, పెట్రో కెమికల్స్‌కి సంబంధించి స్కిల్ లేబర్ కావాలనే ఉద్దేశంతో మన కాకినాడ జెయన్‌టియులో ఒక పెట్రో కెమికల్ కోర్సు పెట్టారు. దాని నుంచి ఎంత మంది విద్యార్థులు బయటకు వచ్చారు. వారికి ఈ సంస్థలో ఏమైనా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందా? అదేవిధంగా ఈ సంస్థల నుండి వచ్చే ఉత్పత్తుల నుండి ఎన్ని క్యూబిక్ మీటర్ల గ్యాస్ వస్తుంది? దానిలో మన రాష్ట్ర వాటా ఎంత? అదేవిధంగా ఈ కార్పొరేట్ సోషల్ సెక్టార్ నుంచి, సియస్ఆర్ గ్రాండ్ నుంచి, ఈ సంస్థలనుండి వచ్చే డబ్బు స్థానికంగా ఎంత ఖర్చు పెడుతున్నారు? ఆఖరుగా స్థానికులకు ఉద్యోగానికి సంబంధించిన ప్రశ్నకు చెప్పకుండా మంత్రిగారు అక్కడ ఉన్న మొత్తం ఎంప్లాయిమెంట్ గురించి చెప్పారు. అక్కడ స్థానికంగా ఎవరికీ ఉద్యోగం రాని పరిస్థితి నెలకొని ఉంది. ఆ సంస్థల వంక రాజకీయ నాయకులుగాని, అక్కడ స్థానికంగా ఉండేవారు కానీ చూసే పరిస్థితి లేదు. దానిమీద ఏమి చర్యలు తీసుకుంటారో మంత్రిగారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, ఓఎన్‌జిసి, జిఎస్‌పియల్, గెయిల్, సెయిల్ ఇవన్నీ కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే సెంట్రల్ లేబర్ కమీషనర్ వారి ఆధ్వర్యంలో మన రాష్ట్రానికి కేటాయించబడినవి. ఫలితంగా ఆంధ్రప్రదేశ్ లేబర్ డిపార్టుమెంటులో గాని, ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఎంప్లాయింట్‌లోగాని నియంత్రణ లేకపోవడం వాస్తవమైన పరిస్థితిలో, ఒక ఇరవై సంవత్సరాలలో ఉన్న మొత్తాన్ని లేబర్ డిపార్టుమెంటులోకి తీసుకోవడానికి ప్రభుత్వం పరిశీలిస్తుందా అనేది నా మొదటి ప్రశ్న.

ఉ. 10.10

రెండవది ఎవరి ఆధ్వర్యంలో ఉన్నప్పటికి ఈ కార్పొరేట్ సెక్టారులోనూ, పబ్లిక్ సెక్టారులోను డ్రైవర్స్, ఫ్యూన్స్, తోటపనివారు, వాచ్ అండ్ వార్డ్, క్యాంటీన్, క్యాంటీన్ మేనేజ్‌మెంట్‌వంటి పెరిఫరల్ ఉద్యోగాలు మరియు సెమీస్కిల్డ్ ఉద్యోగాలు కూడా కాంట్రాక్టు, పొరుగుసేవలు నియామకాల పద్ధతిన జరుగుతున్నటువంటి నేపథ్యంలో కాంట్రాక్టు, పొరుగుసేవలు నియామకాలద్వారా జరుగుతున్న పరిస్థితుల్లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే provisionకి ఆస్కారం లేనటువంటి నేపథ్యంలో ఈ పరిస్థితినుండి బయటపడడానికి రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నటువంటి మార్గాలేమిటి? ఈ రెండు విషయాలకు స్పష్టత ఇవ్వవలసినటువంటి అవసరం ఉన్నది. గౌరవ మంత్రి గారు దీనికి సమాధానము చెప్పవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ONGC, GSPL రిలయెన్స్, గుజరాత్ పెట్రోలియం కృష్ణా, గోదావరికి సంబంధించినవి. ముఖ్యంగా వారి యొక్క యాక్టీవిటీస్ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో చాలా ఎక్కువగా ఉన్నాయి. మనకు తెలుసు ఇవన్నీ లాభాల బాటలో పయనిస్తున్నాయి అనడం నిర్వివాదాంశం. ONGC మరియు గుజరాత్

పెట్రోలియం కానీ GSPL ఇవన్నీ కూడా వేలకోట్ల రూపాయలు ఆర్జిస్తున్నవి. కానీ స్థానికంగా ఉన్నటువంటి మౌలిక వసతుల కల్పనలో, రోడ్ల నిర్మాణంలోగానీ పాలుపంచుకోవటంలేదు. ONGC వాహనాలు రావడంవలన అక్కడ ఉన్నటువంటి రోడ్లు పాడైపోతున్నాయి. కార్పొరేట్ సోషల్ బాధ్యతగా వీళ్లు చేసేది అత్యంత మృగ్యం, చాలా తక్కువగా ఉంది. వేలాది కోట్లు సంపాదించినటువంటి వీళ్లు కనీసం స్థానికంగా ఉన్నటువంటి sons of the soilకు, అంటే స్థానికులకు మెండుగా ఉపాధి అవకాశాలు కల్పించాలనేది మనందరికి తెలుసు. కానీ వారు ఇచ్చినటువంటి అవకాశాలు చూసినట్లయితే GSPL 900, ONGCలో 1807 రిలయన్స్‌లో 340మందికి మాత్రమే అవకాశాలు ఇచ్చారు. అవి కూడా చాలా చిన్న స్థాయిలో ఉన్నటువంటివి. తూర్పు గోదావరి జిల్లాలో రాబోయే రోజుల్లో పెట్రోలియం యూనివర్సిటి కూడా వస్తుంది. నా సహచరులు చెప్పినట్లుగా కాకినాడలో ప్రత్యేకంగా ఈ పెట్రోలియం యూనివర్సిటికి సంబంధించినటువంటి కొన్ని కోర్సులు ఇప్పటికే అక్కడ పెట్టడం జరిగింది. అందులో స్థానికులకు టెక్నికల్‌గా కనీసం 50 శాతం అవకాశాలు కల్పించాలనీ మీద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ బి.చెంగల్ రాయుడు : (శాసనసభ నియోజక వర్గం) ONGCని 140 కోట్ల రూపాయలతో పండిత్ నెహ్రూ గారు ప్రారంభించారు.

ఛైర్మన్ : సప్లిమెంటరీ ఏంటి అదంతా చెప్పాలంటే సమయము సరిపోదు. You should control yourself also. What is your supplementary? Come to the point.

శ్రీ బి.చెంగల్ రాయుడు : నవరత్నాలు కాదు, మహా నవరత్నాలలో ఇది ఒకటి. ఇతర దేశాల ధరలతోనే ఇక్కడ కూడా డీజిల్ సప్లై చేస్తున్నారు. ఉద్యోగాల సంఖ్య రోజురోజుకి అందులో కూడా తగ్గిపోతున్నాయి. మిషనరీ, equipment పెరుగుతున్నది కాబట్టి ఇక్కడున్నటువంటి ONGC ఉద్యోగాలలో తప్పనిసరిగా స్థానికులకు ఉద్యోగాలు కల్పించడానికి ఏదైనా చర్యలు తీసుకునే ప్రతిపాదన మీ ముందు ఉందా? ఉంటే సభ దృష్టికి తేవలసినదిగా నేను కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : నేను అడగాలనుకునే ప్రశ్నను గౌరవసభ్యులుగారు అడిగారు. ఈ మధ్య కాలంలో గ్యాస్ లీకయ్యి చాలా మందికి ప్రమాదాలు జరగడం జరిగింది. దానికి కొంత డబ్బు ఇచ్చారు. వారి కుటుంబాలకు ఉద్యోగావకాశాలు ఏమైనా ఇస్తున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఏదైతే ONGCగానీ, రిలయన్స్‌గానీ ఇవి కాకుండా రాష్ట్రంలో చాలా పరిశ్రమలు వస్తున్నాయి. దురదృష్టం ఏమిటంటే పరిశ్రమలైతే వస్తున్నాయి కానీ స్థానికులకు ఉద్యోగాల కల్పనలో చాలా వెనుకడుగులో ఉన్నారు. దానికి యాజమాన్యం చెప్పే కారణం ఏమంటే మీ దగ్గర ఉన్నటువంటి వ్యక్తులకు ఎవరైతే చదువుకున్నారో వారికి మాకు కావలసినటువంటి స్కిల్స్ లేకపోవడం వల్ల మేము ఉద్యోగాలు ఇవ్వడం లేదనే ఒక నెపం తీసుకొస్తున్నారు. అందుకే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పరిశ్రమలు రావాలి, స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని ఒక విధానం పెట్టుకుంది. మరి ఇప్పుడు చంద్రశేఖర్‌గారు చెప్పినట్లు కొన్ని వ్యవస్థలు కేంద్రప్రభుత్వాధీనంలో ఉన్నాయి. ఇలాంటి వ్యవస్థలో రాష్ట్రప్రభుత్వం తరపున కార్మికశాఖకు ఎటువంటి అధికారాలు కూడా లేనటువంటి పరిస్థితి ఉంది. ఇప్పటికే మేము

కేంద్రముతో సంప్రదించి వాటిని కూడా రాష్ట్రానికి బదలాయించమని చెప్పాము. నేను సభ్యులందరికి తెలియజేస్తున్నాను. ఇక నుంచి ఈ రాష్ట్రంలో ఎవరైనా సరే ఒక పరిశ్రమ పెడితే పరిశ్రమ యాజమాన్యం ఎంత మంది ఉద్యోగులు కావాలి, ఏఏ స్కిల్స్ ఉన్నటువంటి వ్యక్తులు మీ పరిశ్రమకు కావాలనేటువంటిది ముందే వారి దగ్గర తీసుకొని ఆ రకమైన స్కిల్స్‌ని ఈ రోజు మన ప్రాంతములో ఉన్నటువంటి వ్యక్తులకు కల్పించి స్థానికులకే ఉద్యోగాలను ఇచ్చే అవకాశాన్ని ముఖ్య భాగంగా తీసుకుంటున్నాను. రెండు మూడు రోజులలో ఈ రాష్ట్రంలో కొత్తగా ఇండస్ట్రియల్ పాలసీ కూడా ఒకటి తీసుకొస్తున్నాము. ఆ పాలసీలో కూడా పెడుతున్నాము ఈ స్కిల్స్‌కి సంబంధించి ఎంతమంది అవసరం ఉంటారు. ఏ రకంగా చేయాలనేది ఒక కార్యక్రమం చేస్తున్నాము. రెండవది రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్ కూడాపెట్టి ఒక 5లక్షల మంది నిరుద్యోగ యువతకు కావలసినటువంటి ఇష్టమైన అంశాల మీద పూర్తి స్థాయిలో స్కిల్స్ డెవలప్‌చేసి ఈ జిల్లాల్లోగానీ, రాష్ట్రంలోగానీ ప్రాంతాల వారీగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తప్పనిసరిగా ఇకనుంచి ఎక్కడైతే స్థానికులు ఉన్నారో వారికి ఆ ప్రాంతములో ఉన్నటువంటి పరిశ్రమలలో ఉద్యోగం కల్పించే అవకాశం పూర్తి స్థాయిలో చేస్తామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా రాజుగారు కూడా చెప్పారు. ఈ రోజు పరిశ్రమలు మన రాష్ట్రంలో ఉంచినా కూడా వాటిని maintain చేయలేదు. అక్కడ మౌలిక వసతుల కల్పనలో గానీ చాలా జాప్యం జరుగుతోంది. అయితే మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ పరిశ్రమ అయిన సరే వారు పొందినటువంటి లాభాలు రెండు శాతం సి.ఎస్.ఆర్ క్రింద ఆ ప్రాంతంలో ఖర్చు పెట్టవలసి ఉంది. కానీ గతంలో ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలు మన ప్రాంతంలో పరిశ్రమ ఉంటే వారి స్వంత నియోజకవర్గాలకు ఈ సి.ఎస్.ఆర్ నిధులన్నీ కూడా బదలాయించిన పరిస్థితులు కూడా మన రాష్ట్రంలో ఉన్నాయి. ఉదాహరణకు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో కొంత డబ్బును సి.ఎస్.ఆర్ నిధులనుండి ఖర్చు పెట్టాల్సి ఉంది, కానీ ఆ డబ్బు అంతా ఇతర రాష్ట్రాలకు పంపిణి చేయవలసిన పరిస్థితి వచ్చింది. ఈసందర్భంగా సభ్యులకు తెలియజేస్తున్నాను. నేను చాలా బాధ్యతగా కార్యక్రమము చేసి ఏ ప్రాంతములో పరిశ్రమ ఉందో ఆ ప్రాంతములో ఉన్నటువంటి లాభాలలో రెండు శాతం ఆ ప్రాంతంలో పంచిపెట్టాలనీ గైడ్‌లైన్స్ ఇచ్చి, ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి ఆ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలుచేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనీ తెలియజేస్తూ, ఎవరైతే స్థానికులకు ఉద్యోగాలు లేవని ఆందోళన చెందుతున్నారో భవిష్యత్తులో ఆ పరిస్థితి లేకుండా స్థానికులకు ఉద్యోగాలను కల్పించడానికి వారు వారి స్కిల్స్‌ను అప్లై చేయడానికి పూర్తి స్థాయిలో ప్రభుత్వం కృషి చేస్తుందని మీద్వారా సభ్యులకు, సభ్యుల ద్వారా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులందరికి తెలియజేస్తున్నాను.

ఉ. 10.20

## యువతలో నైపుణ్యాన్ని అభివృద్ధి పరచుట

ప్రశ్న నెం.7929 (82)
శ్రీమతి టి. రత్నాబాయి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) యువతలో నాణ్యతా ప్రమాణాలు తక్కువగా ఉన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా?

(ఆ) అయితే, యువతలో నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీలు, వై & ఎస్, ఎస్ & ఇ శాఖ మంత్రి (శ్రీ కె. అచ్చన్నాయుడు):

(అ) అవునండీ.

(ఆ) పరిశ్రమలలో యువతను నియమించడం కోసం వారి నైపుణ్య లోపాలను తీర్చడానికి వీలుగా, బడిమానివేసిన వారు, ఐటిఐ పూర్తి చేసి వెళ్లిన గ్రాడ్యుయేట్లు మొదలైన వారికి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడానికిగాను మరియు ప్రస్తుత మున్న కార్మికుల నైపుణ్యాల స్థాయిని పెంచడానికి వృత్తి విద్యా శిక్షణను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి మిషన్‌ను ప్రారంభించింది. ఎంఇఎస్ (ప్రమాణాలతో కూడిన ఉద్యోగార్హత నైపుణ్యాలు), అజ్‌వికాస్, స్టార్ కార్యక్రమం మొదలైనటువంటి వివిధ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడమయింది.

శ్రీమతి టి. రత్నాబాయి : (నామినేటెడ్) అధ్యక్షా, ఇప్పటివరకూ ఈ నైపుణ్యాల కోసం పెట్టిన నిధులు ఎంత? ఐటిడిఎస్‌లో ఉన్న డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడానికి ఎంత సొమ్మును ఖర్చుపెట్టారు, ఎంతమందిని తయారుచేశారు? వీరి నైపుణ్యత కోసం గతంలో ప్రభుత్వం కొన్ని జీవోలు ఇచ్చింది. వాటిని ఎంతవరకు అమలుచేశారో వాటి వివరాలను గౌరవ మంత్రిగారు తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, గతంలో అన్ని శాఖలలో కూడా నైపుణ్యాల అభివృద్ధి గురించి శిక్షణ ఇవ్వడం జరిగేది. అయితే, 2014-15వ సంవత్సరంలో అన్ని శాఖలలో కూడా సుమారు 10,364మందికి రూ.52.17కోట్లు ఖర్చు పెట్టి శిక్షణ ఇప్పించడం జరిగింది. అయితే, ఇక నుంచి ఏ శాఖలోని వారికి ఆ శాఖలో శిక్షణ ఇవ్వడం కాకుండా, దీనికి ఒక సంస్థను, కార్పొరేషన్‌ను కూడా ఏర్పాటు చేశాము. అన్ని శాఖలను సమన్వయపరచుకుని, ఆ కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకమైన శిక్షణను ఇవ్వవలసి ఉంటుంది. ఇప్పటికే జిల్లాల వారీగా, ప్రాంతాల వారీగా ఎవరికి ఏ అంశంపైన ఆసక్తి, శ్రద్ధ ఉంటుందో వారందరినీ కార్పొరేషన్ పరిశీలించి, అధ్యయనం చేసి, పలు కార్యక్రమాలను రూపొందించింది. వారికి తగిన వసతులు లేకపోతే, పై సమస్యను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. గత ప్రభుత్వంలో 21st గురుకులాలని చెప్పి, సుమారు రూ.60 నుంచి 70 కోట్ల వరకు ఆయా జిల్లాలలో ఖర్చు పెట్టి భవనాలను నిర్మించడం జరిగింది. అవన్నీ ఖాళీగా, దేనికీ పనికి రాకుండా ఉన్నాయి. ముఖ్య మంత్రిగారు నైపుణ్యాల అభివృద్ధి కొరకు ఆ భవనాలను స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్లకు బదలాయించారు. ప్రతి జిల్లాలో కూడా వీలైనంత త్వరగా పై కార్యక్రమాలనన్నింటిని ప్రారంభిస్తాము. జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా కార్పొరేషన్లు అక్కడకు వెళ్ళడం జరుగుతుంది. అక్కడి ప్రజలకి ఎవరికి ఏ సబ్జక్టు మీద ఆసక్తి ఉంటే, వాటి మీద వారికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి, గౌరవ సభ్యులకు చెప్పడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : మొన్న శనివారం నాడు కర్నూలులో అవగాహన సదస్సును నిర్వహించారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఈ స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు సంబంధించి జిల్లాల వారీగా అవగాహన సదస్సులు పెట్టమని ఆయా జిల్లాల వారీగా ఆదేశాలు ఇచ్చాము. అవి జరుగుతున్నాయి. దాని ద్వారా ఒక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము.

శ్రీమతి టి. రత్నాబాయి : గిరిజన ప్రాంతాలలో కనీసం డ్రైవర్లకు ట్రైనింగ్ ఇచ్చే పరిస్థితి అక్కడ లేదు. అలాగే, మహిళలు నేర్చుకోవడానికి కనీసం కుట్టు శిక్షణ కేంద్రాలు కూడా లేవు. మీరు ఐటిడిఎస్‌లో వీటిని కల్పించడానికి ఏమైనా అవకాశం ఉందా అని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, ప్రతి ఐటిడిఎలో యూత్ సెంటర్లు అని మంచి మంచి భవనాలు కట్టారు. అవి కూడా అన్ని ఐటిడిఎ పి.ఓ.లతో మాట్లాడి ఆ భవనాలను తీసుకున్నాము. గిరిజన, గ్రామీణ ప్రాంతాలలో అక్కడ కుట్టు మిషను, డ్రైవింగ్ విషయంలో ఎవరికి ఏ అంశం మీద ఆసక్తి ఉంటుందో వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చే కార్యక్రమాలను కార్పొరేషన్ల ద్వారా చేయాలని నిర్ణయించాము. తప్పకుండా ఆ కార్యక్రమాలను కూడా ప్రారంభిస్తాము.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఈ స్కిల్ డెవలప్‌మెంట్ అనేది ఎగ్జిక్యూటివ్, సీనియర్ ఎగ్జిక్యూటివ్, మేనేజర్ స్థాయిలో ఈ నైపుణ్యం ఆయా రిలవెంటివ్ ప్రొడక్ట్‌కు సంబంధించి గానీ, మార్కెటింగ్‌కు సంబంధించి గానీ అవసరం. ముఖ్యంగా స్కిల్డ్, సెమీ స్కిల్డ్, అన్‌స్కిల్డ్ ఉద్యోగాలకి సంబంధించి మనం బయట శిక్షణ ఇచ్చేసి, వారిని రెడీమేడ్‌గా అప్పటికప్పుడు ఆయా ఉత్పత్తులకు సంబంధించి, ఆయా సెక్టార్లు, ఆయా పరిశ్రమలలో కానీ, వెళ్ళడం ఆచరణసాధ్యం. ఈ పేరుతో యాజమాన్యాలు, ఇండస్ట్రియల్ అసోసియేషన్స్ ప్రభుత్వాన్ని త్రోసివేసి ఏవేవో సమాధానాలు చెపుతున్నారు. వెల్డింగ్‌కు సంబంధించి ట్రైనింగులో ఏం చెపుతారు, ఎలక్ట్రీషియన్‌కు సంబంధించి ఏం చెపుతారు, మొదలైనవన్నీ ప్రైమరీ బేసిక్ ఎడ్యుకేషన్ అంతా ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలల్లో చెపుతారు. గతంలో ఆయా కంపెనీలలోనే విద్యార్థులు అంతా అప్రెంటీసులుగా జాయిన్ అయి, లెర్నర్స్‌గా, ట్రైనీలుగా, ప్రొబేషనర్స్‌గా వారిని తీసుకుని, ఒక ఏడాది, రెండు సంవత్సరాలు ట్రైనింగ్ ఇచ్చాక, మళ్ళీ వారికి పరీక్షలు పెట్టి, అప్పుడు వారిని ఉద్యోగాలలో నియమించుకుంటారు. ఎందుకంటే, ఆ పరిశ్రమలలో తయారయ్యే ఉత్పత్తులలో శిక్షణ తీసుకుని, బేసిక్ నాలెడ్జ్‌తో, వారు రిక్రూట్ అవడానికి అవకాశం ఉంటుంది. That is there. That is the practice elsewhere also. Throughout the world that is the practice. వెల్డింగుకు సంబంధించి పర్టిక్యులర్ కంపెనీలో బాయిలర్స్ తయారు చేస్తే ప్రత్యేకమైన వెల్డింగ్ కావాలి. ఒక పర్టిక్యులర్ పరిశ్రమలో పైపులు తయారు చేస్తే, అందుకు ప్రత్యేకమైన వెల్డింగు కావాలి. ఇంతకు ముందు గ్యాస్ కంపెనీలకు సంబంధించి హైలీ స్కిల్డ్ వెల్డర్స్ కావాలి. ఆయా పరిశ్రమలలో సీనియర్ల దగ్గర జూనియర్లు లేక సూపర్ వైజర్ల దగ్గర జూనియర్లుగా ఉండి నేర్చుకుంటే తప్ప ప్రభుత్వం ఒక ఇన్‌స్టిట్యూషన్‌ను పెట్టి, ప్రతి పరిశ్రమకు కావలసిన ప్రత్యేక శిక్షణ ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి, ఈ స్కిల్ డెవలప్‌మెంట్ అనే యాక్టివిటీని యాజమాన్య వర్గాలు తమ ఇష్టానుసారంగా నడిపించుకుంటూ, తమ పలుకుబడిని ఉపయోగించుకుంటూ, ఇతర పనులకు వినియోగిస్తు

న్నారు. కాబట్టి, ప్రభుత్వం దయచేసి వీటిని ఇన్‌డీటైల్డ్‌గా వర్కవుట్ చేయాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా మనకు ఐటిఐలు, పాలిటెక్నికులు, ఇంజనీరింగు కళాశాలలు ఉన్నాయి. ఇందులో చదువుకున్న విద్యార్థులు బయటకు వచ్చిన తరువాత వారికి సర్టిఫికేట్ అయితే చేతులో ఉంటుంది. వారికి ఎరుపు వైరు, పచ్చ వైర్లను చూపిస్తే అందులో ఏ వైరు దేనికి వాడాలో తెలియని పరిస్థితి ఉంటోంది. సర్టిఫికేట్లు కూడా వాటంతట అవి రావడం వలన పూర్తి తర్ఫీదు లేకుండా పోయింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ప్రైవేటు యాజమాన్యానికి, స్కిల్‌డెవలప్ మెంట్ కార్పొరేషన్‌కు సంబంధం లేదు. ఒకవేళ ఎవరైనా పరిశ్రమ యాజమాన్యాలు వారికి కావలసిన సబ్జక్టుల మీద తర్ఫీదు ఇస్తామని ముందుకు వస్తే, వారిని మేము తీసుకుని తర్ఫీదు ఇస్తాము తప్ప ప్రైవేటు యాజమాన్యాలతో సంబంధం లేదు. ఒక పరిశ్రమ వచ్చిందంటే, మొట్టమొదట వారి కండీషన్లలోనే మీ పరిశ్రమకు ఏ టైపు ఎంప్లాయ్‌మెంట్ కావాలి? అందులో ఎగ్జిక్యూటివ్‌లు, నాన్ ఎగ్జిక్యూటివ్‌లు, డ్రైవర్లు అన్నింటికి సంబంధించిన వివరాలను పరిశ్రమల పాలసీలో పెట్టి, వాటి ప్రకారమే వారికి కావలసినట్లుగా కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం మధ్యలో ఉండి వారికి శిక్షణ ఇప్పించి, ఉద్యోగ అవకాశాలను కూడా కల్పించడం జరుగుతుంది. ఇంతవరకూ జరిగిన విషయాలను ప్రక్కకు పెట్టండి. ఎక్కడైతే పరిశ్రమలు వస్తాయో, అక్కడ చాలామంది తమ భూములను, ఉపాధిని కూడా కోల్పోతున్నారు. కాబట్టి, భవిష్యత్తులో రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, అక్కడ ఉన్న వారికి ఉపాధి కాకుండా, బయట వ్యక్తులను తీసుకురావడం సరైన విధానం కాదు. ఇక నుంచి అటువంటి పరిస్థితి ఎక్కడా జరగదని తెలియజేస్తున్నాను. మీరందరూ మీ ప్రాంతాలలోని పరిశ్రమలకు సంబంధించి ఎక్కడైనా, ఎవరికైనా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, వారికి అన్యాయం జరిగితే వాటన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లయితే, తప్పకుండా వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులను తెలియజేస్తున్నాను.

## ఉపాధి హామీ పథకం క్రింద జాబ్ కార్డులు

ప్రశ్న నెం.8122(83)
సర్వశ్రీ ఆదిరెడ్డి అప్పారావు, సి. నారాయణ రెడ్డి, మేకా శేషు బాబు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ & ఎన్‌ఆర్‌ఇజిఎస్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం క్రింద ఉపాధిని కల్పించిన వ్యక్తుల సంఖ్య ఎంత? రాష్ట్రంలో జాబ్‌కార్డులు కలిగియున్న వ్యక్తుల సంఖ్య ఎంత?

(ఆ) అందరికి కనీస పనిదినాలను సమకూర్చడమయిందా?

(ఇ) అయితే, దీనికి గల కారణాలు ఏమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ & ఎన్‌ఆర్‌ఇజిఎస్ శాఖ మంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు):

(అ) ప్రారంభం నుండి పథకంలో సుమారు 1,15,90,149 మంది వేతనం ఉద్యోగ కార్డులు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంటే 2014-2015లో 54,48,448 లక్షల మంది ఈ పథకంలో ఉపాధిని పొందారు. ఆంధ్రప్రదేశ్‌లో 81,78,134 లక్షల కుటుంబాలు, 1,74,12,983 మంది వ్యక్తులు జాబ్ కార్డులను కలిగివున్నాయి.

(ఆ) 2014-15 సంవత్సరంలో ఒక్కొక్క కుటుంబానికి సగటున 43.89 ఉపాధి వేతన పని దినాలను కల్పించడమయింది.

(ఇ) వేతన ఉద్యోగార్థులు కోరిన డిమాండ్ ఆధారంగా పనిని సమకూర్చడమవుతున్నది. ఉపాధి కల్పనలో సగటు వేతన పని దినాలను మెరుగుపరచటానికి క్రియాశీలక వేతన ఉద్యోగార్థులను ఎస్ఎస్ఎస్ బృందాలుగా ఏర్పాటు చేయడమయింది.

ఉ. 10.30

శ్రీ చడిపిరాళ్ల నారాయణ రెడ్డి : అధ్యక్షా, ఈ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం మేరకు, జాబు కార్డులున్న వారికి వంద రోజుల పని దినాలు కల్పించాలని, కనీస వేతనం క్రింద రోజుకు రూ.169 ఇవ్వాలని, పని కావాలని అడిగిన వాళ్లకందరికీ కనీసం 100 రోజుల పాటు పని కల్పించాలని చట్టం చేయడం జరిగింది. అయితే, ఈ చట్టం క్రింద రెండు, మూడేళ్లుగా సరిగ్గా ఉపాధి కల్పించలేని పరిస్థితి ఉంది. ఈ ఏడాదైతే మరింత తగ్గిపోయి, జాబు కార్డులున్న అన్ని కుంటుంబాల వారికి ఉపాధి కల్పించలేని పరిస్థితి ఉంది. ఉపాధి కల్పన మరింత తగ్గిపోయి, నూరు రోజుల పని ఎక్కడా కల్పించలేదు. సగటున చెబుతున్న 42 రోజుల పని కూడా కల్పించలేదు. కూలీ క్రింద ఇస్తున్నామన్న రూ.169 ఎక్కడా ఇవ్వలేదు. కేవలం 100 నుండి 120 రూపాయలు మాత్రమే ఇచ్చిన పరిస్థితి ఉంది.

రెండవదేమంటే, తమ ఉద్యోగాలు ఉంటాయో లేదోనన్న సందేహంతో ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా పనిచేస్తున్న వారు గత ఐదారు మాసాలుగా ఏమాత్రం పని చేయలేని పరిస్థితి ఉంది. ఈ సంవత్సరం రాష్ట్రంలోని కరువు వల్ల రాయలసీమలో ఎక్కువ మంది వలస వెళ్లిపోయే ప్రమాదముంది కాబట్టి, ఈ సంవత్సరమైనా వారికి ఉపాధి హామీ క్రింద ఎక్కువ పనిదినాలు కల్పించాలని కోరుతున్నాను. ఈ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధంగా చేస్తామని ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా చెప్పడం జరిగింది. కాబట్టి, వ్యవసాయానికి అనుబంధం చేస్తూ, అందరికీ పని కల్పించి ఆదుకోవాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు : అధ్యక్షా, ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం రాష్ట్రంలో ఎవరైతే కూలీ పనులు చేసుకునే వారున్నారో, వారు అడిగిన వెంటనే పని కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నది మీకందరికీ తెలిసిన విషయమే. ఎవరైనా గ్రామస్థులు, స్థానికంగా వారి గ్రామంలో పనిచేయాలనుకుంటే, అక్కడున్న అధికారులకు దరఖాస్తు పెట్టి, ఫలానా పని చేసుకుంటామని అంటే, అక్కడున్న వారికి జాబు కార్డులుంటే వెంటనే పని కల్పించాలన్నది దీని తాలూకు ముఖ్య ఉద్దేశం. అయితే, వీరికి కూలీ క్రింద రోజుకి రూ.169 దినసరి వేతనమివ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ ప్రకారం 2014-2015 ఆర్థిక సంవత్సరంలో ఒక్కో కుటుంబానికి 43.89 సగటు పని దినాలు కల్పించడం జరిగింది. వీరిలో 40,53,002 కుటుంబాలకు వంద రోజుల పాటు పని కల్పించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 2015-2016 సంవత్సరంలో 2,68,012 లక్షల కుటుంబాలకు వంద రోజుల పాటు

పని కల్పించడం పూర్తి చేయడం జరిగింది. ఈ వంద రోజులు పూర్తి చేసిన వాళ్లకు, మరో 50 రోజులు కూడా పని దినాలు కల్పించడం జరుగుతుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

రెండవదేమంటే – వీరందరినీ యాక్టివేట్ చేయడం, ఎంకరేజ్ చేయడం కోసం, అక్కడ కొన్ని కమిటీలను వేసి వాటి ద్వారా వీరిని ప్రోత్సహించి, పని దినాలను పెంచే కార్యక్రమం చేస్తున్నాము. ఈ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని కొందరు గౌరవ సభ్యులు చెప్పారు. అయితే, ఆల్‌రెడీ సెంట్రల్ గవర్నమెంట్‌తో మేము కూడా రెండు, మూడు సార్లు ఢిల్లీకి వెళ్లి మాట్లాడి రావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తే రైతులకు మేలు జరుగుతుందని చెప్పడం జరిగింది. అయితే, ఇండియా మొత్తం మీదున్న స్కీము కాబట్టి, అన్ని రాష్ట్రాలతో మాట్లాడి ఒక నిర్ణయం తీసుకుంటామని వారు చెప్పడం జరిగింది. అయితే, ఇప్పటికే మీకు తెలుసు. 5 ఎకరాల్లోపు భూములున్న చిన్న, సన్నకారు రైతులు ముందుకు వస్తే, వారికి కొబ్బరి మొక్కలు గానీ, మామిడి, జీడి, పామాయిలు, టేకు వంటి ఫలసాయాన్నిచ్చే పంటలు ఏవైతే ఉంటాయో, అలాంటి మొక్కలను వారికి ఉచితంగా ఇచ్చి, ఉపాధి పనుల క్రింద గుంతలు తీయడం కోసం, నీరు పెట్టడం కోసం, ప్రొడక్షన్ చేయడం కోసం మూడేళ్ల వరకు ఈ కార్యక్రమం క్రింద నిధులు ఉపయోగించుకునే విధంగా కార్యక్రమాన్ని తీసుకువచ్చాము. తద్వారా ఈ సంవత్సరం సుమారు 8 లక్షల హెక్టార్లలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని మేం నిర్ణయం తీసుకోవడం జరిగింది.

గతంలోనూ మీరు చూశారు. బహుశా కాంగ్రెస్ పార్టీ నాయకులకు దీని మీద పూర్తి అవగాహన ఉండి ఉంటుంది. గతంలో ఈ పథకం క్రింద చేపట్టే పనులేమంటే – ఇక్కడ మట్టి తీసి అక్కడ పోయడం, అక్కడ మట్టి తీసి ఇక్కడ పోయడం. అయితే, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడినప్పుడు వారేమన్నారంటే – ఈ పథకం ముఖ్యోద్దేశం పేదవాళ్లకు ఉపాధి కల్పించడమన్నారు. కానీ, మా ఉద్దేశమేమంటే – పేదవాడికి పని కల్పిస్తూ, ఆస్తులు క్రియేట్ చేస్తే బాగుంటుందని వాదించాము. దానికి సెంట్రల్ గవర్నమెంట్ కూడా ఒప్పుకుంది. దాని ప్రకారం చూస్తే, ఈ రోజున పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, సిసి రోడ్లు, విలేజ్ అప్రోచ్ రోడ్లు, చెక్ డ్యాములు, చెరువుల తవ్వకం, స్మశానాల అభివృద్ధి, పొలాల్లో పండిన పంటను దాచుకోవడానికి గోడౌన్ల ఏర్పాటు, అలాగే వరి పొలాల్లో పండిన పంటను ఎండబోసుకోవడానికి సిసి ఫ్లాట్‌ఫామ్‌ల ఏర్పాటు వంటి పనులన్నింటినీ ఈ ఉపాధి హామీ పథకం క్రింద ఇచ్చే నిధులతో చేపట్టాలని మేము నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇవన్నీ కూడా ఉపాధి హామీ పథకానికి జోడించి చేస్తున్నాము.

మూడవ ప్రశ్నేమంటే, ఈ పథకం క్రింద పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఎవరైతే ఉన్నారో, వారికి ఉద్యోగ భద్రత లేదని గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు. ఇందులో కండీషన్లు చూస్తే.. జీఓ కూడా ఉంది, ఆ విషయం వారిక్కూడా తెలుసు. దాని మేరకు ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ ఒక ప్రైవేటు సంస్థ ద్వారా తీసుకోవడం జరిగింది. వీళ్ల విధులేమంటే, ఆయా గ్రామాల్లోని ప్రజలను, కూలీలను ఎడ్యుకేట్ చేసి పని కల్పించడం. అయితే, ఇక్కడ సోషల్ ఆడిట్ వ్యవస్థ ఉంది. దాని మేరకు సోషల్ ఆడిటింగ్‌లో ఎవరైతే తప్పు చేస్తారో, వాళ్లని ఉద్యోగాల నుండి తొలగించక తప్పదు. వాళ్లు ఎక్కడైనా ఫైనాన్షియల్ మ్యాటర్స్‌లో ఇన్‌వాల్వ్ అయ్యుంటే, తప్పు చేసుంటే సోషల్ ఆడిటింగ్ ప్రక్రియ మేరకు తొలగిస్తాము. అలా తొలగించిన వాళ్లకు సంబంధించి 950 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అవన్నీ 10

రోజుల్లో ఫిలప్ చేయడం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ డి.వి.సూర్య నారాయణ రాజు : (స్థానిక సంస్థల నియోజక వర్గం – విశాఖపట్టణం) అధ్యక్షా, రాష్ట్రంలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయి? ఆ ఖాళీలను భర్తీ చేయడానికి ఏ విధమైన మార్గదర్శకాలు ప్రభుత్వం ఇస్తుందనేది మంత్రి గారిని తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః అధ్యక్షా, ఒకటేమంటే మహాత్మాగాంధీ నరేగా పథకానికి సంబంధించి జెండర్ ప్రపోర్షన్ ఏమన్నా ప్రభుత్వం పాటిస్తోందా? రెండవదేమంటే, మూడు కిలోమీటర్ల లోపలే పని కల్పించాలని నిబంధనలున్నాయి, వాటిని పాటిస్తున్నారా, లేదా? మూడవదేమంటే, ఈ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేయాలన్న ఆలోచన ఉందన్నారు. అయితే, ప్రభుత్వం ఎలాగూ ఈ రూ.169 ఇవ్వడం లేదు. ఒకవేళ ఇచ్చినా కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వాళ్లైతే, రూ.169 కి ఎవ్వరూ పని కోసం వచ్చే వాళ్లు లేని పరిస్థితుల్లో, అటు వ్యవసాయాన్ని నష్టపెట్టి, ఇటు కూలీలను నష్టపెట్టి మొత్తం స్కీమునే నిర్వీర్యమైన పద్ధతుల్లోకి తీసుకువెళ్లేందుకు వ్యవసాయంతో లింకప్ చేసే వ్యవహారంగా కనపడుతోంది కాబట్టి, దీన్ని మానివేయాలనేది నా సూచన.

ఫైనల్‌గా నేను చెప్పేదేమంటే – Assets creation is the more important subject. చెరువులను మరమ్మతులు చేయడానికి, పూడికలు తీయడానికి, కాలువలు తవ్వడానికి, రోడ్లు వేయడానికి దీన్ని ప్రధానంగా ఉద్దేశించడం జరిగింది. అసలు కాంట్రాక్టు పద్ధతిలో పని చేసే క్రింది స్థాయి ఉద్యోగుల మీద కాకుండా.. వీళ్లంతా ఎంపిడిఓల క్రింద, స్థానికంగా ఉండే సర్పంచుల క్రింద, ఎంపిపిల క్రింద వాళ్లు నిర్ణయించిన పనులను ఎక్సర్‌సైజ్ చేసి, డెలివరీ చేసే పరిస్థితిలో ఉంటారు. కానీ, ఇంతవరకు ఒక్క ఎంపిడిఓ మీదగానీ, స్థానిక రాజకీయ నాయకుల మీద గానీ చర్యలు తీసుకోకపోగా, పాపం వాళ్లు చెప్పిన పనులు చేసి, వాళ్లు చేసే అవినీతి పనుల్లో భాగస్వాములు కావడమో, లేక నోరు మూసుకుని పనిచేయడమో జరిగితే, సుమారు 2000 మందిని తీసివేయడం అన్యాయం. నేను మనవి చేసేదేమంటే, సోషల్ ఆడిట్‌లో తప్పులు జరిగుంటే క్షమించమని నేను అడగడం లేదు గానీ, అసలు కీలకమైనటువంటి వాళ్లు, తప్పులు చేయించిన వాళ్లు, పంచుకున్న వాళ్లు క్షేమంగా ఉంటున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో తప్పు చేసి, కొలువులు పోగొట్టుకున్న వాళ్ల విషయాన్ని పరిశీలన చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, ఈ మహాత్మా గాంధీ నరేగాకు సంబంధించి జాబ్‌కార్డు కలిగిన వాళ్లలో, సగటున 43.89 శాతం మందికి పని కల్పించామని మంత్రి గారన్నారు. మరోవైపు సభ్యులు శ్రీ చడిపిరాళ్ల నారాయణ రెడ్డి గారు చూస్తే, మా ప్రాంతంలో ఉపాధి దొరక్క ప్రజలు వలసవెళ్లిపోయే ప్రమాదముందని అంటున్నారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఒక సందర్భంలో చెప్పినట్లుగా నేను విన్నాను. ఉపాధి కూలీలకు 100 రోజుల నుండి 150 రోజులకు పని దినాలను పెంచినట్లు విన్నాను. అది ఎంత వరకు వాస్తవమో, మంత్రి గారిని తెలియజేయాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

ఉ. 10.40

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు : అధ్యక్షా, గౌరవ సభ్యులు సూర్యనారాయణ రాజు గారు మాట్లాడుతూ, ఎంతమంది ఫీల్డ్ ఆఫీసర్లున్నారని, ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయని అడిగారు. మొత్తం రాష్ట్రంలో 10449 పోస్టులున్నాయి. దీనిలో 918 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులను భర్తీ చేయడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

రెండవది, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఫీల్డ్ అసిస్టెంట్ల మీద చర్యలు తీసుకుంటున్నారని మాట్లాడారు. దీనికి ఒక పద్ధతి ఉంది. సోషల్ ఆడిట్ చేసిన తరువాత, సోషల్ ఆడిట్ రిపోర్టు ప్రకారం ఎవరు దీనిలో involve అయ్యారు, ఎవరు తప్పు చేశారో వారి మీద చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. ఇప్పటివరకు ఈ ఫీల్డ్‌లో సోషల్ ఆడిట్ రిపోర్టు ప్రకారంగా దాదాపు రూ. 126 కోట్లు ఫ్రాడ్ జరిగిందని మనవి చేస్తున్నాను. దీని మీద మరల రెండవ ఎంక్వైరీ చేస్తే, ఫైనల్ ఎంక్వైరీ చేస్తే రూ.126 కోట్లు ఫ్రాడ్ జరిగినట్లు తేలింది. ఇప్పటికి మేము దాదాపు రూ.60, 70 కోట్ల కంటే వెనుకకు తీసుకోలేకపోయాము. కారణం ఏమిటంటే.. వీరు ప్రభుత్వ ఉద్యోగులు కాదు. ఎవరో ప్రైవేటు సంస్థ పంపినటువంటి ఉద్యోగులు. వీరు ఫ్రాడ్ చేస్తే, వాళ్ల మీద చర్య తీసుకోవడానికి కాని, కనీసం ఆర్.ఆర్. యాక్ట్ ప్రకారం కూడా చర్య తీసుకోవడానికి అవకాశం లేదు. అందుకని మేము ఆలోచన చేసి, మొన్నటి వరకు ఎంపిడిఓలు మన రాష్ట్రంలో భాగస్వాములు కాదు. ఇతర రాష్ట్రాలలో ఎంపిడిఓలు భాగస్వాములుగానే ఉన్నారు కాని మన రాష్ట్రంలో లేరు. నేను మంత్రి అయిన తరువాత దీనిలో బాధ్యత గల ఉద్యోగులను పెడితే తప్పించి perfect గా ఉండదని భావించి ఎంపిడిఓలను కూడా దీనిలో involve చేశాము. ఇప్పుడు ఎంపిడిఓ స్థాయిలో తప్పు జరిగితే ఎంపిడిఓ మీద ప్రభుత్వం చర్య తీసుకోవచ్చు, అతనిని సస్పెండ్ చేయవచ్చు లేదా ఆర్.ఆర్. యాక్ట్ ప్రకారంగా ఆ మేరకు డబ్బును వారి నుండి తిరిగి తీసుకోవచ్చు. అందుచేత, ఎంపిడిఓలను కూడా involve చేయడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ల మీద అన్యాయంగా కేసులు పెడుతున్నారని అంటున్నారు. అదేమి ఉండదు. తప్పు ఎవరు చేసినా ప్రభుత్వం శిక్షించక తప్పదు. రికవరీ చేయడం తప్పదు కాబట్టి చర్యలు తీసుకోవడం జరుగుతోందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే కాకుండా, దీనిలో 3 కి.మీల లోపే ఉండాలని అన్నారు. మేము ఎక్కువగా ఏ గ్రామంలో ఉన్న పనిని ఆ గ్రామంలోని వాళ్లకే ఇవ్వడానికి ఆలోచన చేస్తున్నాము. తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం పెట్టిన నార్మ్స్‌ను పాటిస్తామని సభకు తెలియజేస్తున్నాను. అలాగే, గర్భిణీ స్త్రీలు కాని, వికలాంగులు కాని ఎవరైనా ఉంటే వారికి ప్రత్యేక అలవెన్సులు ఇవ్వడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఎంపిడిఓలను కూడా మేము వదలలేదు. వారి మీద విచారణ చేయించాము. బాధ్యులైన కొంతమందిని డిస్మిస్ చేయడం కూడా జరిగింది. ఇప్పుడు మనకు వేసవి కాలం వచ్చింది. మార్చి, ఏప్రిల్, మే, జూన్ ఈ నాలుగు నెలల్లో కూడా మట్టిని త్రవ్వడం కష్టమవుతుంది కాబట్టి hard soil అవుతుంది కాబట్టి వారికి ప్రత్యేకమైన భృతి కల్పించాలనే ఉద్దేశంతో ఫిబ్రవరి నెలలో 20 శాతం, మార్చి నెలలో 25 శాతం, ఏప్రిల్ మరియు మే నెలల్లో 30 శాతం అదనంగా భృతి ఇవ్వాలని, జూన్ నెలలో 20 శాతం అదనపు భృతి ఇవ్వాలని కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి సంబంధించి అవసరమైన ఇన్‌స్ట్రక్షన్స్ కూడా ఇప్పటికే ఇవ్వడం జరిగిందని తమ ద్వారా సభకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారూ.. ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్టు. గ్రామ స్థాయిలో లేబర్ ఎంత వరకు లభ్యమవుతున్నారనే లెక్కలను నిర్వహిస్తున్నారా? ఆ ప్రాంతంలో సీజన్‌లో లేబర్‌కు వర్కింగ్ డేస్ ఎలా ఉన్నాయి. వేరే ప్రాంతంలో సీజన్ ఎప్పుడు వస్తుంది. ఈ విధంగా

మెయిన్‌టెయిన్ చేస్తే ఉపాధి పథకం వల్ల లేబర్‌కు లాభం జరగాలి కాని, ఇబ్బంది జరగకూడదు. కొన్నిచోట్ల రైతులకు కూడా ఇబ్బంది అవుతోంది. లేబర్ కూడా డిమాండ్ చేస్తున్నారు కాబట్టి గ్రామ స్థాయిలో లేబర్ సంఖ్య ఎంత ఉంది? అక్కడ సీజన్ ఎప్పుడు ఉంటుంది? లేబర్ అవసరం ఎప్పుడు ఉంటుంది? వేరే ప్రాంతానికి ఎప్పుడు అవసరం అవుతుంది. జిల్లా స్థాయిలో ప్రయత్నం చేస్తే ఇక్కడ నుండి లేబర్‌ను అక్కడకు, అక్కడ నుండి ఇక్కడకు తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. దీని మీద చాలా రిప్రజంటేషన్లు వచ్చాయి. ఉపాధి హామీ పథకం వల్ల రైతులకు, కౌలు దారులకు ఇబ్బంది కలుగకూడదు. లాభం కలగాలి, అసెట్స్ కూడా క్రియేట్ కావాలి. దానిని దృష్టిలో పెట్టుకొని వాళ్లకు పనిని కల్పించాలి.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు ః అధ్యక్షా, తమరు చెప్పిన సూచనను తప్పకుండా పాటిస్తాము. ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్. ఇది చాలామంది పేదవారికి సంబధించిన సబ్జెక్ట్. సభ్యులను కోరేదేమిటంటే.. ఇలా క్వశ్చన్ అవర్‌లో కాకుండా, ఎక్కువ సమయం అంటే కనీసం అర గంట చర్చ పెట్టుకుంటే ప్రభుత్వం చేసే కార్యక్రమాలు చెబుతాము. సభ్యులు చేసిన సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. కనీసం అర్ధ గంట డిస్కషన్ పెడితే బాగుంటుంది.

MR. CHAIRMAN: Instead of discussion, you can have a meeting with them and take the suggestions also. అది బెటర్ అనుకుంటా. డిస్కషన్ అయితే చాలా అవుతుంది. మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం మీద ఫ్లోర్ లీడర్సునే కాకుండా, సభ్యులను కూడా పిలిచి వాళ్లతో మాట్లాడి వాళ్ల సలహాలను తీసుకొని దాని ప్రకారం లేబర్‌కు సంబంధించి రీఓరియెంట్ చేయాలి.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు ః ఓ.కె. సార్.

## ఎస్.సి., ఎస్.టి.లకు గృహాలు

ప్రశ్న నెం. 8107 (84)
శ్రీమతి పి. శమంతకమణి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ మరియు పారిశుద్ధ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఎస్సీలు మరియు ఎస్టీలకు మంజూరు చేసిన గృహాల సంఖ్య ఎంత?

ఆ) అందులో పూర్తి చేసిన గృహాల సంఖ్య ఎంత?

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ మరియు పారిశుద్ధ్య శాఖ మంత్రి (శ్రీమతి కిమిడి మృణాళిని) ః

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ ద్వారా ఇప్పటి వరకు ఎస్సీలకు 22,06,013 మరియు ఎస్టీలకు 7,26,738 గృహాలను మంజూరు చేయడమయింది.

ఆ) ఎస్సీలకు సంబంధించి 20,99,106 మరియు ఎస్టీలకు సంబంధించి 6,74,266 గృహాలను పూర్తి చేయడమయింది.

శ్రీ పమిడి శమంతకమణి : అధ్యక్షా, మంత్రివర్యులు ఎస్సీలకు 2206013 మరియు ఎస్టీలకు 726738 అని చెప్పడం జరిగింది. ఇవన్నీ కూడా ఎస్సీ, ఎస్టీల చేతులలోనే ఉన్నాయా అని అడుగుతున్నాను. వాళ్లు ఆ ఇళ్లను ఆక్రమించుకొని వారు ఆ ఇళ్లలోనే నివసిస్తున్నారా అనేది మొదటి ప్రశ్న? రెండవది, వాళ్ల పేరిట బినామీ క్రింద ఏమైనా అవినీతి, అక్రమాలు జరిగాయా అనేది చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని : అధ్యక్షా, ఇంతవరకు ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ ప్రకారం ఏదైతే ఇప్పటి వరకు 70,79,000 గృహాలను నిర్మించడం జరిగిందో, దానిలో ఎస్సీలకు 31.5 శాతం, ఎస్టీలకు 10.5 శాతం. ఆ విధంగా 41 శాతం ఎస్సీ, ఎస్టీలకు మంజూరు చేయడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ ప్రకారం ఎక్కడ కూడా డీవియేట్ కావడానికి అవకాశం లేదు. వాళ్లకు కేటాయించిన నిష్పత్తి ప్రకారం వాళ్లకే మంజూరు చేయడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీలకు మంజూరైన గృహాలలో ఎక్కడైనా బినామీ పేరుతో ఉన్నట్లు గౌరవ సభ్యులు ఎవరి దృష్టికి వచ్చినా ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటున్నాము. ఇప్పటి వరకు ఎక్కడ కూడా బినామీ పేర్లతో ఉన్నట్లు ప్రభుత్వానికి ఎటువంటి సమాచారం రాలేదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, మంత్రి గారు చాలా సమాచారం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇంకా హరిజనులకు సంబంధించి 117000 ఇళ్లు గిరిజనులకు సంబంధించి 52500 ఇళ్ల ని ర్మాణాన్ని పూర్తి చేయవలసి ఉంది. వాటిని ఎప్పటి లోపు పూర్తి చేస్తారు? వాటి సంబంధించి 'M' బుక్స్ కూడా ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. వాటికి ఎప్పటిలోపు డబ్బు చెల్లిస్తారు?

శ్రీ ఎం.సుధాకర్‌బాబు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీలకు సబ్-ప్లాన్ ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తున్నామని మంత్రి గారు అంటున్నారు. సబ్-ప్లాన్ ప్రకారం ఇంతవరకు ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదని మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. సబ్-ప్లాన్ అమలులోకి వచ్చింది గత సంవత్సరమే. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన డబ్బు నుండే గత ప్రభుత్వాలు ఇళ్లను నిర్మించి ఇవ్వడం జరిగింది. ఏదేమైనా, సబ్-ప్లాన్‌లో రూ.1,50,000లతో ఇళ్లు కడతామని చెప్పి ప్రభుత్వం మాట చెప్పడం జరిగింది. ఇంతవరకు ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదు. దయచేసి ఎస్సీల బాధను దృష్టిలో పెట్టుకొని ఎస్సీ, ఎస్టీల గృహాలను వెంటనే వీలైనంత త్వరగా పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే.. టాగింగ్ పేరుతో కాలయాపన చేస్తున్నారు. ఇది చాలా బాధాకరం. నిర్మాణం పూర్తి చేసిన ఇళ్లల్లో కూడా చేరలేకపోతున్నారు. ఎందుకంటే.. ఆధార్ కార్డు లేదు, ఓటరు కార్డు లేదు అనేక రకాలుగా ఇబ్బంది పెడుతూ, ఇళ్లల్లో చేరిన వారిని కూడా బయటకు పంపిస్తున్నారు. కాబట్టి అటువంటివి జరగకుండా పేదల పట్ల సామరస్యంగా పోవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి ః (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, మంత్రి గారు చెప్పినట్లుగా 70 లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయని చెప్పారు. కాని, గత ఎన్నికల సమయంలో వివిధ దశలలో ఇళ్ల నిర్మాణం నిలిచిపోవడం జరిగింది. అంటే లింటల్ లెవల్ వరకు కొంత, పునాదుల వరకు కొంత, గోడల వరకు కొంత, శ్లాబ్ వరకు కొంత జరిగి నిలిచిపోయాయి. ఇప్పుడు వాళ్లు పూర్తి చేసుకోవడానికి అక్కడ ఎంత వరకైతే ఆ గృహ నిర్మాణం జరిగిందో అంత వరకు బిల్లులు పాస్ చేస్తే, తరువాత మిగిలిపోయిన పనులను పూర్తి చేసుకోవడానికి ముందుకు వెళ్లడానికి వీలవుతుంది. ముందుగానే వీళ్లంతా ఎస్సీ, ఎస్టీలు కాబట్టి దయచేసి, ఏమైనా ఆ విధంగా బిల్లులు పాస్ చేయడానికి, వాళ్లు ముందుకు పోవడానికి ప్రోత్సహిస్తారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లుగా సబ్-ప్లాన్‌లో కట్టడం కాదు, సబ్-ప్లాన్ నిబంధనలను అనుసరించి అని చెప్పడం జరిగింది. అదే విధంగా, ఎస్సీలకు 106907 ఇళ్లు, ఎస్టీలకు 52474 ఇళ్లు వివిధ దశలలో ఉన్నాయి. వీటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుంది. అదే విధంగా, నిధులు కూడా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించినంత వరకు ఎటువంటి ఇబ్బందులు లేవు. ఆ విధంగా వాటిని పూర్తి చేయడం జరుగుతుంది. IAY గృహాలలో కూడా మనకు సంబంధించనంత వరకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. కనుక ఎక్కడా కూడా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి నిధులు లేవని ఎక్కడా బిల్లులను పెండింగ్‌లో పెట్టలేదు. వారికి సంబంధించి బిల్లులను చెల్లించడంలో ఎటువంటి ఇబ్బంది లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా, గౌరవ సభ్యురాలు శమంతకమణి గారు అడిగినట్లుగా.. వివిధ దశలలో ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని కూడా త్వరిగత గతిన పూర్తి చేసి, బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## కోస్తాలో పర్యాటక అభివృద్ధి

ప్రశ్న నెం. 8082 (85)
శ్రీ బొడ్డు భాస్కర రామారావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) పశ్చిమ మరియు తూర్పు గోదావరి జిల్లాల్లో తీరప్రాంత పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం కోసం ఉద్దేశించిన కొన్ని కొత్త ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించిందా?

ఆ) అయితే, తీరప్రాంత పర్యాటకాన్ని ప్రత్యేకించి ఆ రెండు జిల్లాల్లో అభివృద్ధి చేయడం కోసం అంశాల వివరాలేమిటి?

ఇ) జిల్లాల వ్యాప్తంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం కోసం మెరుగైన మౌలిక వసతుల కల్పన కోసం తీసుకోనున్న చర్యలు ఏమిటి? కేటాయించిన నిధుల వివరాలేమిటి?

గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున గౌరవ కార్మిక & ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువజనులు & క్రీడలు, నైపుణ్యాల అభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రి (శ్రీ కె. అచ్చన్నాయుడు) ః

అ)	అవునండీ.

ఆ)	తీరప్రాంత పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం కోసం చేపట్టిన అంశాలుః

తూర్పు గోదావరి జిల్లా ః

- ఉప్పల గుప్తం (మండలం)లో ఎస్ యానాం వద్ద బీచ్ రిసార్టులు, వాటర్ స్పోర్ట్స్ సౌకర్యాలు
- అల్లవరం మండలంలో వాడలరేవు పద్ద బీచ్ రిసార్టు
- కాకినాడ బీచ్ వద్ద వాటర్ స్పోర్ట్స్ కాంప్లెక్సు, వినోద  కేంద్రం, వినోద కార్యక్రమాల సౌకర్యాలు.
- కాకినాడ నుండి హోప్ ఐలాండ్‌కు సముద్రయానం, హోప్ ఐలాండ్, గోగుల్లంక, బోడ సహారు టూరిజం సర్క్యూట్ క్రింద కోనసీమ ఉప్పునీటి కయ్యంలో హోప్ బోట్లు, వాటర్ స్పోర్ట్స్.

పశ్చిమ గోదావరి జిల్లా ః

- పెరుపాలెం వద్ద బీచ్ రిసార్టులు, వాటర్ స్పోర్ట్స్.

ఇ)	వివరాలను అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

## అనుబంధం

### తూర్పు గోదావరి

| ప్రాజెక్టు పేరు | అంశాలు | స్థితి |
| --- | --- | --- |
| 1. భద్రాచలం - పాపికొండలు - కోనసీమ మెగా టూరిజం సర్క్యూట్ ప్రాజెక్టు వ్యయం (మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 45.88 కోట్లు, తూర్పు గోదావరి : రూ. 23.96 కోట్లు) | దిండి వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.171.00 లక్షలు)<br>శివకోడులంక వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.122.26 లక్షలు)<br>అంతర్వేది వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.320.89 లక్షలు)<br>కోటిపల్లి వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.367.11 లక్షలు)<br>ద్రాక్షారామం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.142.92 లక్షలు)<br>ఎస్. యానాం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.594.40 లక్షలు)<br>ఓడలరేవు వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.554.98 లక్షలు)<br>అదుర్రు వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.122.70 లక్షలు) | పనులు పురోగతిలో ఉన్నాయి. |
| 2. పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల్లో టూరిజం సర్క్యూట్ అభివృద్ధి. (మొత్తం ప్రాజెక్టు వ్యయం : రూ. 6.15 కోట్లు. తూర్పు గోదావరి - రూ. 313.43 లక్షలు) | * పిఠాపురంలోని శ్రీ కుంతీ మాధవ స్వామి దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.10.49 లక్షలు)<br>* లోవాలోని శ్రీ తలుపులమ్మ దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.10.49 లక్షలు)<br>* తంటికోడలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.10.49 లక్షలు)<br>* ర్యాలిలోని శ్రీ జగన్మోహిని కేశవస్వామి దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.24.26 లక్షలు)<br>* మదనపల్లిలోని శ్రీ శనీశ్వర స్వామి దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.24.26 లక్షలు)<br>* శ్రీ శివ బాలయోగి మహారాజు ఆశ్రయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.10.49 లక్షలు)<br>* పలివెలలోని శ్రీ ఉమా కుప్పు లింగేశ్వర స్వామి దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.24.26 లక్షలు)<br>* వడపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.24.26 లక్షలు)<br>* తాడిపల్లిలోని శ్రీ పార్వతీ అమరేశ్వర స్వామి దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.10.49 లక్షలు)<br>* చొల్లంగిలోని శ్రీ రాజ రాజేశ్వరి సమేత సోమేశ్వర స్వామి దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.10.49 లక్షలు)<br>* దంగేరులోని శ్రీ కుమార సోమేశ్వర స్వామి దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.10.49 లక్షలు)<br>* కందికుప్పలోని శ్రీ పల్లాలమ్మ దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.10.49 లక్షలు)<br>* ప్రత్తిపాడులోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.10.49 లక్షలు) | పనులు పురోగతిలో ఉన్నాయి. |

| | | |
|---|---|---|
| | * గుమ్మలదొడ్డిలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.10.49 లక్షలు)<br>* కాపవరంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.10.49 లక్షలు)<br>* మంగితుర్తిలోని శ్రీ రామాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.10.49 లక్షలు)<br>* ఎన్.ఎన్. పట్నంలోని శ్రీ జగన్నాద స్వామి దేవాలయం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.10.49 లక్షలు)<br>* కాకినాడలోని బోట్ క్లబ్ వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి (రూ.71.00 లక్షలు)<br>కొవ్వూరు (గ్రామం మండలం) లోని శ్రీ గోస్పద క్షేత్రం (రూ.31.05 లక్షలు)<br>* అంకెవీడు, పెదకాపవరం గ్రామంలోని శ్రీ కూర్మానంద వేణుగోపాలస్వామి దేవస్థానం (రూ. 10.49 లక్షలు) | |
| 3. తూర్పు గోదావరి పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి ప్రాజెక్టు వ్యయం రూ.7.55 కోట్లు. | | |
| 1. సామర్లకోట వద్ద పర్యాటక అభివృద్ధి - ప్రాజెక్టు వ్యయం రూ. 192.01 లక్షలు<br>2. ద్రాక్షారామం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి - ప్రాజెక్టు వ్యయం రూ. 183.45 లక్షలు<br>3. పిఠాపురం వద్ద పర్యాటక సదుపాయాల అభివృద్ధి - ప్రాజెక్టు వ్యయం రూ. 185.60 లక్షలు | * సమాచార కేంద్రం, అరైవల్ & రిసెప్షన్ కేంద్రం, ప్రజా సౌకర్యాలు, వివరణ కేంద్రం, రెస్టారెంటు<br>* సమాచార కేంద్రం, అరైవల్ & రిసెప్షన్ కేంద్రం, ప్రజా సౌకర్యాలు, వివరణ కేంద్రం, రెస్టారెంటు<br>* సమాచార కేంద్రం, అరైవల్ & రిసెప్షన్ కేంద్రం, ప్రజా సౌకర్యాలు, వివరణ కేంద్రం, రెస్టారెంటు | మార్చి చివరి నాటికి పూర్తి చేయడ మవుతుంది. |
| 4. కోరింగ వద్ద ఎకో-పర్యాటక రిసార్ట్ అభివృద్ధి ప్రాజెక్టు వ్యయం రూ. 4.74 కోట్లు | * గదులు, రెస్టారెంట్లు, రిసెప్షన్ మరియు సమాచార కేంద్రాలు | పనులు పురోగతిలో ఉన్నాయి. |
| 5. కాకినాడలో రాష్ట్ర హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థ నిర్మాణం ప్రాజెక్టు వ్యయం రూ. 12.00 కోట్లు | * పరిపాలన బ్లాకులు, హాస్టల్ బ్లాకులు, సిబ్బంది క్వార్టర్లు మరియు కాన్ఫరెన్స్ హాళ్లు | పనులు పురోగతిలో ఉన్నాయి. |
| 6. ఉప్పాడ వద్ద గ్రామీణ పర్యాటక ప్రాజెక్టు - ప్రాజెక్టు వ్యయం రూ. 50.00 లక్షలు | * డిస్‌ప్లే కేంద్రం, వర్క్‌షాపు, గెస్ట్ రూం, దుకాణాలు | పనులు పురోగతిలో ఉన్నాయి. |

| | | |
|---|---|---|
| 7. కాకినాడలో శిల్పారామం, ఎకో పార్కు ప్రాజెక్టు వ్యయం రూ. 7.37 కోట్లు | * వసతి, అర్బన్ హాట్, బటర్‌ఫ్లై పార్కు, రెస్టారెంటు, జల క్రీడలు, అంపి థియేటర్, రాక్ గార్డెన్,గజ్ బోస్ మరియు వినోద సౌకర్యాలు. | ప్రణాళిక దశ |
| 8. కడియంలో ఎకో పర్యాటక గమ్యస్థాన కేంద్రాల ప్రాజెక్టు వ్యయం రూ. 5.00 కోట్లు. | * రిసెప్షన్ కేంద్రం, వెయిటింగ్ లాంజ్, ప్రజా సౌలభ్య సౌకర్యాలు, నర్సరీ డిస్‌ప్లే ఎగ్జిబిషన్ ఏరియా | ప్రణాళిక దశ |

## పశ్చిమ గోదావరి జిల్లా

| ప్రాజెక్టు పేరు | అంశాలు | స్థితి |
|---|---|---|
| 1. రూ. 1.41 కోట్ల వ్యయంతో పట్టిసీమ ప్రాజెక్టులో పర్యాటక సదుపాయాల కేటాయింపు | * ప్రయాణ సదుపాయాల నిర్మాణం | మార్చి చివరి నాటికి పూర్తి చేయడ మవుతుంది. |
| 2. భద్రాచలం, పాపికొండలు, కోనసీమ మోగా సర్క్యూట్ (ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 45.88 కోట్లు - పశ్చిమ గోదావరి జిల్లా - రూ. 12.171 కోట్లు.) | * పట్టిసీమ దేవస్థానంలో ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 388.21 లక్షలు)<br>* కొవ్వూరులోని గోష్పాద క్షేత్రంలో ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 108.57 లక్షలు)<br>* ఎర్రకాలువ ప్రాజెక్టు వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 340.74 లక్షలు)<br>* ఎలమంచిలిలంక వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 63.47 లక్షలు)<br>* పశ్చిమ గోదావరి జిల్లా, పేరంటాల పల్లి వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 226.26 లక్షలు)<br>* కొరుటూరు వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 89. 85 లక్షలు) | పనులు పురోగతిలో ఉన్నాయి. |
| 3. పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలో పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి (మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 6.15 కోట్లు) (పశ్చిమ గోదావరి రూ. 278.72 లక్షలు) | * గురవాయగూడెంలోని మద్ది ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 62.82 లక్షలు)<br>* భీమవరంలోని సోమేశ్వర స్వామి దేవాలయం వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 58.97 లక్షలు)<br>* తిమ్మరాజుపాలెంలోని కొడ సత్తెమ్మ దేవాలయం వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 10.49 లక్షలు)<br>* ఐ.ఎస్. రాఘవాపురంలోని లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 10.49 లక్షలు) | పనులు పురోగతిలో ఉన్నాయి. |

-4-

* వాలి సుగ్రీవ కొండ
  వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 10.49 లక్షలు)
* కాళ్లలోని ముత్యాలమ్మ దేవాలయం
  వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 10.49 లక్షలు)
* జంగారెడ్డి గూడెం లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం
  వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 10.49 లక్షలు)
* కాకరమల్లిలోని సర్వేశ్వర స్వామి దేవాలయం
  వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 10.49 లక్షలు)
* చెనమిల్లిలోని కేశవ మల్లేశ్వర స్వామి దేవాలయం
  వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 10.49 లక్షలు)
* క్రొవ్విడిలోని వేణుగోపాలస్వామి దేవాలయం
  వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 10.49 లక్షలు)
* పెద్దక్కపావరంలోని వేణుగోపాల స్వామి దేవాలయం
  వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 10.49 లక్షలు)
* వెలివెర్రులోని వీర పేరంటాలమ్మ దేవాలయం
  వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 10.49 లక్షలు)
* కుప్పన్నపూడిలోని పాండురంగ స్వామి దేవాలయం
  వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 10.49 లక్షలు)
* గణపవరంలోని సువనేశ్వర స్వామి దేవాలయం
  వద్ద ప్రయాణ సదుపాయాల అభివృద్ధి (రూ. 10.49 లక్షలు)

శ్రీ బొడ్డు శ్రీభాస్కర రామారావు : అధ్యక్షా, వీటి కోసం ఎంత డబ్బు ఖర్చు పెట్టారో, పనులు ఏ దశలో ఉన్నాయో చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా, రాష్ట్రంలో టూరిజం క్రింద 2014-15 సంవత్సరంలో ఎంత మంది టూరిస్టులు రాష్ట్రానికి వచ్చారు. ఎంత ఆదాయం వచ్చింది. వచ్చే సంవత్సరానికి ఎంత మంది వస్తారో ఏమైనా ప్లాన్ ఉందా? ఎంత ఖర్చు పెడతారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, టూరిజంకు సంబంధించి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో విపరీతమైన అవకాశాలున్నాయి. టూరిజం మీద బడ్జెట్ కేటాయింపులు చూస్తే చాలా తక్కువగా ఉన్నాయని అనిపిస్తోంది. కాని, నూతన రాష్ట్రం ఆవిర్భావం తరువాత, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు మరి ముఖ్యంగా కోన సీమ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా ఎంత అభివృద్ధి చేయాలంటే అంత అభివృద్ధి చేయవచ్చు. ఎందుచేతనంటే.. అది తీరప్రాంతం. ముఖ్యంగా,

అంతర్వేదిలో ఈ మధ్యనే పర్యాటక సదుపాయాల కల్పన  కోసం రూ.3.20కోట్లు ఖర్చు పెట్టడానికి foundation stone ను కూడా వేయడం జరిగింది. దానిని త్వరిత గతిన పూర్తి చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. అంతర్వేదికి ఇటు పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంకు చాలా దగ్గరగా, సామీప్యంగా ఉంటుంది. ఇక్కడ బీచ్ రిసార్టును కనుక ఏదైనా ఒక దానిని ప్లాన్ చేసి బీచ్ స్పోర్ట్స్ను కాని ప్లాన్ చేసి మిగిలిన మౌలిక సదుపాయాలను కల్పించినట్లయితే అక్కడ పర్యాటకం చాలా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. దాని మీద రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికి, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి  98 మిలియన్ల టూరిస్టులు వస్తున్నారు. దేశంలోనే రాష్ట్రం మూడవ స్థానంలో ఉంది. భవిష్యత్తులో మొదటి స్థానానికి తీసుకెళ్లడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ రెండు జిల్లాలలో చాలా ప్రాజెక్టులు వస్తున్నాయి.  ఒకటి కాదు, రెండు కాదు. తూర్పు గోదావరి జిల్లాలో ఐదారు ప్రాజెక్టులు, పశ్చిమ గోదావరి జిల్లాలో మూడు, నాలుగు ప్రాజెక్టులు, రుద్రరాజు పద్మరాజు గారు చెప్పినట్లుగా అంతర్వేది ప్రాజెక్టు కూడా  పురోగతిలో ఉన్నాయి. అయితే, బడ్జెట్లో టూరిజం రంగానికి తక్కువ కేటాయింపులు ఉన్నాయని సభ్యులు అన్నారు. టూరిజంకు బడ్జెట్తో పని లేదు. పిపిపి పద్ధతిలో ఈ రోజు చాలా మంది టూరిజంను అభివృద్ధి చేయడానికి  చాలా మంది ముందుకు వస్తున్నారు. మనకున్న అదృష్టం ఏమిటంటే.. రాష్ట్రం విడిపోయిన తరువాత, మనకు సుదీర్ఘమైన తీర ప్రాంతముంది. అందులో ఈ బీచ్ టూరిజానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి ముందుకు తీసుకెళ్లాలని ఇప్పటికే అన్ని ప్రయత్నాలు ప్రారంభించాం. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ను ఒక టూరిజం హబ్గా తయారు చేయడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే.. టూరిజంలోనే ఎక్కువ మందికి ఉద్యోగవకాశాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమాన్ని తీసుకుంటాం. అంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గత ఐదారు సంవత్సరాలలో టూరిజంకు చేసిన  కేటాయింపులు చూస్తే కేవలం రూ. 20 నుండి 35 కోట్ల వరకు మాత్రమే ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మొన్న పెట్టిన బడ్జెట్లో రూ.340 కోట్లు పెట్టాం. రూ.30 కోట్ల నుండి రూ.340 కోట్లకు పెంచామంటే.. ఎంత శాతం మేరకు పెరిగిందో ఒకసారి సభ్యులు కూడా అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నాను. తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్లో టూరిజాన్ని ప్రమోట్ చేస్తున్నాం. ఇంకా మీ, మీ ప్రాంతాలలో  టూరిజంను అభివృద్ధి చేయడానికి అనుకూలమైన ప్రదేశాలుంటే ప్రభుత్వ దృష్టిలో పెట్టండి. దానికి కూడా ఇంజనీర్లను పంపించి అవకాశాలను పరిశీలించి తప్పనిసరిగా టూరిజానికి పెద్ద పీట వేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.సుధాకర్బాబు : అధ్యక్షా, టూరిజాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడానికి ఆలోచన చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే.. నేను మొన్ననే కేరళ రాష్ట్రానికి వెళ్లి వచ్చాను. మంత్రి గారు చెప్పినట్లు, కేరళకు కూడా మన మాదిరిగానే  తీర ప్రాంతం ఉంది. అక్కడ చాలా పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతోంది. దయచేసి ఒక కమిటీని మున్నార్ వంటి తీరప్రాంతాలకు పంపించి అక్కడ చూచిన తరువాత అంతకంటే ఎక్కువగా మనం అభివృద్ధి చేయవచ్చు.

అదేవిధంగా, మలేషియాలో జంటింగ్ హిల్స్ ఉన్నాయి. మనకు కూడా అపారమైన కొండలున్నాయి. అక్కడ కొండలపైన పది వేల రూములకు పైగా బ్రహ్మాండమైన కోటను

నిర్మించారు. ప్రపంచమే కొండలపైన ఉంది అక్కడ. ఆ విధంగా ఇక్కడ కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఐదారు రంగాలను టూరిజం రంగంలోకి తీసుకున్నాం. సభ్యులు సుధాకర బాబు గారు చెప్పేది ఎకో టూరిజం క్రిందకు వస్తుంది. దానికి అనుకూలమైనటువంటి ప్రాంతం విశాఖపట్టణం జిల్లాలోని అరకు వాలీ, లంబసింగి వంటి చాలా ప్రాంతాలను అక్కడ పరిశీలన చేశాము. దానికి సంబంధించి ప్రాజెక్టు రిపోర్టులు తయారవుతున్నాయి. దానిని కూడా దృష్టిలో పెట్టుకుంటున్నాం. అదే విధంగా మలేషియాలో ఉన్న జంటింగ్ ఐలాండ్ తరహాలో ఇక్కడ కూడా ఎక్కడ ఏ అవకాశాలుంటే దానిని పూర్తి స్థాయిలో ఉపయోగించుకొని ముందుకు వెళ్లడానికి అన్ని విధాల ప్రయత్నం చేస్తున్నాం.

శ్రీ సింగం బసవ పున్నయ్య : (శాసనసభ నియోజక వర్గం) కొత్తగా కట్టే రాష్ట్ర రాజధానిని కూడా టూరిస్ట్ సెంటర్‌గా పెట్టండి.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, అలాగే పెడదాం. అమరావతి కూడా టూరిజం సెంటరే కదా.

మిస్టర్ ఛైర్మన్ : అధ్యక్షా, టూరిజం ప్రదేశాలలో సౌకర్యాలు సరిగా ఉండడం లేదు. మొన్న నేను, డెప్యూటీ ఛైర్మన్ గండికోట వెళ్లి వచ్చాము. టూరిస్టుల సంఖ్య తక్కువగా ఉంది కాని అక్కడ లాడ్జింగ్ ఉంది, బోర్డింగ్ ఉంది. మనకు రాబడి తక్కువ ఉంది. వసతులన్నీ ఉన్నాయి కాని టూరిస్టులు అంత పెద్దగా రావడం లేదు. దానిపై కొద్దిగా శ్రద్ధ పెట్టాలి.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, విమర్శ కాదు కాని గత ప్రభుత్వంలో కొన్నింటిని అంటే టూరిజంను కాని, స్పోర్ట్స్‌ను కాని ప్రాధాన్యత రంగంలోకి తీసుకోలేదు. వీటన్నింటిపై దృష్టి పెట్టలేదు. కారణాలేమిటో మనం చెప్పలేం.

మిస్టర్ ఛైర్మన్ : పబ్లిసిటీ ఇవ్వాలి.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఈ రోజు పబ్లిసిటీ చేస్తున్నాం.

మిస్టర్ ఛైర్మన్ : గండికోట వెళ్లేవరకు అక్కడ కోట ఉంది. అక్కడ సరస్సు ఉంది అని తెలియదు. అక్కడ అన్నీ ఉన్నాయి. దానికి అట్రాక్షన్ చేయాలంటే సరైన ప్రచారం కూడా అవసరం.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, గండికోటను కూడా 2015-16 సిఎఫ్ఏలో పెట్టాం. ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నాం. అది ఒక్కటే కాదు. ఇప్పుడు హార్సిలీ హిల్స్ ఉన్నాయి. అక్కడ వాటర్ లేనటువంటి పరిస్థితి. దానిని కూడా దృష్టిలో పెట్టుకొని చేస్తున్నాం. గతంలో ఎక్కడెక్కడైతే టూరిజం స్పాట్స్ ఉన్నాయో వాటన్నింటికి సౌకర్యాల లేమి ఉంటే వాటన్నింటిని కల్పించి టూరిజం కోసం వచ్చే వాళ్లందరికి అన్ని అవకాశాలను కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నాం.

ఉ. 11.00

## విద్యుత్ ఛార్జీల నుండి రైతులకు మినహాయింపు

ప్రశ్న నెం. 7937 (86)
శ్రీ మహ్మద్ జానీ, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) వ్యవసాయ ప్రయోజనాల కోసం 50 యూనిట్ల కన్నా తక్కువగా వినియోగిస్తున్న రైతులకు విద్యుత్తు ఛార్జీల చెల్లింపులో ఏదేని మినహాయింపులను ఇవ్వడమవుతున్నదా?
ఆ) అయితే, ఈ పథకం క్రింద లబ్ధి పొందుతున్న జిల్లావారీ రైతుల సంఖ్య ఎంత?
ఇ) పేద రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరఫున కార్మిక శాఖామంత్రి (శ్రీ కింజరపు అచ్చన్నాయుడు):

అ) అవునండీ.
ఆ) ఈ పథకం క్రింద లబ్ధి పొందుతున్న జిల్లావారీ రైతుల సంఖ్య ఈ క్రింది విధంగా ఉంది.

| వరుస సంఖ్య | జిల్లా | ఉచిత విద్యుత్తు సేవను వినియోగించుకుంటున్న సర్వీసుల సంఖ్య |
|---|---|---|
| 1 | శ్రీకాకుళం | 20121 |
| 2 | విజయనగరం | 20494 |
| 3 | విశాఖపట్టణం | 22655 |
| 4 | తూర్పు గోదావరి | 35014 |
| 5 | పశ్చిమ గోదావరి | 86266 |
| **ఎపిఇపిడిసిఎల్** | | **184540** |

| | | |
|---|---|---|
| 1 | కృష్ణా | 77073 |
| 2 | గుంటూరు | 75587 |
| 3 | ప్రకాశం | 132974 |
| 4 | నెల్లూరు | 143301 |
| 5 | చిత్తూరు | 263120 |
| 6 | కడప | 135348 |
| 7 | కర్నూలు | 123397 |
| 8 | అనంతపురం | 203161 |
| **ఎపిఎస్‌పిడిసిఎల్** | | **1153961** |
| **ఆంధ్రప్రదేశ్ మొత్తం** | | **1338501** |

ఇ) వ్యవసాయ ప్రయోజనాల కోసం రోజుకు 7 గంటల ఉచిత విద్యుత్తు సరఫరాను అర్హులైన రైతులకు అందించడమవుతున్నది. ఈ పద్దు క్రింద సబ్సిడీని క్రమం తప్పకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు తిరిగి చెల్లించడమవుతున్నది.

శ్రీ మహ్మద్ జానీ : (శాసనసభ నియోజక వర్గం) సార్, ప్రభుత్వం ఇచ్చిన స్టేట్‌మెంట్ బాగుంది. ఇప్పటివరకూ దరఖాస్తు చేసుకున్న వారికి ఇంకా కనెక్షన్లు ఇవ్వలేదు. కృష్ణా, గుంటూరు, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో కూడా చాలామంది దరఖాస్తులు చేసుకున్నారు. వాళ్లకు కనెక్షన్లు ఇస్తారా అని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : ఇప్పటికే చాలామంది వ్యవసాయ కనెక్షన్లు కావాలని అప్లికేషన్లు పెట్టుకున్నారు. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ మధ్య సోలార్ విధానాన్ని కొత్తగా ప్రవేశపెట్టింది. ప్రభుత్వం పగలు కూడా విద్యుత్తును ఇవ్వాలనే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. సోలార్ విధానం వల్ల పగటిపూట రైతుకి విద్యుత్తునిచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి దాదాపు 60, 70 శాతం ప్రభుత్వమే సబ్సిడీ ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నది. ఏఏ జిల్లాలలో ఎన్ని కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయి, ముందుగా ఎవరు ఇంట్రస్ట్ చూపుతారో తెలుసుకుని ఆ మేరకు ఇవ్వాలని అనుకుంటున్నాము. అయితే, సోలార్ పవర్ గురించి కొంతమంది ముందుకు వస్తున్నారు, కొంతమంది అవగాహన లేకపోవడం వల్ల ముందుకు రావడం లేదు. నెడ్‌క్యాప్ సంస్థను యాక్టివేట్ చేశాము. సోలార్ విద్యుత్తు గురించి ఎక్కువ ప్రచారం చేసి, దీనివల్ల వచ్చే లాభాలను రైతాంగానికి తెలియచేస్తున్నాము. మొదటి దశలో ఒక్కొక్క జిల్లాకు కొన్ని టార్గెట్స్ ఇచ్చాము. అది పూర్తయిన తరువాత ఇంకా ఎవరైనా వ్యవసాయ కనెక్షన్లు కావాలంటే, వారికి కూడా ఇవ్వడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని తెలియచేస్తున్నాను.

## సామాజిక అడవుల పెంపకం

ప్రశ్న నెం. 8106 (87)

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర మరియు సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) సామాజిక అడవుల పెంపకాన్ని సక్రమంగా నిర్వహించడం లేదన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, వాటి నిర్వహణ కోసం ఎన్‌జిఓలకు ప్రమేయం కల్పించేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా?

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర మరియు సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు (శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి):

అ) లేదండీ.

ఆ) వర్తించదు.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, మంత్రిగారు మొదటి ప్రశ్నకు లేదు, రెండవ ప్రశ్నకు వర్తించదు అన్నారు. కానీ, అడవులు ఎక్కడ ఉంటే అక్కడ వర్షాలు బాగా పడతాయని అందరూ మాట్లాడుతూ ఉంటారు. సైంటిఫిక్‌గా కూడా దానిని మనం ఒప్పుకోవాలి. అనంతపురం కరువు జిల్లా అని అనుకుంటున్నాము. ఎందుకంటే వర్షపాతం తక్కువగా ఉంది కాబట్టి. అయితే, అక్కడ అడవులు బాగానే విస్తరించి ఉన్నాయి. సామాజిక అడవులు, రిజర్వ్ ఫారెస్ట్ ఉంది కానీ ఇప్పటివరకూ బోడి కొండలే ఉన్నాయి. గుట్ట పోరంబోకులనేవి ఒక సెక్షన్ అయితే, సామాజిక అడవులు రెండవ విభాగం, రిజర్వ్ ఫారెస్ట్ మూడవ విభాగంగా మనం తీసుకోవచ్చు. కొంతమంది ఎన్‌జివోలు ముందుకు వచ్చి గుట్ట పోరంబోకులు, సామాజిక అడవులలో చెట్లను పెంచుకుంటే తప్పేముంది? ఆ విధంగా చెట్లు పెంచుకోవడానికి ప్రభుత్వం పర్మిషన్లు ఇవ్వడానికి ఆలోచిస్తున్నదా అనేది తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. వన సంరక్షణ సమితికి, సామాజిక అడవులకు, గుట్టపోరంబోకులకు మధ్య సరైన అనుసంధానం లేకుండా ఉన్నది. ఎవరైనా దరఖాస్తు చేసుకోవాలంటే ఎవరి దగ్గరకు వెళ్లాలి, ఏ విధంగా అప్లై చేసుకోవాలో మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి : గుట్ట పోరంబోకులు రెవెన్యూ కిందకు వస్తాయి. సామాజిక అడవులు, వన సంరక్షణ సమితులు అటవీ శాఖ కిందకు వస్తాయి. ఈ విషయమై మేము మా సెక్రటరీ గారికి చర్యలు తీసుకోమని చెప్పాము. గుట్ట పోరంబోకులను ఫారెస్ట్‌కి ఇచ్చారు. అలాగే, నీరు చెట్టు కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టింది. అందులో 50 కోట్ల మొక్కలని వివిధ శాఖలు కలిసి చేసే విధంగా ఒక ఉద్యమంగా తీసుకుని ముందుకు వెడదామని మనవిచేస్తున్నాను.

MR. CHAIRMAN: The Question No. 7885 (88) is postponed at the request of the Member.

## ఇసుక త్రవ్వకం

ప్రశ్న నెం.8031 (89 )
శ్రీ బి. చెంగల్‌రాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ఇసుకను త్రవ్వుతున్నట్టి వనరుల వివరాలు ఏమిటి?
ఆ) ర్యాంప్ ఫార్మేషన్ నుండి లోడింగ్ చేయడానికి త్రవ్వకం వ్యయ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీమతి కిమిడి మృణాళిని):

అ) 1. నదులు, వాగుల వెంబడి గల ఇసుక రీచ్‌లు.

2. రిజర్వాయర్లలో పూడిక తీయడం
3.పట్టా భూముల డీకాస్టింగ్

ఆ) ఇసుక త్రవ్వకం, విక్రయం కోసం వ్యయాన్ని పర్యవేక్షించేందుకు ప్రాజెక్టు డైరెక్టర్లకు సూచించిన నిర్దిష్ట త్రవ్వక వ్యయ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

శాసనపరిషత్తు ప్రశ్న నెం. 8031 లోని (బి) ఖండానికి సంబంధించి ఇసక త్రవ్వక వ్యయ సూచిక (క్యూబిక్ మీటర్ ఒక్కొంటికి) తెలపే పట్టిక :

| వరుస సంఖ్య | నిర్వహణ స్వభావం | యాంత్రిక కారకాలు | శారీరకమైన కారకాలు | |
|---|---|---|---|---|
| | | ఓపెన్ రీచ్‌లు (రూ.లలో) | ఓపెన్ రీచ్‌లు (రూ.లలో) | ఇన్‌స్ట్రీమ్ (రూ.లలో) |
| 1. | యంత్రాలు / శారీరక కారకాల కోసం లోడింగ్ ఛార్జీలు | 50 | 76 | 176 |
| 2. | సీనరేజి రుసుము | 40 | 40 | 40 |
| 3. | ర్యాంప్ ఫార్మేషన్ | 5 | 5 | 5 |
| 4. | కంప్యూటర్ సిసి టివి ఏర్పాటు, పర్యవేక్షణ | 15 | 15 | 15 |
| 5. | స్వయం సహాయక బృందాలకు వేతనాలు | 15 | 20 | 15 |
| 6. | రీచ్ నుండి స్టాక్ యార్డు (1 కి.మీ.) కు ట్రాక్టర్ కోసం రవాణా ఛార్జీలు | 23 | 23 | 54 |
| 7. | పరిపాలన / పర్యవేక్షణ / సిస్టం మేనేజ్‌మెంట్ ఛార్జీలు | 15 | 15 | 15 |
| 8. | ఎంఎసిఎస్, విఓలకు ప్రోత్సాహకాలు | 5 | 5 | 5 |
| 9. | జియో కోఆర్డినేటర్ల నిర్మాణంతోపాటు ఆమోదం, క్లియరెన్స్‌కు సంబంధించిన వ్యయం | 5 | 5 | 5 |
| 10. | ర్యాంప్‌ల ఫెన్సింగ్, ఇతర వ్యయాల నిర్వహణ | 5 | 17 | --- |
| | **మొత్తం** | **178** | **221** | **330** |

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, అనుబంధ పట్టికలో పది హెడ్స్ కింద ఖర్చులు చూపించారు. ఇప్పటివరకూ ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టింది. యంత్రాలు, సీనరేజి మొత్తం పని క్రింద ఎంత ఖర్చు పెట్టారనే వివరాలను మంత్రిగారి దగ్గర అవైలబుల్‌గా ఉంటే ఇవ్వమని కోరుతున్నాను. మహిళలకు ఇస్తామన్నది అయిదు రూపాయలు. అంతా మహిళలకే ఇస్తున్నామని పెద్దగా ప్రచారం చేస్తున్నారు. సరే, తీసేదేదో తీశారు, వచ్చినదాంట్లో సీనరేజి ఛార్జీలకింద వసూలు చేసిన సొమ్మును పంచాయతీలు, మండలాలు, జిల్లా పరిషత్తులకు ఇస్తున్నారు. ఇంతవరకూ ఒక్క రూపాయి కూడా వాటికి వెళ్లలేదు. వసూలు చేసిన డబ్బులు కూడా గ్రామ పంచాయతీలకు బదులు అక్కడ ఉన్న మహిళా సంఘాలకు ఎంత శాతం ఇస్తారు? లేదా మండలాలలోని మహిళా సంఘాలకు ఎంతిస్తారు?అలాగే రాష్ట్ర మహిళా సంఘాలకు ఎంతిస్తారని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావు గారు పెట్టిన ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్‌లో డివైడ్ చేసి పెట్టారు. కానీ, ఇప్పుడు ఇందులో వచ్చిన డబ్బంతా ఆఖరికి పెనాల్టీ సొమ్ము కూడా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకే

వేసుకుంటున్నారు. ఇంతవరకూ ఖర్చు పెట్టిన లెక్కలను సభ దృష్టికి తీసుకురావలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని ః అధ్యక్షా, గౌరవ సభ్యులు పది హెడ్స్ కింద ఎంత ఖర్చుపెట్టారని అడిగారు. పది హెడ్స్ కింద మొత్తం వచ్చిన ఆదాయంలో 39 శాతం ఎక్స్‌పెండిచర్ ఉన్నది. దానిని ప్రత్యేకంగా గౌరవ సభ్యులకు వివరించడం జరుగుతుంది. సీనరేజీ ఛార్జెస్ రూ.40 పర్ క్యూబిక్ మీటర్. దానికి గాను మనకు వచ్చినటువంటి రెవెన్యూలలో రూ.20కోట్లు. జిల్లా పరిషత్తు, మండలాలు, గ్రామ సభలకు, గ్రామ పంచాయతీలకు 25 –50–25 శాతం ప్రకారం విభజన జరిగి వాళ్లకు ఆదాయం వెళ్లడం జరుగుతుంది. పది హెడ్స్ కింద మొత్తం ఎక్స్‌పెన్సెస్ రూ.87కోట్లు. ఈ వచ్చిన ఆదాయాలను మహిళలకు ఏ విధంగా ఇస్తారని సభ్యులు అడిగారు. ఈ 5 నెలల్లో ఇప్పటి వరకూ రాష్ట్రానికి వచ్చిన ఆదాయం రూ.313,59,46,15 /-లు.

ఉ. 11.10

ఉన్నటువంటి ఈ 10 హెడ్స్ క్రింద ఉన్న ఖర్చులుపోను వచ్చినటువంటి ఆదాయాన్ని గౌరవనీయులు, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు రైతులు, మహిళల సంక్షేమంకోసం ఖర్చుచేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు. ఈ విధంగా, రాష్ట్రంలో మనకున్న ఇసుక వనరులను సజావుగా, సక్రమంగా వినియోగించాలని, మాఫియాను అరికట్టాలని, వచ్చిన ఆదాయాన్ని మహిళా సంక్షేమంకోసం, రైతాంగం సంక్షేమం కోసం వినియోగించడమే ముఖ్యమంత్రిగారి ఉద్దేశ్యమని ఈ సందర్భంగా నేను తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: The Question No. 8081 (90) is postponed at the request of the Member. Now, Tea Break for 15 Minutes.

(Then, the House is adjourned at 11.12 a.m.)

* * * * *

**AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 11:58 A.M.**
**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

MR. CHAIRMAN : Now, Discussion on the Budget by Sri M. Sudhakar Babu.

(4) **బడ్జెట్‌పై చర్చ ః**

శ్రీ ఎం. సుధాకర్ బాబుః అధ్యక్షా, బడ్జెట్‌పైన మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2015–16వ సంవత్సరపు బడ్జెట్‌ను లక్షా పదమూడు వేల కోట్ల రూపాయల పైచిలుకుతో ప్రవేశపెట్టడం జరిగింది. దురదృష్టవశాత్తు రాష్ట్రం విడిపోయిన తరువాత ఈ ప్రభుత్వం రెండవ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. గతంలో ఇచ్చిన మాటల్ని ప్రభుత్వం ఎక్కడా కూడా అమలుపరచిన దాఖలాలు లేవు.

మ. 12.00

శ్రీమతి పమిడి శమంతకమణిః అధ్యక్షా, నిన్నటి రోజు మంత్రులు లేరని ప్రతిపక్షనాయకులు కొద్దిగా అల్లరిచేశారు. ఈరోజు చూస్తే సభ్యులెవ్వరూ లేరు. దానిమీద సీరియస్‌గా మీరు చర్య తీసుకోండి. ప్రతిరోజూ గమనిస్తున్నాము. టీ బ్రేక్ అయినాక సభ్యులు ఎవరూ కూడా రారు. దీనిమీద మీరు సీరియస్ యాక్షన్ తీసుకోవాల్సిందిగా నేను కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః ఈరోజుకూడా రాలేదు కదా.

శ్రీమతి పమిడి శమంతకమణిః ఇద్దరు మంత్రులున్నా చాలు. నేను అనేది అదే సార్. నిన్నంతా ఒక్క మంత్రీ లేడన్నారు. ఈరోజు మంత్రులున్నారుకానీ సభ్యులులేరు.

శ్రీ ఎం.సుధాకర్‌బాబుః అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అవుతూనే అయిదు సంతకాలు చేశారు. అయిదు సంతకాలలో ఒక్క ఉద్యోగులది తప్ప నాలుగు సంతకాలు వృథా చేసినారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులందరికీ అన్ని రకాలుగా ఋణాలు మాఫీ చేస్తామని చెప్పి, పాక్షికంగా రూ.10,000, రూ.5,000, రూ.2,000 చేశారు తప్ప అంతకుమించి ఎక్కడాకూడా రద్దయిన పాపాన పోలేదు. డ్వాక్రా మహిళలకు మొత్తం సున్నా పెట్టారు.

మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిపోయిన విద్యుత్‌ను మాత్రం కొరత లేకుండా ఇస్తున్నారు. ఎందుకంటే వాళ్ళ ప్రభుత్వం వచ్చిన తర్వాత దానిమీద రూపాయి ఖర్చుపెట్టింది లేదు. విద్యుత్‌ను తెచ్చిందిలేదు. ఉన్న విద్యుత్ మిగులు విద్యుత్. లోటు బడ్జెట్ అని మాట్లాడుతున్నారు కానీ, ఆ లోటు బడ్జెట్ అని తెలిసి పెద్ద పెద్ద హామీలిచ్చారు ఓట్లకోసం.

నిన్న ఒక సభ్యులు మాట్లాడుతూ కొత్త కాపురం కాబట్టి గిన్నెలు, చెంబులు కొనాలి, ఇత్తడి, బంగారం కొనాలన్నారు. అవి కొంటామంటే బాధలేదు. కానీ పెళ్ళిచేసుకున్న పెళ్ళికూతురికి 101 అంతస్తులు కట్టిస్తాను. నూరుమంది పరిచారకులను నీకు పెడ్తాను. నువ్వు కాలు కింద పెట్టకుండా పట్టుపరుపులు పరిచి, నీతో కాపురం చేస్తానని మభ్యపెట్టి పెళ్ళిచేసుకుంటేనే అభ్యంతరం పెడుతున్నాము. ఇవన్నీ చేస్తాను నీకు అని, కాలుకిందపెట్టకుండా పట్టుపరుపులతో కార్పెట్లువేసి నిన్ను చూసుకుంటాను. నీకు ఏ కొదవ రానివ్వను అని మోసం చేసి పెళ్ళి చేసుకుని ముళ్ళకంపల్లో కనీసం చాప గతిలేని ఇంట్లో పెడుతున్నారు. తెలియకుండా చేస్తే పాపంలేదు. లోటు బడ్జెట్ అని తెలిసీ, హామీలిచ్చి ఓట్లకోసం అధికారంలోకి వచ్చిన తరువాత లోటు బడ్జెట్, లోటు బడ్జెట్ అని అందరికీ గుండుసున్నా చూపిస్తున్నారు.

2004 నుండి 2014వరకు దాదాపుగా 45లక్షల ఇళ్ళు మేం కట్టించాము. మీవాళ్ళు పాపం చేశారు, మీవాళ్ళు అన్యాయం చేశారు, మీవాళ్ళు మోసం చేశారని మమ్మల్ని అంటే శాసనసభ సాక్షిగా మంత్రిగారే లేచి 95 శాతంపైన సక్రమంగా ఉన్నాయి. నాలుగుశాతంపైన కొన్ని లోపాలు జరిగాయన్నారు. 45లక్షల ఇండ్ల నిర్మాణంలో కనీసం అక్కడక్కడా కొన్ని ఇబ్బందులు ఉంటాయి కదా సార్. దానిని పట్టుకుని అదే చూపిస్తూ పేదలకి ఇళ్ళు కట్టకుండా వీళ్ళు అడ్డుకుంటున్నారు. పేదల్ని మోసం చేస్తున్నారు. ఆ విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

ఇకనుంచైనా మేము ఈ సంవత్సరం ఇది కడ్తామని చెప్పకుండా ఎంతసేపూ పాత కథే. పోయిన సంవత్సరం పోయిన బడ్జెట్‌లో మాట్లాడినా అదే మాట. ఈ బడ్జెట్‌లో కూడా అదే పాత పాట.

ఇకపోతే, పాదయాత్ర సందర్భంగా ఆయన ఇచ్చినన్ని హామీలు ప్రపంచంలో ఎవరూకూడా ఇచ్చి ఉండరు. కనబడిన వాళ్ళతో చెట్టును చూస్తే నీకే అన్నాడు. పుట్టను చూస్తే నీకే అన్నాడు. కానీ తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత ఏదీ నీది కాదంటున్నారు. అదేమని అడిగితే లోటు బడ్జెట్. మేము మాత్రం ప్రత్యేక విమానంలో పోవచ్చు. జపాన్, సింగపూర్‌లు తిరగచ్చు. కానీ మీకు మాత్రం ఏమీలేదు.

సార్, తెలుగుదేశం పార్టీకి, ప్రభుత్వానికి ఎన్.టి.రామారావుగారంటే చాలా ప్రేమ. కానీ చాలా బాధాకరమేమంటే ఆయన పట్ల ఈ పార్టీ, ప్రభుత్వం చేస్తున్న పనులు. ఆయన పేరుతో మినరల్ వాటర్ స్కీమ్ పెట్టారు. తమిళనాడులో అమ్మ క్యాంటీన్‌లు ఉంటే ఇక్కడ అన్న క్యాంటీన్‌లు పెట్టారు. అనౌన్స్ చేసిన తరువాత ఎనిమిది నెలలైనా ఎందుకు అన్న క్యాంటీన్‌లు పెట్టలేదు.

ఎన్.టి.ఆర్ సుజల స్రవంతిని మా కర్నూలులో మా ఉప ముఖ్యమంత్రి కె.ఇ. కృష్ణ మూర్తిగారు తన నియోజకవర్గంలో ప్రారంభోత్సవం చేశారు. అంటే పేదలకి ఆల్‌రెడీ నాలుగు రూపాయలకి, రెండు రూపాయలకి 20లీటర్ల నీళ్ళు ప్రైవేటు సంస్థలు ఇస్తున్నాయి. కానీ ఆ కార్యక్రమం కూడా పూర్తిచేస్తే ఎక్కడ ఎన్.టి.ఆర్ పేరు వస్తుందో అని, అన్న క్యాంటీన్‌లు పెడ్తే ఎక్కడ ఎన్.టి.ఆర్‌కి పేరు వస్తుందో అని ఈ ప్రభుత్వం ఆలోచించి చంద్రన్న పేరుతో మాత్రం కాంట్రాక్టర్లకి రూ.350కోట్లు దోచి పెట్టారు. సార్, ప్రజలనుంచి రావాలి అన్నా అనే పేరు. చరిత్రలో ఇద్దరికే వచ్చింది. ఒకటి ఎన్.టి.ఆర్‌గారికి, రెండోది రాజశేఖర్‌రెడ్డిగారికి. ఆయన రాజన్న, ఈయన చంద్రన్న అంట. ఆయన పేరు పెట్టుకోవడమేంటి సార్. అది ప్రజల హృదయాలనుంచి రావాలి సార్.

(అంతరాయం)

MR CHAIRMAN : Mr. Sudhakar Babu, you come with a suggestion.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు : చంద్రన్న పాలన, చంద్రన్న కానుక ఏమిటి సార్ ఇది.

మిస్టర్ ఛైర్మన్ : మీరు సలహాలు ఇవ్వండి.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు : కాబట్టి నేను అనేదేమంటే ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తుండండి. అంతేకానీ ఇక్కడ ఎన్.టి.ఆర్‌గారిని చాలా అవమాన పరిచారు సార్. ఎన్నికలప్పుడు ఆయన పేరు వాడుకోవడం, ఎన్నికలు అవుతూనే పాపం ఎన్.టి.ఆర్‌ను పక్కన పెట్టి చంద్రన్న ముందుకొస్తాడు. ఈరోజు ఆయన మీద అభిమానముంటే నిన్న కూడా మాట్లాడాను. హంద్రీనీవా సుజల స్రవంతి. అదేవిధంగా నగరి–గాలేరు గురించి.

MR CHAIRMAN : Mr. Sudhakar Babu, you give constructive suggestions. ఇలా చెయ్యండని చెప్పండి.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు : అది ఎన్.టి.రామారావుగారి హయాములో ఆయన ఆలోచనతో వచ్చిన పథకాలు సార్? అందరికీ తెలుసు. కానీ ఆయనని కేర్ చెయ్యకుండా తోసేశారు. మీరు అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలుండి ఆ ప్రాజెక్టులను పూర్తిచెయ్యకుండా మిమ్మల్ని ఎవరైనా అడ్డుకున్నారా? ఎక్కడా ఎవ్వరూ అడ్డుకోలేదే? తొమ్మిదేండ్లు వ్యవసాయ రంగాన్ని, నీటి రంగాన్ని అస్తవ్యస్తంపాలు చేసి వ్యవసాయమే దండగ అని చెప్పారు.

మ. 12.10

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మేము ఎన్.టి.ఆర్. పథకమా లేక ఇంకొకరి పథకమా అని చూడలేదు. ప్రజలకు ఉపయోగపడే పథకాలు కాబట్టి, వ్యవసాయరంగాలకు సంబంధించిన పథకాలు కాబట్టి వాటిని దాదాపుగా 70% పూర్తి చేశాము. మేము పూర్తి చేస్తే ఇప్పుడు ఇరిగేషన్ మంత్రిగారు వచ్చి 100 రోజులలో పూర్తి చేస్తామని అన్నారు. 100 రోజులలో హంద్రీ-నీవా సుజల స్రవంతి, గాలేరు-నగరి ప్రాజెక్టులు పూర్తి చేసి మా ప్రజలకు నీళ్లు అందిస్తే కర్నూలు జిల్లా రాయలసీమ తరపున ఆయనకు హారతులు పడతాము. దాదాపు 9 సంవత్సరాలు అధికారంలో ఉండి మేము చేస్తే వారు ఇప్పుడు వచ్చి మాట్లాడుతున్నారు. మేము పూర్తిచేసిన ప్రాజెక్ట్‌ల మీదకొచ్చి వారి వల్లే నీరొచ్చాయని చెప్పుకుంటున్నారు. ఇది చాలా బాధాకరం. ఈరోజు పట్టిసీమగురించి మాట్లాడుతున్నారు. నాకు తెలిసి భారతదేశంలో పట్టిసీమలాంటి ప్రాజెక్ట్ చూడలేదు. అది తాత్కాలిక ప్రాజెక్ట్, మొబైల్ ప్రాజెక్ట్. దాదాపు రూ.1,500 కోట్లు ఖర్చుపెట్టి నీరు పారించిన తరువాత ఆ మెషినరీ ఎత్తుకెళ్లి మరొకచోట పెట్టుకుంటారట. మేమింతవరకు ఎవరము చూడలేదు సర్.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : (శాసనసభ నియోజక వర్గం) రాయలసీమలో చాలా దౌర్భాగ్య పరిస్థితులు ఉన్నాయి. త్రాగటానికి నీరు కావాలంటే 1,000 నుండి 1,500 అడుగులకు బోర్లు వేసినా నీరు పడని పరిస్థితులు ఉన్నాయి. వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్ చేద్దామంటే ఎంత డబ్బు ఇచ్చినా ట్యాంకర్స్‌వారు రాని పరిస్థితులు ఉన్నాయి. ఒకవేళ ట్యాంకర్స్ రెడీగా ఉన్నప్పటికీ సోర్స్‌లేని పరిస్థితి ఉంది. త్రాగునీటికే ఇంత దౌర్భాగ్య పరిస్థితులు ఉన్నాయి. సాగునీరు విషయానికొస్తే గడచిన 10, 15 సంవత్సరాలనుండి హార్టీకల్చర్ పంటలన్నీ కూడా విపరీతంగా నష్టపోయి ఇబ్బందులుపడుతుంటే చూసి, పోలవరం పూర్తయ్యేలోపు పట్టిసీమను పూర్తిచేసి రిలీఫ్ ఇద్దామనుకుంటుంటే, ప్రత్యేకంగా రాయలసీమవారు కూడా ఈ ప్రాజెక్ట్‌ను విమర్శిస్తే నాకేమి చెప్పాలో అర్థంకావటంలేదు. 60, 70 టి.ఎం.సి.లు కృష్ణా డెల్టాకు సప్లిమెంట్‌చేస్తే ఆదా అయిన నీటిని రాయలసీమకు తీసుకొచ్చి గొంతు తడుపుకుందామని మేమందరం ఎదురుచూస్తున్నాం. రాయలసీమవాసులే రాజకీయ లబ్ధికోసం ఈ ప్రాజెక్ట్‌ను విమర్శిస్తుంటే ఎవరికి న్యాయం జరుగుతుందో నాకైతే అర్థంకావటంలేదు అధ్యక్షా. రూ.1,300 కోట్లు పట్టిసీమ కోసం ఖర్చవుతుందనే అంచనా. ఈ మూడు, నాలుగు సంవత్సరాల్లో దాదాపు రూ.20,000 కోట్ల పంటను మనం పొందటానికి అవకాశం ఉంది. అటువంటి మంచి ఉద్దేశం ఉంది అధ్యక్షా. పోలవరం 2018లో కంప్లీట్ అయ్యేవరకు రాయలసీమలో త్రాగునీటి సమస్యలు పరిష్కారం కావు కదా అధ్యక్షా? అంత తీవ్రమైన సమస్యలకు పరిష్కారం చూపే ఈ ప్రాజెక్ట్‌ను కూడా విమర్శిస్తూ పోతుంటే ఎక్కడకుపోతున్నామో నాకైతే అర్థంకావటంలేదు. పట్టిసీమ పూర్తైతే అందరికంటే లాభం జరిగేది రాయలసీమకు. రాయలసీమవాసులై ఉండి దీనిని కూడా వారు విమర్శిస్తున్నారు.

ఎప్పుడూ రాజకీయ గోల్స్ మాత్రమేనా? ప్రజలగురించి మనం ఆలోచన చేయమా? మనం ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నామో అర్థంచేసుకోవలసిందిగా కోరుచున్నాము.

శ్రీ సి. రామచంద్రయ్య : (శాసనసభ నియోజక వర్గం) రాయలసీమ ఏ పరిస్థితుల్లో ఉందో సతీష్‌గారు చెప్పారు, ఇంకా మిజరబుల్‌గా ఉంది. మేము నీరు ఇస్తామంటే కాళ్లు మ్రొక్కుతామని చెప్పాము. కాని ఇచ్చే అవకాశం ఎంత ఉందో ఆలోచించే ప్రూడెన్స్ మాకు దేవుడిచ్చాడు, మాకు ప్రూడెన్స్ లేకపోలేదు. సర్, డెల్యూజన్ ఏమంటే పాలకవర్గాలు ఏమి చెబితే ప్రజలు అది నమ్ముతారని, వారు ఏమనకుంటే అది కరెక్ట్ అని అనుకోవటం కరెక్ట్ కాదు. మాకు అధికారం ఉంది కాబట్టి మేము ఏదిచెబితే అది ప్రజలు వినాలని అనుకోవటం కరెక్ట్ కాదు. ప్రజలను కన్విన్స్ చేయాలి. It is a process. ఆ ప్రాసెస్‌లో కన్‌సల్టేషన్స్ ఉంటాయి, వారి అభిప్రాయాలు తీసుకోవాలి. రూ.1,300 కోట్లు కాదు, మొత్తం బడ్జెట్‌ను పట్టిసీమకోసం ఖర్చుచేయండి, సంతోషపడతాం. కాని, ప్రతిసారి మాకెందుకు చెక్కలగిలి పెడతారు? ఇప్పుడు కాదు, అడ్వకేట్ జనరల్ రామచంద్రారెడ్డిగారు బచావత్ అవార్డ్‌లో అడిగారు. ఎంత ఎలొక్వెంట్‌గా అడిగారంటే, "we have constructed two mighty reservoirs in Andhra Pradesh with the peoples' money and people have developed interest under those projects. It is high time that we should give protection. Under the concept of protection, we have got 811 TMC of water in Krishna basin though the contribution to Krishna basin is very very minimum from Andhra Pradesh" అని ఆ దినం అడిగారు సర్. కాళ్లులేనివాడిని, గుడ్డివాడిని చూపించి మంచివాడు తిన్నట్లు తినేశారు. నీరేమో తెచ్చారు. జైసల్మేర్‌లాంటి ప్రాంతం అనంతపూరు, కడప, కర్నూలు ఉన్నాయని చెప్పి నీరేమో ఎక్కువ తెచ్చారు. తెచ్చి ఏమిచ్చారు సర్? నేనిక్కడ ప్రాంతాలగురించి మాట్లాడదలచుకోలేదు. మీరు చేసిస్తామంటే అంతకంటే మరొకటి లేదు. కాని అది ఎంతవరకు సాధ్యం? చంద్రబాబునాయుడుగారు చెప్పిందంతా పాజిబులా?

శ్రీ వెంకట సతీష్‌కుమార్‌రెడ్డి సింగారెడ్డి : ఒక సంవత్సరంలో పూర్తిచేయాలనేది లక్ష్యం. ఆ సంవత్సరంలో పూర్తిచేయలేకపోతే ఇవన్నీ మాట్లాడవచ్చు. ఈరోజు మా సంకల్పానికే అడ్డుతగిలి ఆ పనులే జరగకూడదనేవిధంగా మాట్లాడే వాదన మాకైతే అర్థంకావటంలేదు.

శ్రీ సి. రామచంద్రయ్య: మేమేదో రాయలసీమకు భిన్నంగా మాట్లాడుతున్నామంటున్నారు. తెలుగుదేశం పుట్టకమునుపే రాయలసీమ విమోచన సమితిపెట్టి పెద్దాయనతో పోట్లాడి తెలుగుగంగ, ముద్దనూరులో పవర్ ప్రాజెక్ట్ తెచ్చుకున్నాం. రాయలసీమ మొత్తం పాదయాత్రలు చేశాం.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి: పిల్ల కాంగ్రెస్‌కు, పెద్ద కాంగ్రెస్‌కు రెంటికీ ఒకే ఆలోచన ఉన్నది. స్పష్టంగా ఉన్నదేమంటే రాయలసీమలో కరువు జిల్లాలు కరువు జిల్లాలుగానే ఉండాలని. ఇప్పుడు 13 జిల్లాలు ఉన్నాయి. కృష్ణా, గోదావరి రెండు నదులు సముద్రానికి పోతున్నాయి. లెక్కప్రకారం గోదావరిలో 2,000 టి.ఎం.సి.లనుండి 3,000 టి.ఎం.సి.లవరకు నీరు వృథాగా సముద్రంలో పోతున్నాయి. కనీసం వాటిని మళ్లించి వాడుకుందామనే ప్రయత్నమే ఇది. దానిని అప్రీషియేట్ చేయాల్సిందిపోయి.......

శ్రీ సి. రామచంద్రయ్య: మేము అప్రీషియేట్ చేస్తున్నాము.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి: లేదు, చేయటంలేదు. 13 జిల్లాల్లో చూస్తే రాయలసీమలో త్రాగటానికి నీరు లేవు. కడప, అనంతపూర్, పార్ట్ ఆఫ్ చిత్తూరులో త్రాగటానికి నీరు లేవు. 1500 అడుగుల లోతు బోర్లు వేస్తున్నారు. నోరులేని పశువులకు తినటానికి గడ్డి లేదు. అటువంటి పరిస్థితులు ఉన్నందువల్ల ఆ నీరు ఇటిచ్చి, పైనుండి నీరు తీసుకుందామని ప్రభుత్వం అనుకుంటుంది. వీరు ప్రజలను మిస్‌గైడ్‌చేసే ప్రయత్నం చేస్తున్నారు. అది ఖండిస్తున్నాము అధ్యక్షా.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు: అధ్యక్షా, మా డెప్యూటి ఛైర్మన్ అన్న మాటలకు, మా మంత్రిగారు అన్న మాటలకు సమాధానం చెబుతాను.

శ్రీ వెంకట సతీష్‌కుమార్‌రెడ్డి సింగారెడ్డి : ఇందాక ఎల్.ఓ.పి.గారు మాట్లాడుతూ ఫిగర్స్‌గురించి చెబుతున్నారు అధ్యక్షా. ఫిగర్స్ ముఖ్యమా, నీరివ్వటం ముఖ్యమా అనేది మొట్టమొదటగా అలోచన చేయాలి అధ్యక్షా. జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చుకోవడంవలన ఏమాత్రం నీరు రాలేదు. ఈ సందర్భంగా ఒక ఉదాహరణ చెబుతాను అధ్యక్షా. గత నాలుగు ఎన్నికలనుండి నేను పులివెందుల ప్రాంతంనుండి పోటీచేస్తున్నాను. 3 టి.ఎం.సి.ల ఎలోకేటెడ్ వాటర్ మాకుంటే, అక్కడ ఉన్న రైతులందరూ ముఖ్యమంత్రిగారి దృష్టికి సమస్యను తీసుకొస్తే వారు ఒక టి.ఎం.సి. అదనంగా ఇచ్చారు, 3 నుండి 4 చేశారు. అదికూడా సరిపోదు, అక్కడ చీనీ చెట్లున్నాయి, అవన్నీ అంతరించిపోయే పరిస్థితి ఉందని చెబితే ఇంకొక టి.ఎం.సి. అదనంగా పెంచారు. అంటే, 3 నుండి 5 టి.ఎం.సి.లకు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉన్నది. అపోజిషన్ పార్టీ లీడర్ అక్కడనుండి ప్రాతినిధ్యం వహిస్తున్నా కూడా, అపోజిషన్, రూలింగ్ అనే బేధం చూపించకుండా, రైతుల పరిస్థితిని గమనించి ఈరోజు నీరు తీసుకువచ్చారంటే ఎన్ని డబ్బులు ఇస్తే ఆ నీరు వస్తాయి అధ్యక్షా? కొన్ని వందల కోట్లు ఇస్తే ఆ నీరు వస్తాయా?

SRI C. RAMACHANDRAIAH: Is it the mercy the government conferred on the people of Rayalaseema? We have got every right. ఒక రైట్‌గా తీసుకోవలసింది పోయి ఏదో దయాదాక్షిణ్యాలపైన ఆధారపడుతున్నారు. ఎందుకండీ ఇంత బానిసత్వం? కేంద్రప్రభుత్వంవద్ద డబ్బులు తెచ్చుకోవాలంటే బానిసత్వం, నీరు తెచ్చుకోవాలంటే బానిసత్వం. ఏమిటిదంతా?

శ్రీ వెంకట సతీష్‌కుమార్‌రెడ్డి సింగారెడ్డి : రైతులకు, ప్రజలకు అవసరమైన పనులు చేస్తుంటే దీనిని కూడా రాజకీయం చేస్తుంటే ఎట్లా? నాకు చాలా బాధగా ఉంది అధ్యక్షా. ఇది రాయలసీమవాసులందరి హార్ట్‌బర్నింగ్ ప్రాబ్లమ్. ముఖ్యమంత్రి స్వయంగా గండికోటకు వచ్చి కూర్చుని, కాల్వలపైకి వచ్చి అవసరమైతే వచ్చి బస్సుల్లో నిద్రచేసైనా ఈ ప్రాజెక్ట్‌ను పూర్తిచేస్తానంటుంటే అంతకంటే కమిట్‌మెంట్ ఏమి కావాలి అధ్యక్షా?

మ. 12.20

అది కాకుండా, ప్రతిపక్ష నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గంలో 3 టిఎంసిల నీరు అలొకేషన్ ఉంటే, దానికి మరొ 2 టిఎంసిలు చేర్చి, మొత్తం 5 టిఎంసిల నీరు ఇస్తే అంతకంటే చిత్తశుద్ధి ఏం ఉంటుంది? ఆ మంచితనాన్ని అర్థం చేసుకోకుండా ఉంటే ఎలా? నేను మొన్న ఒక

అంశం చూశాను. ఒక నాయకుడు కూర్చుని మాట్లాడుతూ, పట్టిసీమ ప్రాజెక్టులో సుమారు రూ.2,000కోట్లు అవినీతి జరిగిందని అన్నారు. ఆ ప్రాజెక్టు యొక్క విలువే సుమారు రూ.1300కోట్లు అయితే, రూ.2,000కోట్లు అవినీతి జరిగిందని మాట్లాడే అజ్ఞానుల గురించి ఏం చెప్పాలో నాకు అర్థం కావడం లేదు. అధ్యక్షా, ఈ రోజు నేను మాట్లాడనే మాట్లాడకూడదు. కానీ, ఒక రాయలసీమ వాసిగా, ఒక కడప జిల్లా వాసిగా అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులకు నిజంగా చలించిపోతున్నాం. మేము ఊర్లకి వెడితే, అన్నా రేపు ఉగాది పండుగ ఉంది. మాకు పండుగకు త్రాగడానికి నీరు రాలేదంటే, అక్కడ ఉన్న నాయకులు కూర్చుని ఊర్లలో త్రాగునీరు రావడానికి ప్రయత్నిస్తుంటే, దానిపై కూడా స్టే తెచ్చే పరిస్థితి ఉంది. ఇంత దౌర్భాగ్యమైన రాజకీయాలు మనకు అవసరమా? మనము ఉండేది ప్రజాశ్రేయస్సు కోసమా? ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడం కోసమా? లేకపోతే, వ్యక్తిగత కారణాలతో వేరే వాళ్ళకి ఖ్యాతి రాకూడదని అడ్డుకునే ప్రయత్నం చేయడమా? దానికోసం నేను చెపుతున్నాను అధ్యక్షా, మామూలుగా అయితే నేను మాట్లాడకూడదు. కానీ, అది మా ప్రాంతం, మా రాయలసీమ, మా కడప జిల్లా, మా పులివెందుల ప్రాంతానికి సంబంధించిన అంశం కాబట్టి మాట్లాడుతున్నాను. ఆ ప్రాంతంలో త్రాగునీటికి ఉన్న పెద్ద ఇబ్బందులను ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో తీసుకుని ఈ రోజున ఈ ప్రాజెక్టులన్నీ చేస్తా నంటే, ఇంత దౌర్భాగ్యం ఏమిటి అధ్యక్షా.

మీకు ఒక ఉదాహరణ చెపుతున్నాను. ముఖ్యమంత్రిగారు వచ్చి సభలో కమిటెడ్‌గా కూర్చుని వీలయితే ఈ సంవత్సరమే దానిని మొదలు పెట్టాలని చెపితే, ఆ మరుసటి రోజు ఒక వైకాపా ఎంఎల్ఏ వెళ్ళి నిరాహార దీక్ష చేశారు. వాళ్ళకి ఏమైనా చిత్తశుద్ధి ఉందా అంటే, రెండు రోజులు దీక్షలో కూర్చున్న తర్వాత కలెక్టరుకు వర్తమానం పంపిస్తారు. ఎవరినైనా పంపించి నిమ్మరసం తెమ్మని అంటారు. అధ్యక్షా, మనం ఎక్కడికి పోతున్నాం? These are all facts which I am talking. This is my heart burn. Though I should not speak, but because I represent that area, I know the problems of that area and it is my duty to tell all the people that this is not correct. What we are doing is against the needs of the people over there. It is against the interests of the people. ఈరోజు ప్రజాహితం కోసం కార్యక్రమాలు చేస్తుంటే, వేరేవి మాట్లాడండి, ప్రభుత్వం తప్పు చేస్తే అడ గండి. పట్టిసీమ ప్రాజెక్టు చేయవద్దు, గాలేరు-నగరి నుంచి నీరు తీసుకురావద్దు, హంద్రీనివా చేయవద్దు, మేము వచ్చేంతవరకు ఆపండి అంటే ఎలా సార్?

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు ఆపద్దండి. మీరు చెయ్యండి. You are talking here as if you are the only champion of Rayalaseema and as if we are going against it. సార్, నేను ఇప్పుడు కూడా అడుగుతున్నాను. మేము ఎంగిలి నీళ్ళు త్రాగడానికి సిద్ధంగా లేము. మాకు హక్కు పూర్వకంగా ఇప్పుడు నీటిని ఇప్పించండి.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, ఎవరు అడిగారండి హక్కు.

శ్రీ సి. రామచంద్రయ్య : అయ్యా వినండి. నేను చెప్పేది ముందు వినండి. ముఖ్యమంత్రి గారు ఉన్నప్పుడు....

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : గత ప్రభుత్వం సుమారు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఏ ప్రాజెక్టులు చేసింది? అప్పుడు నీరు ఇచ్చారా? వితండవాదం అవసరం లేదు.

శ్రీ సి. రామచంద్రయ్య : తెలుగు గంగను మేము కొట్లాడి తెచ్చాము. అప్పుడు మీరు పార్టీలో ఉన్నారా? మేము కొట్లాడి తెచ్చాము. ఎన్.టి.రామారావుగారిని కన్విన్స్ చేసి, ఒక ప్లానింగ్ కమీషన్ అనుమతి లేదు, సెంట్రల్ వాటర్ కమీషన్ అనుమతి లేదు, పర్యావరణ అనుమతి లేదు, అయినా కూడా ధైర్యంగా కొట్లాడి తీసుకువచ్చాము. రాయలసీమలో ఎంత ద్రోహం జరుగుతోంద నేది చెప్పడానికి వెళ్లాలని ఆలోచిస్తున్నాము. కావాలంటే మీరు అక్కడ గ్రౌండ్‌లో ఫేస్ చేయండి.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGA REDDY: My only appeal is, this is not correct. అందరూ గమనిస్తున్నారు. ఇవన్నీ తీసుకురావాలని మీరు సవినయంగా చెప్పండి. కానీ, పట్టిసీమ ప్రాజెక్టును కట్టకూడదని మాట్లాడకూడదు.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు మనకు వచ్చే హక్కుని పోగొట్టారు. మీరు ప్రాజెక్టును కట్టండి. మీరు గాలిలో మేడలు కట్టుకుంటూ కూర్చుని మమ్మల్ని మోసం చేస్తే ఎలా?

శ్రీ సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, సుమారు రూ.1500కోట్లు ఖర్చు పెడితే, దాదాపు 20, 30 వేల కోట్లు ఈ మూడు సంవత్సరాలలో రైతులకు ఆదాయం వచ్చే పరిస్థితి ఉంటే, అంతకంటే బెటర్ స్కీం ఏం ఉంటుంది?

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగారిని ఆ రోజే అడిగాను. పోలవరం అడ్మినిస్ట్రేటివ్ శాన్క్షన్ ఇస్తేనే సుమారు 80 టిఎంసిలు ఇస్తేనే బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం నీటి డైవర్షన్‌కు హక్కు ఉంది. It is not subject to review by the present Tribunal. That is final. అందులో సుమారు 35 టిఎంసిల నీరు పై రాష్ట్రాలు అనగా కర్ణాటక, మహారాష్ట్ర తీసు కుంటాయి. 45 టిఎంసిల నీరు యునైటెడ్ ఆంధ్రప్రదేశ్‌కు వస్తుంది. ఇప్పుడు విభజన జరిగింది కాబట్టి, తెలంగాణకు ఎంత ఇస్తారో ఇవ్వండి. మీకు అంత అభిమానం ఉంటే, మిగిలిన నీటిని రాయలసీమకు ఇవ్వండి. మేము ఇవన్నీ ముఖ్యమంత్రిని అడిగాము. ఆయన దాటవేశారు.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : ఈ మాటలన్నీ అనవసరం.

శ్రీ సి. రామచంద్రయ్య : నేను ఇరిగేషన్ మంత్రిని కూడా అడిగాను. ఆయనా దాటవేశారు. మీరు ఇప్పించండి. రాయలసీమ మీద అంత కారిపోతుంటే, నీటిని ఇవ్వండి. ఎందుకు ఇవ్వరు?

శ్రీ బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి : అధ్యక్షా, నీటికి సంబంధించి అందరికీ తెలుసు. కడపలో తెలుగుగంగ ప్రాజెక్టును ఎన్.టి.రామారావు గారు ప్రారంభిస్తూనే, ఇదే సభలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు, we want assured water అని అంటే, ఆయన ఏమన్నారంటే, water is assured. మీరు ఎస్యూర్డ్ వాటర్‌ని అడగవద్దు. మీకు water is assured అని స్పష్టంగా చెప్పారు.

శ్రీ సి. రామచంద్రయ్య ః అది context different. That was in a different context. I was fully involved in the Irrigation Project. At that time Krishna Basin was totally charged. అఫీషియల్ గా అలోకేషన్ లేదు. ప్రాజెక్టు వారీ అలోకేషన్ ఉంది. అప్పుడు నీళ్ళు ఉన్నాయి. వరదలు వచ్చినప్పుడు ఆ నీటిని తీసుకుని మేము కడతామని అన్నారు. We have got liberty to use the excess water that is flowing into the sea. We have got no right. హక్కు లేదు, స్వేచ్ఛ ఉంది మీరు వాడుకోండని బచావత్ వాళ్ళు స్పష్టంగా అన్నారు. ఆ స్వేచ్ఛపైన ఆధారం చేసుకుని తెలుగు గంగ ప్రాజెక్టు వచ్చింది. కానీ, నేను ఇప్పుడు చెప్పే context వేరు. మనకు 80 టిఎంసిలలో సుమారు 45 టిఎంసిల వరకు ఆంధ్రాకు హక్కు ఉంది. ఆ హక్కును మాకు ఇవ్వమని అడుగుతున్నాం. మీరు context different గా చెపుతున్నారు. మీరు కూడా రాయలసీమ ప్రాంతం వారే. నేను వేరుగా మాట్లాడడం లేదు. ఆ రకంగా వేరుగా మాట్లాడితే నేను ఏమీ చెప్పలేను.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి ః మీరు లిటిగేషన్లు పెట్టుకోవద్దు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః అధ్యక్షా, ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రతి వారు మోకాలు అడ్డుకోవాలని అంటున్నారు. అంతర్ రాష్ట్ర వివాదాలు వచ్చేటట్లు, ఎవరో కర్ణాటక శాసనసభలోనో, లేకపోతే మరొకచోట మాట్లాడవలసిన వాదనలు మనం ఇక్కడ కూర్చుని మాట్లాడుకుంటే ఎలా? ఈ ప్రాజెక్టును ఎలా పూర్తిచేద్దాము, ఏ విధంగా కోర్టుకు వెడదాం, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులు ఏ విధంగా తెచ్చుకోవాలో వీటి గురించి ప్రతిపక్షసభ్యులు చర్చించి, తగిన సలహాలు, సూచనలు అందజేస్తే బావుంటుంది. అవి రావు అని ఇక్కడ కూర్చుని మాట్లాడితే ఎలా? We are prompting the people of Karnataka and Maharastra.

శ్రీ సి. రామచంద్రయ్య ః మీరు జీవోలో రాయలసీమకు నీళ్ళు ఇస్తామని చెప్పే ధైర్యమే లేదు. మీరు ఏం మాట్లాడుతున్నారు? జీ.వో. నెం.1లో ఈ నీళ్ళు రాయలసీమకు ఇస్తామని చెప్పారా? మేము ఆ మాటలు మాట్లాడితే, మీకు చెప్పడానికి ధైర్యం లేదు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః అధ్యక్షా, ఏది ఏమైనా మా రాయలసీమ ప్రాంతం చాలా దుర్భిక్షంలో ఉంది. ప్రజలు నీటికోసం అల్లాడిపోతున్నారు. ఈ సమయంలో అందరూ constructive statements తో రండి, ఇంకా ఏ రకంగా తీసుకు రావాలనే ఆలోచనతో రండి కానీ, పెద్ద పెద్ద చదువులు, అలాటెడ్ వాటర్, ఎస్యూర్డ్ వాటర్ ఇవన్నీ చెప్పొందండి. ప్రాజెక్టు పూర్తయితే నీళ్లు వచ్చేది మాకే. అక్కడ గేటు ఎత్తితే నీళ్ళు మాకు వస్తాయి. ఆ ప్రయత్నం జరుగుతూవుంటే, దయచేసి అడ్డుకోవద్దండీ. Don't go against the interest of our people. If possible please constructive suggestions.

SRI C. RAMACHANDRAIAH: Do you mean to say that as long as we allow you to go ahead with your agenda, it is constructive?

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: The Government is willing. The Government has got so much will.

శ్రీ సి. రామచంద్రయ్య ః మేము ఇచ్చే సజెషన్లు తీసుకోరు. మీరు జీ.వో.లో రాయలసీమను ఇన్క్లూడ్ చేయించండి.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: I just wanted to remember one thing....

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, రాయలసీమకు నీళ్ళు ఇస్తామని ఆ జీవోలో ఇన్‌క్లూడ్ చేయించండి.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, నాకు 17 సంవత్సరముల వయస్సు ఉన్నప్పుడు సెక్రటేరియట్ దగ్గర ఒక ధర్నా చేస్తుంటే, శ్రీ మైసూరా రెడ్డిగారు, శ్రీ ఎన్.టి.రామారావు గారు శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు, శ్రీ ప్రతాపరెడ్డి వీళ్ళందరూ అప్పుడు అడ్డుకున్నారు. తెలుగు గంగ విషయంలో మాకు ఎస్యూర్డ్ వాటర్ కావాలని అడిగాము.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు చెప్పినట్లు ఆకలి బ్రతుకుల గురించి పట్టలేదా?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, వైఎస్ఆర్ గారు ముఖ్యమంత్రిగా దాదాపు 6 సంవత్సరముల పాటు ప్రభుత్వంలో ఉన్నారు. మరి వారు ఎందుకు ప్రాజెక్టులను చేయలేదు. అంతకు ముందు 1989 నుంచి 1994 వరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా ! ఎందుకు ఎస్యూర్డ్ వాటర్ ఇవ్వడానికి జీవోలో అలాట్ చేయలేదు. You know the difficulties. You know the possibilities. we are working out on the possibilities. Please consider the interests of the people.

శ్రీ సి. రామచంద్రయ్య : డా. వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారి కన్నా ముందు శ్రీ ఎన్. చంద్ర బాబు నాయుడు గారు పరిపాలనలో ఉన్నారు. ఆయన ఎందుకు చేయలేదు? ఎందుకండీ అవన్నీ వద్దు. చరిత్రలు వద్దు. ఇంక ఆయన గతం, ఈయన గతం ఇవన్నీ ఎత్తుకుంటూ పోతే చాలా ఉంటాయి. ఇవన్నీ చెపుతూ ఉంటే, మనకు ఒక సెషన్ సరిపోదు.

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు : అధ్యక్షా, సభ్యులందరికీ వాస్తవాలు తెలుసు. శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న ఈ కార్యక్రమాల వలన రాయలసీమకు నీళ్ళు వస్తాయి, ఆ ప్రాంతం నీరు లేక కష్టాలలో ఉంది. ఇవన్నీ అందరికీ తెలిసిన విషయమే. ఇటువంటి సమ యంలో ఎస్యూర్డ్ వాటరా, ఆ నీరా, ఈ నీరా అనేది చర్చ కాకుండా, ప్రస్తుతం ఆ ప్రాజెక్టు పూర్తి అయ్యేవరకూ తాత్కాలికంగా ఈ నీటిని ఇస్తే, రాయలసీమకు త్రాగడానికి నీటితోపాటు, పంటలు పండటానికి అవకాశం ఉంటుందనే సదుద్దేశంతో శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ఇతర రాష్ట్రాలలో మాట్లాడినట్లుగా మన రాష్ట్రంలో మాట్లాడే బదులు ఆయన చాలా అనుభవం ఉన్న వ్యక్తిగా ఈ ప్రాజెక్టుకు సహకరించవలసిందిగా మనవిచేస్తున్నాను. ఇందులో చాలా సమస్యలు ఉంటాయి, నేను కాదనడం లేదు. సభ్యులు శ్రీ సి. రామచంద్రయ్యగారు చాలా అనుభవం ఉన్న వ్యక్తి. ఆయనకు అన్నీ తెలుసు. ఈ సమస్యలను ఎలా పరిష్కారం చేయాలో ఆలోచించాలి తప్పించి, ఈ రోజు ప్రాజెక్టు రావడానికి వీలు లేదు అంటే ఎలా?

శ్రీ సి. రామచంద్రయ్య : అది వినే అవకాశం మీరు ఇవ్వడం లేదు.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు : శాసనసభలో కూడా శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు అదే మాట్లాడుతున్నారు. నీరు కావాలా, వద్దా అనే విషయం చెప్పమంటే చెప్పడం లేదు.

మ. 12.30

శాసన సభలో వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ, పట్టిసీమ ప్రాజెక్టుని పూర్తి చేయడానికి నీళ్లేదని అంటున్నారు. వాటర్ కావాలా, వద్దా అనంటే అది చెప్పరు. వేరే కారణాలు చూపిస్తుంటారు. 4 ఏళ్ల పాటు ఈ నీళ్లని వాడుకోవాలి. అధ్యక్షా, ఇక్కడ మనం ఏ వాటర్‌ని వాడుకుంటున్నాము? సముద్రంలోకి వృథాగా వెళ్లే నీళ్లని మనం వాడుకుంటున్నాము. ఆ నీళ్లని తాత్కాలికంగా వాడుకోవడానికి ప్రభుత్వం చేసే మంచి ప్రయత్నానికి మీరు కూడా సలహాలిచ్చి, సహకారమందించాలే తప్ప, ఇటువంటి చర్చ మంచిది కాదని నా తాలూకు సూచన. కావాలంటే, ఇరిగేషన్‌కు సంబంధించిన చర్చ జరుగుతుంది. ఆ చర్చలో మీరు మాట్లాడండి, మీ అభిప్రాయాల్ని మేము నోట్ చేసుకుంటాము. ఎట్లాగూ రేపు రిప్లై ఇస్తాము. మా రిప్లైలో ప్రభుత్వం తాలూకు విధానాలు గానీ, రాబోయే రోజుల్లో మేం చేయబోయే కార్యక్రమాలేమిటో చెబుతాం. మీరడిగే ప్రశ్నలకు రిప్లై ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాము. దయచేసి, ఇటువంటి కాంట్రవర్సీ డిస్కషన్ వద్దని తమ ద్వారా సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మ.03.00 గంటలకు ఫైనాన్స్ మినిస్టర్ గారి రిప్లై ఉంటుందండీ.

శ్రీ ఎం. సుధాకర్ బాబు: అధ్యక్షా, నేను నోరు విప్పిందే ఆలస్యం. ఉలిక్కిపడి దీని మీద ఇంత చర్చ చేశారు. నేను అడిగింది ఒక్కటే – ఈ భారతదేశంలో మొట్టమొదటి ప్రాజెక్టు ఇదని చెప్పాను. అవునా, కాదా అన్నది వారు చెప్పాలి గానీ, ఇలా మధ్య మధ్యలో అడ్డు తగలడం సబబు కాదు. రూ.1350 కోట్ల ప్రాజెక్టు...

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: ఇలాంటి ప్రాజెక్టును భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా తీసుకువస్తున్నందుకు మీరంతా గర్వంగా ఫీలవ్వాలి. అధ్యక్షా, ప్రాజెక్టు అవసరం తీరిన తరువాత, అక్కడున్న మోటార్లన్నీ కూడా ఈ మూడు, నాలుగు సంవత్సరాలు వాడిన తరువాత రీయూజ్ అయ్యే విధంగా వాటిని వినియోగించడం జరుగుతుంది. అవి కూడా మళ్లీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల కొరకు రాయలసీమ ప్రాంతానికే ఉపయోగిస్తాము. ఇంకా ఎక్కడైనా మెట్ట ప్రాంతాలుంటే, ఈ మోటార్లని తీసుకువెళ్లి మళ్లీ వాడుకునేందుకు అవకాశముంటుంది అధ్యక్షా.

శ్రీ ఎం.సుధాకర్ బాబు: మాకు మైకు కట్ చేసి, వాళ్లకివ్వడమేమిటి సార్?

శ్రీ సి.రామచంద్రయ్య: సార్, ఈ విధంగా మాట్లాడితే చెప్పేందుకు చాలా సబ్జెక్టు, పాయింట్స్ మా దగ్గర కూడా ఉన్నాయి. మమ్మల్ని ఎక్కువ ప్రొవోకేట్ చేస్తే, ఇంకా ఎక్కువ మాట్లాడాల్సి వుంటుంది. దయచేసి నేను చెప్పేదేమంటే – మాకు కొన్ని అనుమానాలున్నాయి, మేం చెబుతున్నాము. మీరు క్లారిఫై చేసుకుని, ప్రాపర్ పాత్‌లో పోతారా, లేకపోతే ప్రజలకు దూరమౌతారా, మీ ఇష్టం. ఆ డిస్క్రిషన్ మీకే వదిలేస్తున్నాము.

శ్రీ ఎం.సుధాకర్ బాబు: మేము దగాపడ్డ వాళ్లం సార్. మేము ఇవన్నీ ఎందుకు మాట్లాడుతున్నామంటే– బచావత్ అవార్డు ప్రకారం రాయలసీమ వాసులు వాడుకున్న తరువాతనే, కృష్ణా నీటిని వాడుకుంటామని చెప్పిన పెద్దమనుషులు మమ్మల్ని తుంగలో తొక్కి, నీళ్లని

వాడుకున్నారు. కాబట్టి, వాళ్లకి చెబుతున్నాము. మా పేరుతో పట్టిసీమ అని అంటున్నారు. జీఓలో ఎక్కడా రాయలసీమ పేరు లేదు. పోలవరం ప్రాజెక్టులో 45 టీఎంసీల్లో, 5 టిఎంసీలు తెలంగాణాకు పోతే, 40 టిఎంసీలు రాయలసీమకు కేటాయించేలా రాయండంటే దానికీ మంత్రి గారు ఒప్పుకోవడం లేదు. ఎన్నిరకాలుగా అన్యాయం చేస్తున్నారు! ఇంత వరకూ అన్యాయం జరిగింది, ఇంకా మీరు కూడా అన్యాయం చేస్తున్నారని చెబుతున్నాను. దయచేసి, మీరు కూడా అన్యాయం చేయవద్దు. మీకు (శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి) రాయలసీమంటే ప్రాణం. రాయలసీమంటే ప్రాణం కాబట్టే, 2 టిఎంసీలు పులివెందులకిచ్చారు. అటువంటి వాళ్లు 40 టిఎంసీలు రాయలసీమకివ్వాలని పోరాడాలి మీరు.

శ్రీ సి. రామచంద్రయ్య గారు ఒకటేసారి చెప్పేశారు. మీ కాళ్లకు మొక్కుతామని అన్నారు. మేమైతే హారతులే పడతామని అన్నాము. కానీ, ఈ రోజు రూ.250 కోట్లు కేటాయించి, సంవత్సరంలో పూర్తి చేస్తామంటే, మా చెవుల్లో ఏమన్నా పూలు ఉన్నాయా? రూ.1350 కోట్లతో సంవత్సరంలోపు పట్టిసీమ ప్రాజెక్టుని పూర్తి చేస్తే, 16.9 శాతం బోనస్‌ని ప్రకటించిన ఈ ప్రభుత్వం రూ.250 కోట్లిస్తే పూర్తవుతుందా? ఎవరి జేబులు నింపుకోవడానికి ఈ ప్రాజెక్టు. మొత్తం మీద రూ.1350 కోట్లిచ్చి ఈ ప్రాజెక్టు పూర్తి చేసుంటే, మేం నమ్మేవాళ్లం. కానీ, ఇక్కడేదో మతలబుంది. ఎవరి జేబులో నింపడం కోసం ఈ ప్రాజెక్టులు కడుతున్నారనిపిస్తోంది. రాయలసీమ పేరు చెప్పి, రాయలసీమ వాళ్లకి నీళ్లిస్తారా చెప్పండి? ఆ విధంగా గతంలో కూడా జరగక మేం మాట్లాడుతుంటే, రాయలసీమకు అన్యాయం చేస్తున్నారంటే...

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, ఈ సభలో మీరున్నారు, మేమందరం రాయలసీమ వాసులమున్నాము. రాయలసీమ అని చెబుతున్నప్పుడే మేం మాట్లాడుతున్నాము. మనందరి సమక్షంలోనే ముఖ్యమంత్రి గారు గంటా నలభై ఐదు నిమిషాలు మాట్లాడుతూ, స్పష్టంగా చెప్పారు. ఏవైతే నీళ్లు మనం పట్టిసీమ ద్వారా తెస్తున్నామో, ఆదా అయిన నీటినంతా మనం రాయలసీమకు ఇస్తున్నామని చెప్పారు. Kindly go through the records. అలాంటిది ఈ రకంగా మాట్లాడితే మనం ఏం చెప్పాలి.

శ్రీ సి. రామచంద్రయ్య: అయ్యా, ప్రధానమంత్రి అనౌన్స్ చేసిన దానికే దిక్కు లేదు. ప్రైమినిస్టరు గారే చట్టంలో పెట్టలేదని చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారు చెబితే, మేం చెప్పలేదని ప్రధానమంత్రి గారే అవాయిడ్ చేస్తున్నారు. అందువల్ల, గవర్నమెంట్‌ని ఆర్డర్ ఇష్యూ చేయండని అడుగుతున్నాను. దాని కొరకు మీరు ఫైట్ చేయండి. నీళ్లు మేము రాయలసీమకు ఇస్తామని చెప్పి, ఒక ఆర్డరిచ్చి దాన్ని మా ముఖాన పడేయండి చాలు.

శ్రీ ఎం.సుధాకర్ బాబు: అధ్యక్షా, మేం బాధలో ఉన్నాం కాబట్టి, మా బాధలు ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఇదే మాకున్న అవకాశం. తాతలు, తండ్రులు, కొడుకులు అందరూ మోసం చేస్తే మేం భరించాలా? ఇప్పటికైనా మా బాధలు అర్థం చేసుకుని, మాకు పోలవరం ప్రాజెక్టులో నీళ్లిస్తే, మేం బాగుపడతామని చెబుతున్నాను తప్ప, వేరే ఉద్దేశంతో మాత్రం కాదు. ఈ రోజు అన్ని రకాలుగా వాటర్ విషయంలో అన్యాయం జరిగింది.

ముఖ్యమంత్రి గారు కర్నూలుకు వచ్చినప్పుడు, ఐఐటీ, త్రిబుల్ ఐటీ, ఎయిమ్స్ వంటివి కర్నూలుకిస్తామని అనౌన్స్ చేశారు. ఈ రోజు ఎయిర్‌పోర్టు పెడతామంటున్నారు గానీ, ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఈ విధంగా ముందుకు తీసుకువెళుతున్నారు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడు మాట్లాడినా నేనే ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాను. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాను, అది చేశా, ఇది చేశానని చెబుతున్నారు. ఈ రోజు మీరు అవునన్నా, కాదన్నా భారతదేశంలో స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారు ఒక్కరే ఐటీని అభివృద్ధి చేశారు. ఆ విషయాన్ని నేను చెప్పడంలేదు. బిజెపికి సంబంధించిన, కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ ప్రమోద్ మహాజన్ గారిని చెన్నైలో విలేకరులు ప్రశ్నించినప్పుడు, ఆయనే స్వయంగా చెప్పారు. ఈ భారతదేశంలో ఐటీ రంగానికి గాడ్ ఫాదర్ కేవలం రాజీవ్ గాంధీ గారేనని వారు చెప్పడం జరిగింది.

ఈ రోజున అన్ని సంస్థలను హైదరాబాదులో పెట్టి, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, కర్నూలుల్లో పెట్టకపోవడం వల్ల మనం దెబ్బతిన్నాము. ఇప్పటికైనా అన్నింటినీ ఒకేచోట పెట్టకుండా రాయలసీమలో కొన్ని, ఉత్తరాంధ్రలో, కోస్తాలో కొన్ని పెట్టి ఐటీ రంగాన్ని అభివృద్ధి పరిస్తే, మన ప్రాంతాలు బాగుపడతాయి, ఉద్యోగాల కోసం మన పిల్లలు వేరే చోటకి వెళ్లకుండా ఇక్కడే ఉండిపోతారు.

ఇక రాజధాని విషయానికి వస్తే, మన దేశంలో ప్రధాని మోడీ గారేమో Made in India అని అంటున్నారు. మనమేమో Made in Japan, Made in Singapore అని అంటున్నాము. మన విజయవాడకు చెందిన ఆర్కిటెక్చర్ చదివే పిల్లలు, 260 ఎకరాల్లో రాజధాని నిర్మాణానికి సంబంధించిన వీడియోలు, బ్లూప్రింట్ తయారు చేసి పంపించారు. విశాఖపట్నంలోని ఆర్కిటెక్చర్ పిల్లలు 300 ఎకరాల్లో రాజధాని బ్లూప్రింట్ తయారు చేసిచ్చారు. నేననేదేమంటే – రాజధాని అనేది 300 ఎకరాలా, 30,000 ఎకరాలా, 1,00,000 ఎకరాలా ఎంతైనా ఉండొచ్చు. కానీ, మేధావులైన పిల్లలు మన ఆంధ్రప్రదేశ్‌లో, మన దేశంలోనే ఉన్నారు. అటువంటి వాళ్లను కాదని, ఎవరో జపాన్, సింగపూర్ వాళ్లకు కాంట్రాక్టులిస్తున్నారు. వాళ్లే మేధావులు అంటున్నారు. వాళ్లు విదేశాల నుండి ఒక్కరొస్తే, వాళ్ల క్రింద మన యువ ఇంజనీర్లు వంద మంది పని చేయాలి. ఇదా మన యువతని మేల్కొలపడం, యువతలోని నైపుణ్యాన్ని బయటకు తీయడం. మన నైపుణ్యాన్ని విదేశాలకు ఇంకా తాకట్టుపెడతారా? మన యువతకున్న అపార అనుభవాన్ని, తెలివితేటల్ని బయటకు తీసి, వాళ్ల ద్వారా రాజధాని నిర్మాణం కానిస్తే, మేమంతా శ్లాఘిస్తాము. అప్పుడు రాజధానిని మీరు ఎక్కడన్నా కట్టుకోండి, ఏ భూములున్నా తీసుకోండి. మాకు అనవసరం. కానీ, మన యువతరాన్ని అణగద్రొక్కుతున్నారన్నదే మా బాధ. ఈ రోజున ఆ విధంగా కాకుండా రాజధాని విషయంలో మన యువతరానికి అవకాశమిచ్చుంటే చాలా బాగుండేది. ఈ రోజు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ విషయానికివస్తే, మా ప్రభుత్వమున్నప్పుడే చెప్పాను. ప్రతిఒక్కరూ ఎస్సీ, ఎస్టీలపైన అతి ప్రేమ చూపించారు. అసలు ఎస్సీ, ఎస్టీలు బాగుపడకపోతే, మా జీవితాలే బాగుపడవేమోనన్నంత ప్రేమ చూపిస్తారు కానీ, ఆచరణలో ఎక్కడా ఆ ప్రేమ ఉండదు.

మ. 12.40

అందుకు నిదర్శనమే ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు. గత ముప్పై ఏళ్లగా ఏ ఎన్నికలు వచ్చినా ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు పూర్తి చేస్తామని అంటారు. ఒకసారి నా పక్కన బిసి కులానికి చెందిన ఇద్దరు సభ్యులు కూర్చుని ఉన్నారు. 6 ఉద్యోగాలు ఎస్సీలకు, మరో 4 ఉద్యోగాలు ఎస్టీలకు అని

టివిలో ఒక ప్రకటన వస్తున్నది. అప్పుడు వారు అన్నీ ఈ నా కొడుకులకేనా మాకేమీ లేవా అని అన్నారు. ఈ విధంగా ఈ ప్రభుత్వాలు మమ్మల్ని మిగతా కులాలవారిచేత తిట్టిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాలన్నీ ఎస్సీ, ఎస్టీలకే వస్తాయి మిగతావారికేమీ ఉద్యోగాలు రావు అనేటటువంటి విషం నింపుతున్నారు ఈ బ్యూరోక్రాట్స్. మా వాళ్లల్లో చదువుకున్నవాళ్లు లేరా? డబల్ పి.జి.లు, ట్రిబుల్ పి.జి.లు చేసి గడ్డాలు పెంచుకుని ఉద్యోగాలు లేక రోడ్ల మీద ఉన్నారు. కానీ, బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయరు. ఎందుకంటే రాజకీయ పబ్బం గడవాలంటే బ్యాక్‌లాగ్ పోస్టులు ఉండాలి. నూటికి 80 ఉద్యోగాలు ఉన్నత కులాలవాళ్లు తీసుకున్నారు. వారు తీసుకోగా మిగిలిన మా 15 శాతం ఉద్యోగాలు భర్తీ చేయడానికి ఇన్ని తతంగాలు చేస్తున్నారు. ఈ 15 శాతం ఉద్యోగాలు అట్టేపెట్టి మిగతా కులాల వారికి మమ్మల్ని శత్రువులుగా చేస్తున్నారు. ఈ విధానం మంచిది కాదని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను చేస్తోందంటే చాలా ఆనందపడ్డాను. సంక్షేమ హాస్టళ్లు వద్దు. గురుకుల పాఠశాలలు చేస్తే నూరు శాతం ఫలితాలు వస్తాయి, పిల్లలకు మంచి జ్ఞానం వస్తుంది, వాళ్లు బాగా చదువుకుంటారు అని నాకు అవకాశం వచ్చినప్పుడు కూడా గత ప్రభుత్వాలకు నేను చెప్పేవాడిని. కానీ, మా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం వచ్చినవెంటనే అనౌన్స్ చేసిందని నేను చాలా ఆనందపడి మంత్రులకు అభినందనలు తెలియచేశాను. కానీ, ఈ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా దానికోసం పెట్టలేదు. గురుకుల పాఠశాలలకు రూ.129కోట్లు కావాలని కోరితే కూడా ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి పెట్టలేదు. దయచేసి అది మంచి పద్ధతి కాదు, గురుకుల పాఠశాలలుగా మార్చాలనేదానిని అమలు పరచాలని కోరుతున్నాను.

అధ్యక్షా, బ్యాంకు లోన్లు గురించి ఒక్క మాట చెబుతాను. మమ్మల్ని టాటా, బిర్లాలను చేస్తామని అంటారు, పరిశ్రమలు పెట్టుకుంటామంటే లోన్లు ఇస్తామంటారు. కానీ స్వయంగా మా అమ్మాయి లోన్ పెట్టుకోవడానికి బ్యాంకు వారిని లెటర్ కావాలని అడిగితే, వాళ్లు మీ ఐ.టి. రిటర్న్స్ ఇవ్వండి, ఆస్తులు ఏమున్నాయో చూపించండి అని అడిగారు కానీ, లెటర్ ఇవ్వలేదు. నాలాంటి ఎమ్ఎల్‌సి వెడితేనే బ్యాంకు మేనేజర్ లెటర్ ఇవ్వలేదు. అలాంటప్పుడు ఒక సాధారణ దళితుడు వెడితే బ్యాంకులో అడుగు పెట్టనిస్తారా? లెటర్ ఇస్తారా? కాబట్టి, బ్యాంకు వాళ్లు కాదు ప్రభుత్వమే లోన్లు ఇప్పించాలని అని నేను మొర పెట్టుకున్నా ప్రభుత్వాలు వినలేదు. కనీసం ఈ ప్రభుత్వమైనా బ్యాంకులకు లోన్లు అటాచ్ చేయవద్దు. వాళ్లు ఇవ్వరు. జరుగుతున్న మోసం ఏమిటంటే, బినామీలు తయారవుతారు. వాళ్లు దళితులను పట్టుకుని రూ.50వేలు లోను వస్తే, రూ.20 వేలు ఇస్తానని చెప్పి బ్యాంకు మేనేజరుకు, ఫీల్డ్ ఆఫీసరుకు ఇంత అని సొమ్ము ముట్టజెప్పి లోన్స్, సబ్సిడీలు తీసుకుంటారు. సబ్సిడీ రూ.50వేలు వస్తే రూ.20వేలు లబ్ధిదారునికి రూ.30వేలు బినామీలకు చెందుతుంది. ఇదీ జరుగుతున్న విధానం. దానివల్లే మా దళితులు నాశనం అవుతున్నారు. ఇప్పుడు లక్ష రూపాయల లోను వస్తున్నది, సంతోషం. ప్రభుత్వమే లోను ఇస్తే బాగుంటుంది. లక్షకు రూ.40వేలు మిగులుతుంది. అంతగా అయితే లబ్ధిదారుని నుండి అయిదువేలో, పది వేలో వసూలు చేయండి. కలెక్టర్ల ద్వారానే మా దళితులకు లోను ఇప్పించండి. వాళ్లు ఏదో చేసుకుని బాగుపడతారు. లేదా దళారుల చేతిలో పడి అసలైన వారికి లోను పోతున్నది. ప్రభుత్వమే లోన్లు ఇస్తే, మా దళితులు చిన్న చిన్న కుటీర పరిశ్రమలు పెట్టుకుని బాగుపడతారు. లేదంటే, బ్యాంకు మేనేజర్లు లోన్లు ఇవ్వరు. వేల కోట్లు గుంజుకునే కాంట్రాక్టర్లకు లోన్లు ఇస్తారు గానీ, అయిదువేలు ఇచ్చే దళితులకు లోన్లు రావు. చేనేత రంగాలు, చేతి వృత్తుల వారికి అన్ని రంగాల వారికి ముఖ్యమంత్రిగారు ఎన్నో చేశామని చెబుతున్నారు. కానీ, రోడ్డు పక్కన చెప్పులు

కుట్టుకునే నా జాతి గురించి ఒక్కళ్లు మాట్లాడడం లేదు సార్. ఏ ప్రభుత్వమైనా గానీ, రోడ్లపక్కన ఫుట్‌పాత్‌లపైన ఎండలో కూర్చుని పనిచేసుకునేవారికి ఒక్క రూపాయి లోన్ ఇవ్వలేకపోతున్నారు. దయచేసి వాళ్ల గురించి ప్రత్యేకంగా ఆలోచించమని కోరుతున్నాను. ఎస్సీలలో కూడా ప్రత్యేకంగా రోడ్లపైన చెప్పులు కుట్టుకునే వారికి ప్రత్యేకంగా లోను ఇచ్చి కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ సింగం బసవపున్నయ్య : నాకు కూడా మాట్లాడడానికి తరువాత రెండు నిముషాలు అవకాశం ఇవ్వండి సార్. టర్మ్ అయిపోయేవాళ్లం మాకు అవకాశం ఇస్తే, మా పేరు రికార్డుల్లో ఉండిపోతుంది.

మిస్టర్ ఛైర్మన్: తప్పకుండా ఇస్తాము. ఇప్పుడు నారాయణ రెడ్డి గారు మాట్లాడతారు. రామచంద్రయ్య గారు కూడా మాట్లాడాలి. తరువాత మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ వాకాటి నారాయణరెడ్డి : (స్థానిక సంస్థల నియోజక వర్గం – నెల్లూరు) అధ్యక్షా, రాష్ట్ర విభజన తరువాత ప్రవేశపెట్టిన రెండవ బడ్జెట్ మీద ప్రసంగించేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు, సభకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈనాడు రాష్ట్ర బడ్జెట్ రూ.1,13,049 కోట్లు రాష్ట్రానికి అందించి దానిని వివిధ రంగాలకు పొందుపరుస్తూ ప్రవేశపెట్టినందుకు మన రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రిగారిని అభినందిస్తున్నాను. ఎందుకంటే, ఎంత లోటు ఉన్నా, ఎన్ని ఇబ్బందులున్నా ప్రజల అవసరాల దృష్ట్యా ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ప్రస్తుత బడ్జెట్‌ని అందించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు కూడా తెలియచేస్తున్నాను. నా కంటే ముందు మాట్లాడిన సభ్యులు అందరూ చాలా ముందుచూపుతో నా కంటే అన్ని విషయాలు తెలిసినవారు అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారని నేను భావిస్తున్నాను. అందువల్ల కొన్ని విషయాలను క్లుప్తంగా సభ ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాను. గతంలో ఉండే వారంతా రాజకీయాలలోకి రావాలని, ప్రజలకు ఏదో చేయాలని, చట్ట సభలలో కొత్త చట్టాలు తీసుకురావలని, ప్రజలకు ఉపయోగపడాలని ఎంతో ఆలోచనతో, ఆవేదనతో ఈ సభలకు వచ్చే సాంప్రదాయం ఉండేది.

మ. 12.50

కానీ, ఈనాడు ఈ సభలో మనం మాట్లాడే భాష మరియు విషయాలను పరిశీలిస్తే, భావిభారత పౌరులందరూ రాజకీయాల్లోకి రావడానికి ఇబ్బందిపడతారనే విషయాన్ని సభ్యులందరికీ నేను తెలియజేస్తున్నాను. మన రాష్ట్రానికి రాజధాని కావాలి, విద్య, వైద్యం అన్ని విషయాల్లో మన రాష్ట్రం ముందుకు వెళ్లాలని సభ్యులంతా మాట్లాడారు. ఎందుకంటే, రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఈ సంస్థలన్నీ కొత్త రాజధానిలో మరియు జిల్లాల్లో స్థాపించడానికి మనకు కావలసినటువంటి నిధులు లేవనే విషయం అందరికీ తెలుసు కాబట్టి ప్రతివారు కొన్ని ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై నేను ఒక్కటే అడుగుతున్నాను. నేడు ప్రతిపక్షనాయకులు గానీ, పాలకపక్షం వారు మరియు ఇతరులు ఒకరి మీద ఒకరం మాట్లాడుకుంటున్నామే తప్ప మన ప్రజలకు ఏమి కావాలి, మన ప్రజలకు ఏమి చేయాలనే విషయం మీద అందరూ కలసి పోరాడవలసిన సమయం ఆసన్నమైంది. కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. గతంలో విభజన జరగడానికి ముందు మన సోదరులతో కలిసి రాష్ట్రవిభజన కాకూడదని మనమంతా పోరాడడం జరిగింది. కానీ, ఆనాడు కేంద్రంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, ప్రతిపక్షాలు ఇచ్చిన లేఖల వల్ల కానివ్వండి,

ఏదైనా సరే రాష్ట్ర విభజన జరిగిపోయింది. విభజన జరిగిన సమయంలో మనకు కావలసిన సదుపాయాల విషయంలో కానీ, మన రాష్ట్రానికి కావలసినటువంటి నిధుల విషయంలో కానీ, ఎవరూ కూడా సక్రమమైన మార్గంలో స్పందించలేదనే మాట వాస్తవం. ఈ విషయంలో నేను కూడా తప్పును ఒప్పుకోవలసిన పరిస్థితి ఉంది. ఎందుకంటే, నేను కూడా నవ్యాంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఒక శాసనపరిషత్ సభ్యుడిని కాబట్టి నేను కూడా ఈ తప్పును పూర్తిగా ఒప్పుకుంటున్నాను.

(గౌరవ ఉపాధ్యక్షులు అధ్యక్ష స్థానం వహించారు.)

కాంగ్రెస్‌పార్టీ అక్కడా అధికారంలో ఉంది, ఇక్కడా అధికారంలో ఉంది. ఇప్పుడు ఆలోచించిన దానిలో కనీసం 5 నిమిషాలు ఆలోచించినా సరే స్పెషల్ స్టేటస్ మరియు అన్నింటినీ బిల్లులో పొందుపరచి అందరికీ కూడా అధికారం చేతిలో ఉన్నప్పుడే అవసరమైన అన్ని విషయాలను క్రోడీకరించి, రాజధాని విషయంలోగానీ, స్పెషల్ స్టేటస్ విషయంలో గానీ, విద్యాసంస్థల విషయంలోగానీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల విషయంలోగానీ ఆరోజునే సంతకం పెట్టి ఉంటే బాగుండి ఉండేదేమో అనే విషయాన్ని ఈరోజు నేను తెలియజేస్తున్నాను. శ్రీ రామచంద్రయ్యగారు అడిగినపుడు ఆరోజున మనమంతా కలిసి ఈ ప్రస్తావన తీసుకువచ్చి ఉంటే అధికారం ఆరోజున శ్రీమతి సోనియాగాంధీగారి చేతిలో ఉంది, శ్రీ మన్మోహన్‌సింగ్ గారి చేతిలో ఉంది, ఒకరిని అడుక్కునేటటువంటి పరిస్థితి రాకుండా మన చేతులతో రాష్ట్ర విభజనలో మనకు ప్రాధాన్యత కల్పించుకోవడానికి ప్రయత్నం చేసి ఉంటే బాగుండేదేమోననే వాదన ఇప్పుడు తెలుస్తూ ఉంది. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుని ఎన్నికల సమయంలో మాకు బుద్ధిచెప్పడం జరిగింది.

ఇంకా ఎన్నికలకు నాలుగు సంవత్సరాల సమయం ఉంది. కాంగ్రెస్‌పార్టీ, సి.పి.ఐ. మరియు సి.పి.ఎం., వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం ప్రభుత్వం అన్ని పార్టీలు కలిసి మన ప్రజలకు మనం ఏమి చేయగలం, ఏదైనా చేస్తేనే వారి అవసరాలు తీరుతాయి, మన రైతులు, మహిళలు, విద్యార్థులందరికీ ప్రాధాన్యతనిచ్చే విధంగా మనమంతా కలిసి కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి ముందుకు వెళదామనే విషయాన్ని సవినయంగా తమరిద్వారా నేను సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేను రాయలసీమ ప్రాంతం వాసిని కాకపోయినా, నెల్లూరు వాళ్లం రాయలసీమకు వచ్చినపుడు రాయలసీమ వాసిగా చెప్పుకుంటాము, కోస్తా జిల్లాలకు వచ్చినపుడు కోస్తా ప్రాంత వాసి అని చెప్పుకుంటాము. సర్కారు వారికున్న ఆలోచన ఏమిటంటే, నెల్లూరు జిల్లావారు ఈ ప్రక్కకు వస్తారు, ఆ ప్రక్కకు వస్తారు. కాబట్టి దానిమీద రెండు విషయాలను మీకు తెలియజేస్తున్నాను. ఇంతకుముందు సభ్యులు శ్రీ సుధాకర్‌బాబు గారు చెప్పారు, మా ప్రతిపక్షనాయకులు చెప్పారు, ఉపాధ్యక్షులు కూడా చెప్పారు. నేను చెప్పేది ఏమిటంటే, నేడు ఒక ప్రయత్నం చేస్తూ ఉన్నాము. రాయలసీమలో పూర్తిగా గొంతెండిపోయింది. కనీసం త్రాగునీరు కూడా లేదు. బ్రతకడానికి చాలా కష్టంగా ఉంది. ఆ ప్రాంతం ప్రజలు ఏదో ఒక పనిచేసుకుని బ్రతుకుదామనే ఆలోచనతో బెంగుళూరుకు మరియు ఇతర ప్రదేశాలకు వలసలు వెళ్లిపోతున్నారు. గతంలో వేలకోట్ల రూపాయలతో జలయజ్ఞం చేయడం జరిగింది. అటువంటి సమయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ప్రయత్నం చేద్దామనే ఆలోచనతో రూ. 1350 కోట్లతో రాయలసీమ ప్రజల గొంతు తడుపుదామని ప్రయత్నం చేస్తూ ఉంటే, దానిపై ఎన్నో సందేహాలు వస్తూ ఉన్నాయి. నేడు నీళ్లు లేవు. నీటి కోసం కుండ తెచ్చుకున్నట్లు నేడు తెచ్చుకుంటూ ఉన్నాము. పట్టిసీమను 9 నెలల్లో

పూర్తిచేసి తీరుతామని మొన్ననే ముఖ్యమంత్రిగారు ఈ సభలో చెప్పడం జరిగింది. మనమంతా బ్రతికే ఉంటాము. ముఖ్యమంత్రిగారు ఆ ప్రాజెక్టు పూర్తిచేశారా, లేదా అని వచ్చే సభలో అడిగే అవకాశం మనందరికీ ఉంటుంది. వేచి చూడాలి కానీ, ఒక ప్రయత్నాన్ని తిప్పికొట్టాలనే ఆలోచన మనం పక్కన పెట్టాలనే విషయాన్ని తమరిద్వారా సభకు నేను తెలియజేస్తున్నాను.

పట్టిసీమ నీరు రావడం జరిగితే రాయలసీమ ప్రాంతంలోని బోర్లన్నింటికీ మళ్లీ నీరు వస్తుంది. వ్యవసాయ పంటలు పండుతాయి. కొన్ని వేలకోట్ల రూపాయలు వ్యవసాయం ద్వారా సంపాదించడానికి అవకాశముంటుందనే విషయాన్ని నేను తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య : (మైకు లేకుండా) ఆ నీళ్లన్నీ నెల్లూరుకు వస్తాయి.

శ్రీ వాకాటి నారాయణరెడ్డి : అధ్యక్షా, ఖచ్చితంగా వస్తాయి. నెల్లూరు వాస్తవ్యులకు ఉన్న ఆలోచన ఏమిటంటే, పైన పడిన వర్షం నీరంతా క్రిందకు పోకుండా నెల్లూరుకు దొర్లుతూ వస్తాయన్న విషయాన్ని సవినయంగా రామచంద్రయ్య గారికి తమరిద్వారా నేను తెలియజేస్తున్నాను. రామచంద్రయ్యగారికి అన్నీ తెలుసు. పెద్దాయన ఉన్నప్పుడు నేను ఆనాడు తెలుగుగంగ తెచ్చానని ఆయన చాలా గొప్పగా చెబుతూ ఉన్నారు. ఆ పెద్దాయన ఉన్నప్పుడు అది తెలుగుదేశం ప్రభుత్వమేనన్న విషయం కూడా ఒకసారి గుర్తుంచుకోవాలి.

శ్రీ సి.రామచంద్రయ్య : దానికి అర్థం వేరే వస్తుంది. తెచ్చినామని చెప్పలేదు, పోరాడినామని నేను చెప్పాను. నేనే కాదు, ఎస్.వి. రమణారెడ్డిగారు, పెద్దవాళ్లంతా ఆనాడు పోరాడారు. కాబట్టి ఆ విధంగా చెప్పాను కానీ మేము తెచ్చినామని చెప్పలేదు.

శ్రీ వాకాటి నారాయణరెడ్డి : అధ్యక్షా, నేను మాట్లాడినపుడు ఎక్కడైనా తప్పులు దొర్లినాసరే నన్ను క్షమించవలసిన బాధ్యత కూడా ఆయనపై ఉంది. నేను చెప్పేది ఏమంటే, మా పెద్దాయన ఉండగా మేము తెలుగుగంగ కాలువను తెచ్చామని ఆయన చెప్పారు. కానీ, ఆ తెచ్చినటువంటి ప్రభుత్వం ఏదయ్యా అంటే అది తెలుగుదేశం ప్రభుత్వం అనే విషయాన్ని కూడా మనం గుర్తుంచుకోవాలి. స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ గారు పేదప్రజలందరికీ కూడా పట్టాఇళ్లు ఇచ్చారు, 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టారు. అదే విధంగా, రూ. 2 లకే కిలోబియ్యం ఇచ్చి పేదవాడికి పస్తులు లేకుండా భోజన సదుపాయం కల్పించిన వ్యక్తి స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావు గారు.

శ్రీ సి.రామచంద్రయ్య : (మైకు లేకుండా) అధ్యక్షా, నేను అక్కడ నుంచి ఇక్కడకు వచ్చి ఆ ప్రభుత్వాన్ని పొగుడుతున్నాను. ఈయన ఇప్పుడొచ్చి పొగుడుతున్నాడు. అది మా ఇద్దరికి గల తేడా.

శ్రీ వాకాటి నారాయణరెడ్డి : అధ్యక్షా, ఇక్కడ ఒక విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. నేను ఇక్కడ పొగడ్తలు మాట్లాడడం లేదు. ఉన్న వాస్తవాలను తమరిద్వారా గౌరవసభ్యులకు, ప్రజలకు తెలియజేస్తున్నాను. రేపు నా తలమీద ఒక కుండ పెడతారని నేను వారిని పొగడడం లేదు. ఉన్న వాస్తవాలను వక్రీకరించకుండా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. పట్టిసీమ ప్రాజెక్టు పూర్తయితే ఆ

ప్రాజెక్టువల్ల ముఖ్యమంత్రిగారు రాయలసీమ ప్రాంత ప్రజలందరి దృష్టిలోనూ ఎంతో ఎత్తుకు ఎదిగి ఆయనను మరచిపోలేని పరిస్థితి వస్తుందని ఈనాడు ప్రతిపక్షాలు భయభ్రాంతులై ఏదో ఒక విధంగా ఆ ప్రాజెక్టు ముందుకు వెళ్లకుండా అడ్డుకోవాలనే ఆలోచనతో ఈనాడు మాట్లాడుతున్నారు కాబట్టి ఆ విషయంపై నేను స్పందిస్తూ ఉన్నాను.

నేడు మనకు చాలా ఇబ్బందులున్నాయి. ఎందుకంటే, ఆనాడు మన రాష్ట్ర రాజధాని పెద్దదనే భావనతో రాయలసీమ ప్రజలుగానీ, మా నెల్లూరు జిల్లా ప్రజలుగానీ, విశాఖపట్నం ప్రాంతంలో ఉన్న ప్రజలంతా ఈ ప్రాంతానికి వచ్చి కొత్త కొత్త కళాశాలలు, కొత్త కొత్త సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఇక్కడ నిర్మించారు.

మ. 1.00

అధ్యక్షా, ప్రస్తుతమున్న అపోలో హాస్పిటల్ ఎక్కడి నుండి వచ్చింది? చిత్తూరు జిల్లా నుండి వచ్చిన డా. ప్రతాప్ సి.రెడ్డి గారు కట్టించారు. అదే విధంగా, కేర్ హాస్పిటల్‌ను డా. సోమరాజు గారు కట్టించారు. ఇలాంటి హాస్పిటల్స్ అన్నీ కూడా ఈ ప్రాంతానికే అంకితమైపోయాయి. బొల్లినేని వాళ్లు కిమ్స్ హాస్పిటల్‌ను తీసుకువచ్చారు. మరి మా ప్రాంతంలో ఉన్నవాళ్లు ఈ రోజు ఏదైనా సూపర్ స్పెషాలిటీ కోర్సు చదివినప్పటకీ ఉద్యోగం చేయాలంటే వేరే రాష్ట్రానికి తరలి వెళ్లిపోవాల్సిన పరిస్థితి వచ్చింది. అందువల్ల అతి త్వరగా అక్కడ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ తీసుకురావాల్సిన అవసరం ఉంది.

బి.సి.ల సంక్షేమం కోసం రూ.3,231కోట్లను బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఇది బి.సి.లకు శుభశూచకమైన విషయం. అదే విధంగా ఎస్సీలకు రూ.5,878కోట్లు, ఎస్టీలకు రూ.1,904కోట్లు కేటాయించడం జరిగింది. వ్యవసాయరంగాన్ని తీసుకుంటే రూ.14,184కోట్లు కేటాయించి వ్యవసాయానికి పెద్దపీట వేయడం జరిగింది. సోలార్ ఎనర్జీ విషయంలో ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మనకున్న ఉద్యానవన పంటల విషయానికి వస్తే ఎక్కడైనా సరే దాదాపు 1500 నుండి 1800 అడుగుల లోతుకు వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సిన మెట్ట ప్రాంతాలలో బోర్లు వేస్తున్నాము. అక్కడ 0.5 హెచ్.పి. వరకూ మనం సోలార్ పంపు సెట్లకు సబ్సిడీలు ఇస్తున్నాము. కానీ అక్కడ నీళ్లు చాలా లోతులో ఉన్నాయి కాబట్టి దానిని 7.5 హెచ్.పి. వరకూ తీసుకురాగలిగితే రైతులకు చాలా ఉపయోగపడుతుంది. అదే కాకుండా 7.5 హెచ్.పి. కు ఇచ్చే ఉచిత కరెంటు కంటే కూడా ఈ సోలార్ వ్యవస్థను తీసుకువస్తే ప్రభుత్వానికి లాభదాయకంగా ఉంటుందనే విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. YSRCP, CPI, మేము ఉన్న కాంగ్రెస్ పార్టీ వాళ్లు రుణమాఫీ గురించి ఏవేవో మాట్లాడుతున్నారు.

శ్రీఎం. సుధాకర్ బాబుః అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీలో మిగిలిపోయిన వాళ్లు అని చెప్పమనండి.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి ః ఆనాడు నేను కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను కాబట్టే చేసిన తప్పుకు శిక్ష అనుభవించాను కాబట్టే ఇప్పుడు నేను నా గొంతెత్తి మరీ చెబుతున్నాను. ఆరోజున శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల మేనిఫెస్టోలో సాధ్యపడినా పడకపోయినా సరే

ఋణమాఫీ విషయంలో నా ప్రయత్నం నేను చేస్తానని పేద రైతాంగాన్ని ఆదుకుంటానని చెప్పారు. కానీ ఆరోజు ఉన్న వైఎస్ఆర్‌సిపీ వాళ్లు ఇది జరగనే జరగదని చెప్పారు. అసలు జరిగేందుకు అవకాశం లేదన్నారు. అదే విధంగా, మరి కాంగ్రెస్ వాళ్లు కూడా జరగదని చెప్పడం జరిగింది. కమ్యూనిస్టు పార్టీ వాళ్లు కూడా రైతులను ప్రలోభపెడుతున్నారని అన్నారు. అసలు జరగదని, చేయలేమని చేతులెత్తేసిన వాళ్లు ఏ విధంగా మాట్లాడుతారు? సాధ్యపడకపోయినా సరే చేయాలనే దృఢ సంకల్పంతో శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు ముందుకు వెళుతున్నారు. దానిలో భాగంగానే వందశాతం రైతాంగంలో దాదాపు 65 శాతం రుణమాఫీ చేసిన ఘనత శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారికి వచ్చింది. వీళ్ల బాధ ఏమిటంటే రాబోయే 5 సంవత్సరాలలో శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు పూర్తిగా ఋణమాఫీ చేస్తారు, రైతాంగం అంతా శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారి చెంత చేరుతుంది, వచ్చే ఎన్నికలలో తమను ఎవ్వరూ పట్టించుకోరనే భయంతో వక్రీకరించి ఏదేదో మాట్లాడుతున్నారు.

(ట్రెజరీ బెంచ్ నుండి హర్షధ్వానాలు)

ఒక అకౌంట్‌లో రూ.15 లు వచ్చింది, మరో అకౌంట్‌లో రూ.4 లు మాత్రమే వచ్చింది, రైతాంగాన్ని మోసం చేస్తున్నారని అంటున్నారు. ఇంత పెద్ద పాలనా యంత్రాంగంలో ఎక్కడైనా పొరపాట్లు జరగవా? మన క్రింద పనిచేసే యంత్రాంగం కంప్యూటర్‌లో 0 కొట్టబోయి 4 గాని లేదా 4 కొట్టబోయి 0 కొట్టడమో ఏదో జరిగినంత మాత్రాన పూర్తిగా అక్రమాలు జరిగిపోయాయని చిత్రీకరిస్తున్నారు. అలా జరిగింది కాబట్టే మనం జాగ్రత్తలు తీసుకుని సభ దృష్టికి, యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చైనా జాగ్రత్తగా ముందుకు తీసుకువెళ్లి రైతాంగానికి మంచి జరిగే విధంగా చూడాలని, అందరం కలిసి పనిచేద్దామని, కేంద్రం మీద ఒత్తిడి తీసుకువద్దామని నేను తమరిద్వారా తెలియజేస్తున్నాను.

పోలవరం ప్రాజెక్టుకు నీళ్లు తెచ్చుకునేందుకు, రాజధాని నిర్మాణానికి, విద్యాసంస్థలు నిర్మించుకునేందుకు నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి మన నవ్యాంధ్రను ముందుకు నడిపించాలని, సస్యశ్యామలంగా రైతులకు మంచినీళ్లు అందించేలా, ముఖ్యంగా రాయలసీమలో పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరుకుంటూ.......

శ్రీ సి. రామచంద్రయ్యః పట్టిసీమ ప్రాజెక్టు రాయలసీమ ప్రాజెక్టు కాదండీ.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి ః పట్టిసీమను రాయలసీమ ప్రాజెక్టు వరకూ పూర్తి చేయాలని దానిలో వచ్చేటటువంటి .........

MR. DEPUTY CHAIRMAN : It's okay, please continue.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి ః అధ్యక్షా, ఒక్క నిమిషం. గౌరవ రామచంద్రయ్య గారు రాయలసీమ వాస్తవ్యులు, మేము కొత్తగా వచ్చినవాళ్లం. మేము నెల్లూరు వాళ్లం. ఇరుప్రక్కలా వియ్యం అందుకుంటాము. ఈ విషయాలన్నీ కూడా శ్రీమతి పమిడి శమంతక మణి గారికి తెలుసు. ఇటువైపు వచ్చినా మావాళ్లే అంటాము, అటువైపు వెళ్లినా మా వాళ్లే అంటాము. అలా అంటున్నాము కాబట్టే బ్రతకగలుగుతున్నాము. పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేస్తే రాయలసీమకు

పూర్తిగా నీళ్లు వస్తాయనే విషయాన్ని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

శ్రీ సింగం బసవపున్నయ్య : అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి నమస్కారాలు తెలియజేస్తున్నాను. హౌస్‌లో సభ్యుడిగా ఉండి తరం ముగింపులో ఉన్న వ్యక్తిని నేను. ఒక్కసారి లేచి మాట్లాడితే అందరికి నచ్చినా నచ్చకపోయినా రికార్డులో నా పేరు ఉంటుందని నా ఆశ. అందుకని లేచి రెండు నిమిషాలు మాట్లాడాలనుకున్నాను. ఇక ఏదో చెప్పాలనే ప్రయత్నం నేను చేయను. బడ్జెట్‌లో అంకెలు, లక్షలు,కోట్లు అనే దాని గురించి నేను మాట్లాడను. బడ్జెట్ తయారయినప్పుడు బడ్జెట్‌లో కొన్ని అంశాలు ఉండి ఉంటే బాగుండేదని నాకు అనిపించింది. అసలు బడ్జెట్ తయారు చేయడానికి ముందు ప్రభుత్వం వారు మార్చిలో బడ్జెట్ కాబట్టి ఫిబ్రవరిలో జిల్లాల వారీగా జిల్లాపరిషత్తులను, పెద్దలను కూర్చోబెట్టి ఆ జిల్లాలలో ఉన్న డిమాండ్స్ ఏమిటి, దానికయ్యే అవసరాలేమిటని ముందుగానే రివ్యూ చేసుకుని, ఈ రివ్యూలన్నీ కలుపుకుని, బడ్జెట్‌ను తయారు చేసి ఉంటే బాగుండేదని నేను భావిస్తున్నాను. ఇక బడ్జెట్‌లో రకరకాల ప్రాజెక్టులు అన్నారు. ఏదేమైనా లెజిస్లేటర్స్ గురించి ప్రతేకంగా చెప్పలేదు. ఎందుకు లేదో నాకు అర్థం కావడం లేదు. లెజిస్లేటర్స్ పరిస్థితి దేవాలయాలలో పూజారుల లాగా ఉంది. దేవాలయానికి వెళ్లి మనం దండం పెట్టుకుంటే మనకు లక్షలు,కోట్లు వస్తాయని పూజారి దీవిస్తాడు. ఇంటికి వెళితే ఆయనకు అన్నం ఉండదు. మా పరిస్థితి కూడా అలాగే ఉంది. బడ్జెట్‌లో ప్రజాస్వామ్యం వర్థిల్లడానికి ముఖ్య కారకులు గుండెకాయ లాంటివారు లెజిస్లేటర్స్ కనుక లెజిస్లేచర్ మెంబర్స్‌గా ఉన్న వారికి సహకారం, గైడెన్స్, ప్రొటెక్షన్ ప్రతి బడ్జెట్‌లో కూడా ఏదో విధంగా సహాయం ఉంటే బాగుంటుందని నా ఉద్దేశం. డెమోక్రసీ బ్రతికి ఉండాలంటే జిల్లాపరిషత్తు కంటే దిగువ స్థాయి ఎంపీటీసిల దగ్గరి నుండి కూడా మీటింగు పెట్టి, వారికి గుర్తింపుని, ప్రాధాన్యతను ఇవ్వండి. వారిని గుర్తించామనే నమ్మకం ప్రజలకు వస్తే ఈ సిస్టమ్ మీద విశ్వాసం పెరిగి ప్రజాస్వామ్యం వర్థిల్లుతుంది. ఇక ఎం.ఎల్.ఏ, ఎం.ఎల్.సీలుగా ఉన్నవారికి రిటైర్ అయిన తరువాత బడ్జెట్‌లో ఏమీ లేదు. ఇక్కడేదో పెద్దగా కేకలు వేస్తాం తప్ప, ఇంటికి వెళితే ఏముంటుందో తెలియదు. ఎంత దర్జాగా రాజ్యాన్ని నడిపాము, ప్రజల కోసం ప్రాజెక్టులు కట్టించామని ఇక్కడ మైక్ ముందు చెప్పడం తప్ప, ఇంటికి వెళ్లాక మన సంగతి ఏమిటో మనకు తెలుసు. గౌరవంగా బ్రతకడానికి ప్రత్యేకంగా ప్రభుత్వం వాళ్లు రిటైర్ అయిన లెజిస్లేటర్స్‌కు కనీసం నెలకు రూ. 50వేలు పెన్షన్ ఇచ్చే విధంగా నేను కోరుతున్నాను. అది అవసరం. అది ఉన్నప్పుడే గౌరవం పెరుగుతుంది. అది లేనప్పుడు ఎందుకూ పనికిరాము.

మ. 1.10

ముఖ్యంగా ఈ ప్రభుత్వం పెన్షన్‌ని ముందుగా శాసనసభ్యులకి ఇస్తే, భారతదేశం మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఈ తెలుగుదేశం ప్రభుత్వాన్ని పొగుడుతారని గుర్తుచేస్తున్నాను. దానికి ధైర్యం చేయండి. మరోవిషయం నేను చెప్పదలచేదేమంటే, ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా రాజధాని కడుతున్నారు. అక్కడ ఒక కాలనీలాంటిది కట్టి, మళ్లీ ఎం.ఎల్.ఎలు, ఎం.ఎల్.సిలు కాని వాళ్లకు అక్కడ భారతమాతకు గుడికట్టించి, ఆమె చేతిలో భారత రాజ్యాంగాన్ని పెట్టండి, అందరం పొద్దున్నే లేచి ఆమెకు దండం పెట్టుకుంటాము. రాజ్యాంగం ఈ రోజు భారతదేశంలో సక్రమంగా జరుగుతుందంటే అది లెజిస్లేటర్స్ పుణ్యం. వాళ్లని గౌరవించాలి. దానికి ప్రత్యేకంగా పదవీవిరమణ పొందిన ఎం.ఎల్.ఎలు, ఎం.ఎల్.సిలు, ఎం.పిలకు ఒక కాలనీ ఏర్పాటు చేసి, వాళ్లను గౌరవిస్తే వాళ్లు

హాయిగా బ్రతుకుతారు. ఏదో చెప్పుకుంటూ కూర్చొని, పత్రికలు చదువుకుంటారు. వాళ్లు సుఖంగా బ్రతికితే, ఈ భారతదేశం మొత్తానికి శాసనసభ సభ్యుల మీద గౌరవం పెరుగుతుంది. దానికి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని నా కోరిక. ఇంకా చెప్పాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. ప్లీడరుగా ప్రాక్టీసు చేస్తేగాని, జడ్జిగారు ఎప్పుడూ కూర్చోమనేవాడు కాదు, ఇంకా చెప్పు అనేవాడు, నేను ముందే కూర్చునేవాడిని. ఏది ఏమైనా ప్రభుత్వం ఇకనైనా జాగ్రత్తపడి పదవీ విరమణ చెందిన వారికి పెన్షన్ పెంచి, వారు సుఖంగా జీవితం గడపడానికి అవకాశం కల్పించి, రాజ్యాంగం ప్రకారం ఎన్నికైన అందరికి సమాన హక్కులు, సమాన గౌరవం సంఘంలో ఉండేట్లు చూసి, దానిని ముందుకు తీసుకువెళితే ఈ ప్రభుత్వానికి రాజ్యాంగంలో మంచిపేరు వస్తుంది. రాజ్యాంగంలో ఇంత మంచివారు ఉన్నారా అనే ఆలోచన వస్తుంది. భారతదేశం మొత్తం మీద ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగం ప్రకారం లెజిస్లేటర్స్‌కి గౌరవం ఇచ్చి, చక్కనిపేరు తెచ్చుకోమని సలహాయిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

(సభ్యుల కరతాళధ్వనులు)

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్ : డా.ఎం. గేయానంద్ గారు మీరు ఐదు నిముషాలలో ముగించాలి. You speak about the points which were not touched by others.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, బడ్జెటు పైన మాట్లాడడానికి అవకాశమిచ్చిన మీకు మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలుపుతున్నాను. ఇప్పుడు రాయలసీమ గురించి చెప్పాలి, ఎందుకంటే చాలా మంది సభ్యులు ప్రస్తావన చేసి ఉంటారు. కానీ రాయలసీమకు సంబంధించిన మూడు జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వాడిగా ఆ మూడు జిల్లాలకు సంబంధించిన వారి ఆకాంక్షలు ఎలా ఉన్నాయి, వారు ప్రభుత్వం నుంచి ఏమి ఆశిస్తున్నారు, ప్రభుత్వం కూడా ఏమి చేయవచ్చు? అనే దానిపైన కొన్ని మాటలైనా మాట్లాడే అవసరం ఉంది. బడ్జెటులో చాలా గ్రాండ్ స్కీములు, గ్రాండ్ visions ఉన్నాయి. నిజంగా ప్రభుత్వం వారనుకున్న డెవలప్‌మెంట్ మోడలే అమలులోకి వచ్చి, ఫలితాలు సాధిస్తే అది కొంత మంది ప్రజలకైనా ఉపయోగపడే అవకాశం ఉంది. కానీదానిని ఎలా చేస్తారు? ఇప్పుడు రాయలసీమకి సంబంధించి ఉన్న ముఖ్యమైన అంశం సభ్యులందరికి కూడా తెలుసు. ఎందుకంటే వారు కూడా రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చారు. మా రాయలసీమ వర్షాభావ ప్రాంతం, చాలా ప్రాంతాల్లో మెట్ట వ్యవసాయమే ఉంది. మెట్ట వ్యవసాయం గురించి కానీ, మెట్ట ప్రాం తాల గురించి కానీ బడ్జెటులో ప్రభుత్వం వారు ఏమీ చెప్పలేదు. అలా ఎందుకని చెప్పలేదు. వర్షం రాకపోతే చేసే వ్యవసాయం ఎలా ఉండాలి, దానికి ప్రభుత్వం చేసే సపోర్టు ఏమిటి అనే పబ్లిక్ పాలసీలు ఏమైనా ప్రభుత్వం ముందు ఉన్నాయా? ఒక పబ్లిక్ పాలసీ లేకుండా, మీరు whims and fancies తో బడ్జెటు కేటాయింపులో, పాలసీలో లేదా విధానాలో ప్రకటిస్తే ఎలా అది మాప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుందని నేను ప్రశ్నించదలచుకున్నాను. చాలా చెప్పారు. Vision 2029 అన్నారు. 2050 కల్లా నెం.1 రాష్ట్రం అవుతుందన్నారు. 2029 కల్లా మూడు రాష్ట్రాల్లో ఒకటవుతుందన్నారు. వ్యవసాయంలో ప్రపంచానికే కాపిటల్ అవుతుందని మీరు చెప్పారు. కానీ దీనిని మీరు ఎలా సాధిస్తారు. దీనిలో చాల డెఫిసిట్ ఉందని,రెవెన్యూ లోటు,ఆర్థిక లోటు ఉందని చెప్పారు. ఇంతలోటు బడ్జెటు ఉంటే మీరు ఎలా దీన్ని సాధిస్తారనేది ముఖ్యమైన ప్రశ్న. నేను ఎందుకు ఈ ప్రశ్నని ఇంతగా నొక్కి చెబుతున్నానంటే మీరు రెండు మార్గాలు ఎంచుకున్నారు.

ఒకటి పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ (పిపిపి). ఏ అభివృద్ధి కార్యక్రమమైనా సరే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ ద్వారా మేము చేస్తాము. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆసుపత్రులు, స్కూల్స్, నీళ్లు, ప్రాజెక్టులు, రాజధాని ఇవన్నీ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్. అంటే దీనిని మీరు ఒక సాధనంగా ఎంచుకున్నారు.

రెండవది కేంద్రప్రభుత్వం ఇచ్చే డబ్బుమీద ఆధారపడి మేము ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. కేంద్రప్రభుత్వం ఏమి చేస్తుందో మనకు తెలుసు. నిజానికి కేంద్రప్రభుత్వంతో ఈరోజు పోరాడకుండా మన రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యంకాదు. It is as simple as that మీరు వాళ్లకు నచ్చజెప్పడమో, లేకపోతే కలిసిమాట్లాడడమో సాధ్యం కాదు. We got a Legitimate demand మనది ఒక రాజ్యాంగబద్ధమైన డిమాండు. ఆ డిమాండును సాధించడానికి మీరెందుకు వెనుకంజవేస్తున్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్‌తో ప్రపంచం యొక్క ఎక్స్‌పీరియన్స్ ఏమిటంటే they are failures ఫెయిల్యూర్స్ అనే విషయం ప్రపంచంలోనే కాదు, కేంద్రప్రభుత్వం కూడా గుర్తించింది. ప్రధానంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని తీసుకువస్తున్నాము. కేంద్రం ప్రభుత్వం మొన్న ప్రవేశ పెట్టిన బడ్జెటులో ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ గురించి పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఫెయిల్యూర్, కాబట్టి ఇకముందు ప్రైవేట్ సంస్థలను ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పెట్టమని చెప్పకుండా, వాళ్లకు రిస్క్ వస్తుంది దానిలో కేంద్రప్రభుత్వమే దానిలో నిధులు పెడతామని చెప్పింది. అంటే ప్రైవేటు భాగస్వామ్యం లేకుండా కేంద్రప్రభుత్వమే నిధులు పెడతామని చెప్పింది. ఎందుకంటే ప్రైవేటు వాళ్లకి దానిలోరిస్క్ ఉంది, వాళ్లు దానిని మధ్యలో వదిలేసి వెళ్లిపోతున్నారు, ప్రాజెక్టులు చాలా incomplete గా ఉంటున్నాయి.దానివల్ల చాలా నష్టం జరుగుతుందని వాళ్లనుకుంటున్నారు. కాబట్టి అలాంటి పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్స్‌తో మనరాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం సాధ్యమా? ఇది ఒకటి. అసలు అభివృద్ధి అంటే ఏమిటి? మొత్తం బడ్జెటు అంతా అభివృద్ధికి సంబంధించిన సమస్యే కదా ? The question of development. అభివృద్ధి అంటే ఒక ఫిజికల్ డెవలప్‌మెంటా, హ్యూమన్ డెవలప్ మెంటా? ఇది ప్రశ్న ఈ మధ్యనే జాన్‌డ్రేస్ అని ఒకపెద్ద ఎకానమిస్ట్, ఆయన అమర్త్యసేన్‌తో కలిసి రాసిన పుస్తకాలన్నింటిలో ఆయన కో–ఆథర్ గా ఉన్నాడు. ఆయన కేంద్రప్రభుత్వ బడ్జెటు మీద కామెంటు చేస్తూ ఈరోజు ప్రభుత్వాలన్నీ కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద డబ్బులు పెట్టాలని చూస్తున్నాయి అని అన్నారు.

మ. 1.20

దీని వల్ల జరిగే నష్టం ఏమంటే ఇన్‌ఫ్రాక్చర్ అవసరం. దాన్ని ఎట్ల తీసుకురావాలనేది చేయవచ్చు. దీని వల్ల నష్టం ఏమంటే హ్యూమన్ డెవలప్‌మెంట్ మీద పెట్టవలసిన డబ్బు చాలా పెద్ద ఎత్తున బడ్జెట్‌లో తగ్గిపోతుంది అని జాన్‌డ్రెస్ చెప్పారు. చాలా పెద్ద ఎకానమిస్ట్. ఆయన ఏమన్నాడంటే హ్యూమన్ డెవలప్‌మెంట్ అంటే ఏమిటంటే విద్య, వైద్యం ఉపాధి. మన రాష్ట్రంలో ఎవరికైనా సరే పేద వారు అయిన డబ్బు ఉన్న వారు అయిన వారు ఏ కులం, మతం, ప్రాంతం వారు అయిన వారికి జబ్బు చేస్తే ఎటువంటి భేదం లేకుండా ఎటువంటి ఎకనామికల్ క్రిట్ లేకుండా వాళ్లు ఒక ఆసుపత్రికి వెళ్లి ఒక క్వాలిటీ హెల్త్‌కేర్ వారు అందుకోగలిగితే అంతకంటే డెవలప్‌మెంట్ ఏముంది. అంతకంటే మీరు ఏమి చేస్తారు. ఈ విషయం బడ్జెట్‌లో కనిపించడం లేదు. ఎవరైనా సరే నేను చదువుకుంటానంటే, మా అమ్మాయి, అబ్బాయి చదువుకుంటారు అని ఒక కుటుంబంలో ఆకాంక్ష ఉంటే చదువుకోడానికి ఒక నాణ్యమైన విద్య అందించే ఒక సంస్థ ఎవరికైనా సరే డబ్బు ఉన్నవారు అయిన సరే ఒక కామన్ ఇనిస్టుట్యూషన్ అవసరం ఉందా, లేదా సార్. ఒక డబ్బులేని వాడు చదువు కొనుక్కోలేడు కాబట్టి వారు disadvantage లో పడేట్టుగా మన

education system ఉంటే అది ఎట్లా అభివృద్ధి చెందుతుంది. కాబట్టి విద్య,వైద్యం అందించడం అనేది ప్రభుత్వం యొక్క ప్రాథమిక బాధ్యతగా ఉండాలి. మిగతా ఏవైనా చేయండి ఉద్యోగాలు ఇవ్వండి, ఇవ్వకపోండీ, కానీ విద్య ,వైద్యం ఒక మనిషికి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు ఈ రెండు మాత్రమే కదా. వాళ్ల శరీరం బాగుండి బాగా తెలివిగా ఉండి చదువుకుంటే అవకాశాలను వాళ్లే అందుకొని పోతారు. కాబట్టి ఆ విద్య, వైద్యాలకు ఇవ్వవలసిన ప్రాధాన్యాలు ఈ బడ్జెట్‌లో ఇస్తున్నారంటే లేదు అని చెప్పాలి సార్. నేను కొంచెం దీనిగురించి చెప్పి ముగిస్తాను. ఎంత బడ్జెట్ ఉండాలనే దానికి చాలా స్టడీస్ జరిగాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏమి చెప్పిందంటే ఏ దేశంలో అయినా ఆ దేశ ప్రజలకు ఆరోగ్యం అందాలంటే ఏ బడ్జెట్ లో అయిన కూడా 5శాతం జి.డి.పి. ప్రభుత్వాలు ఆరోగ్యం కోసం ఖర్చుపెట్టాలని చెప్పింది. ఇది ఆమోదించారు. మనము ఎంత ఖర్చుపెడుతున్నాము సార్, మనము సెంట్రల్ గవర్నమెంటులోకానీ, స్టేట్ గవర్నమెంట్‌లోకానీ ఒక శాతం మాత్రమే ఖర్చుపెడుతున్నాము. జి.డి.పిలో ఒక శాతం అటుఇటుగా 1.25శాతం అలా ఉంటుంది సెంట్రల్ గవర్నమెంటులోకానీ, స్టేట్ గవర్నమెంట్‌లోకానీ ఇంత మొత్తాన్ని మాత్రమే ఖర్చుపెడుతుంది. కానీ ఎంత ఖర్చు పెడుతున్నారు 5 శాతం ఖర్చు పెడుతున్నారు. కానీ పబ్లిక్ చేసే expenditure, గవర్నమెంటు చేసే expenditure 5శాతం ఉండాలనీ చెబుతున్నాను. బడ్జెట్‌లో ఇంత ఉండాలనీ చెప్పారా? బడ్జెట్‌లో ఇంతకుముందు బి.జె.పి ప్రభుత్వం ఉన్నప్పుడే హెల్త్‌కు సంబంధించి 2001-2002 సంవత్సరంలో ఒక పాలసీ డాక్యుమెంట్ వాళ్లు రిలీజ్ చేసారు. 8శాతం బడ్జెట్ ఎందుకు కేటాయించారని చెప్పారు. అంటే ఎంత వస్తుంది. కనీసం 8, 9 కోట్ల రూపాయలు హెల్త్ కోసం ఖర్చుపెట్టాలి. కానీ మనము ఖర్చు పెడుతున్నది 5కోట్ల రూపాయలు. 8 శాతం అంటే తక్కువ. సాధారణంగా 5శాతం జి.డి.పి అయితే మీరు 15 కోట్లు రూపాయలు ఆరోగ్యం కోసం ఖర్చు పెట్టాలి. కానీ ఈ రోజు 8 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టవలసి వచ్చినప్పుడు మీరు ఖర్చుపెడుతుంది రు.5వేల కోట్ల రూపాయలు మాత్రమే. అంటే దీనివల్ల ఏమవుతుందంటే మీరు ఎప్పుడైతే ఖర్చుపెట్టవలసినవి ఖర్చుపెట్టరో దాని ప్రభావం ప్రధానంగా పడేది ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లేవాళ్ల మీద పడుతుంది. నేను మొన్న కాకినాడకు వెళ్లాను. అక్కడ ప్రభుత్వ ఆసుపత్రి జనంతో కిక్కిరిసిపోతున్నది. క్యూలో చాలా మంది వేచి ఉంటున్నారు. అన్నీ రోగాలు ఉన్న వారు ఒకే వరుసలోనే నిలబడి ఉన్నారు. మేము రోగుల comfort levels పెంచుతాము అని బడ్జెట్‌లో ఉంది. ఆరోగ్యం బాగాలేని వాళ్లు ఆసుపత్రిలో క్యూలో నిలబడి ఉంటే అది కంఫర్ట్ లెవలా? మరి ఏమి చేయమంటారు? కనీసము వాళ్లు కుర్చోవడానికి బెంచీలు కూడా అక్కడ లేవు. ఇంకా అనంతపురంలో కూడా ఇదే పరిస్థితి ఉన్నది. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే మీకు ఎప్పుడైతే బడ్జెట్ తగ్గిపోతుందో, ఖర్చుపెట్టవలసినంత ఖర్చు పెట్టలేదో, సాధారణంగా సమస్యలన్నీ వస్తాయి. అంటే ఈ రోజు ఆరోగ్యం కోసం మనం పెట్టే ఖర్చు ఏది కూడా మనుషుల మీద పెట్టే పెట్టుబడే. దాని కోసం డిప్యూటి సి.ఎమ్, మంత్రిగారు ఇక్కడ ఉన్నారు కాబట్టి చెబుతున్నాను దీనీ కోసం ప్రభుత్వం శ్రద్ధగా ఖర్చు పెట్టాలని నేను కోరుకుంటున్నాను. అందుకే ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడే నేను ఒక మాట చెప్పాను హెల్త్ కమిషన్‌ను ఒక దానిని ఏర్పాటు చేయండి. ఏ విధంగా ఖర్చు పెట్టాలి. ఏ విధంగా ఈ సిస్టమ్‌ను రీ-ఆర్గనైజ్ చేయాలి అనే దాని మీద ఒక కమీషన్‌ను పెట్టమని నేను అడిగాను. ఆరోగ్యం తరువాత ముఖ్యమైనది చదువు, చదువు ఎంత ముఖ్యమో మనందరికి తెలుసు. దీని గురించి ఎంత ఇబ్బంది ఉందో మనకు తెలుసు. కానీ స్కూళ్లలో కాంపౌండ్లు, టాయిలేట్లు, త్రాగునీరు ఇవి ఇవ్వండి సార్ చాలు. ఈ రెండంటికి ప్రభుత్వం ఏమైనా మార్గదర్శకం చేస్తుందా? చెప్పలేము? చిట్టచివరగా నేను చెప్పేదేమనగా రాయలసీమకు చాలా ముఖ్యమైనది నీటిపారుదల. నీటి పారుదలకు సంబంధించి ఎంత కేటాయించారు. మొత్తం

5258కోట్లు కేటాయించినది. కానీ నికరంగా రాష్ట్రప్రభుత్వం కేటాయించినది ఎంత ? 5258 కోట్లు మాత్రము కాదు. నికరంగా చూస్తే 2135 కోట్లు మాత్రమే ఈ రంగానికి కేటాయించింది. దాంట్లో రాష్ట్రప్రభుత్వం ఏమి చెప్పిందంటే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వస్తున్నాయి, అట్లాగే AIBP నుంచి వస్తుంది. ఆ వచ్చే ఖర్చులు నీటిపారుదలకు ఖర్చుపెడతామని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఎంత కేటాయించింది. కేంద్ర ప్రభుత్వం ఈ సారి ఇటువంటి ఖర్చుల కోసం రూ.775 కోట్లు కేటాయించినది. కానీ దాదాపు రూ.800 కోట్లు రూపాయలు మనము కేంద్రం నుంచి ఆశిస్తున్నాము. అది వస్తుందో రాదో తెలీయదు. అలాగే దాదాపు ఒక వెయ్యి కోట్ల రుపాయలు వరల్డ్ బ్యాంకు నుంచి కుడా వస్తుందని ఆశిస్తున్నారు. అది వస్తుందో రాదో తెలియదు. కాబట్టి అవన్నీ చూసినప్పుడు నికరంగా రాష్ట్రప్రభుత్వం ఈ రోజు నీటిపారుదల మీద ఖర్చ పెడుతున్నది రెండువేల చిల్లర కోట్లు రూపాయలు మాత్రమే. రాష్ట్రప్రభుత్వం ఒక మాట చెప్పింది. మేము 6 ప్రాజెక్టులకు ప్రయారిటీ ఇచ్చి కంప్లీట్ చేస్తాను. కానీ 6 ప్రాజెక్టులు పూర్తి కావాలంటే అధికారుల ఇచ్చిన లెక్కల ప్రకారం రూ.15,255 కోట్ల కావాలి. రూ.15255 కోట్ల అవసరమైతే అందులో effective గా ఖర్చు పెడుతుంది రూ. 2,135 కోట్లు మాత్రమే. కాబట్టి రాయలసీమ అనేది ఎక్కడ దెబ్బతింటుందో నేను చెప్తాను. హంద్రీ-నీవా రెండు దశలు పూర్తి కావాలంటే రూ.3 వేల కోట్లు కావాలి. కానీ ఎంత కేటాయించారు రూ. 212 కోట్లు మాత్రమే. ఆ రెండు దశలు పూర్తి కావాలంటే ఎంత కావాలి? రూ.700కోట్లు కావాలి. మొదటి దశ ఎప్పటివరకు పూర్తి చేస్తామన్నారు. డిసెంబర్ 2015 వరకు పూర్తి చేస్తామన్నారు. వాస్తవానికి రూ.700కోట్లు అవసరమైతే ప్రస్తుతం ఉన్న రూ.200 కోట్లతో మీరు ఏ విధంగా ఖర్చు చేస్తారు?

మ. 1.30

రాయలసీమ లాంటి ప్రాంతాలకు ఎలా న్యాయం చేస్తారు? అలాగే, గాలేరు, నగరికి ఇంకా రూ. 1,429కోట్లు అవసరం. ఇవి కూడా పూర్తిచేస్తామని అన్నారు. కొంత మొత్తంలోనే కేటా యించారు, వీటిని ఏ విధంగా పూర్తి చేయగలుగుతారు? కాబట్టి, ఇటువంటి పరిస్థితులలో హంద్రీ -నీవా, గాలేరు- నగరికి ఈరోజు సుమారు రూ.4,430కోట్లు కావాలి. ఇంత మొత్తం అవసరం అయితే, మీరు కేటాయించింది సుమారు రూ.3,082కోట్లు మాత్రమే. కాబట్టి, రాయలసీమకు న్యాయం జరగాలంటే, ఈ నీటిపారుదల రంగానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించండి. ఈ బడ్జె టులో మీరు ఏం చేస్తారో ఏమో, కానీ ఈ చర్చల సందర్భంగానైనా దీనికి మీరు జవాబు చెప్పవల సిందిగా కోరుతూ, నాకు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : బడ్జెట్ మీద మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఇందులో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖా మంత్రిగారిని కూడా తప్పులు పట్టేటటువంటి బడ్జెట్ కాదు. నేను అంతకు ముందే సభలో కూడా చెప్పాను. ఇది ఏమీ పోటీ బడ్జెట్ కాదు. కనీసం ఆర్థిక శాఖామంత్రిని నిందించి కూడా ప్రయోజనం లేదు. నేను బడ్జెటులో నిధులు తక్కువ, ఎక్కువ అనే దానికి పోకుండా పియాంబుల్‌లోనే తీసు కుంటాను. నేను ఎక్కువగా పాలసీ నిర్ణయాలపైన మాట్లాడతాను. నేను ఒక వాక్యాన్ని రిపీట్ చేస్తు న్నాను. In the Budget Speech 2015-16, at Page No.2, Paragraph 3, it was mentioned that "At the cost of repeating myself, let me once again state that the provisions made in the A.P. Re-organization Act, 2014 for the development of the State of Andhra Pradesh signify tokenism and they may not in any way compensate the loss of opportunity for the people of Andhra Pradesh due to the division of the State." ఇది కొద్దిగా

రియాల్టీగా ఉండవలసింది. ఇందులో మనం నష్టపోయింది ఏంటి సార్? మనకు వచ్చింది ఏమిటి? విభజనను ఎమోషనల్‌గా, సెంటిమెంటల్‌గా మేము నిజాయితీగా అపోజ్ చేశాము. కానీ, నా దృష్టిలో విభజన తరువాత, ఏ.పి. రీ-ఆర్గనైజేషన్ బిల్లులో ఉన్న ప్రొవిజన్స్ అన్నీ కరక్టుగా అమలయితే, మనం చాలా త్వరగా అభివృద్ధి చెందేటటువంటి అవకాశం ఉంది. We will exceed the benefit that we have been enjoying, when we are united. అందులో ఈ టోకెనిజం అనే పదం ఉంది. (డెప్యూటీ ఛైర్మన్‌ని ఉద్దేశించి) సార్, మీరు కూడా కడప జిల్లా వారే. సుమారు 50 సంవత్సరములైనా కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ వచ్చేటటువంటి అవకాశం ఉందా?

ఈ రాష్ట్రంలో 50 మంది ముఖ్యమంత్రులైనా పోలవరం ప్రాజెక్టును అమలు చేయగలుగుతారా? ఇది అంతర్ రాష్ట్ర జలవివాదాలకు సంబంధించింది. చాలా ప్రమాదకరమైనది. సుమారు 1940 నుంచి ఈ ప్రాజెక్టు పెండింగులో ఉంది. వంద ఎకరాలు submersion ఉంటే, మన ఇరిగేషన్ ప్రాజెక్టుకి ఒరిస్సా రాష్ట్రం ఒప్పుకోవడం లేదు. అటువంటి వాతావరణంలో కేంద్రప్రభుత్వం ఈ ప్రాజెక్టు అమలును భుజాన వేసుకుంది. డెఫిసిట్‌ను కవర్ చేస్తున్నారు.

ఈ సందర్భంగా మీ ద్వారా నేను ఒక విషయం చెపుతున్నాను. 14వ ఆర్థిక సంఘంలో మనకు అన్యాయం చేసిందా లేదా అనేది కాదు. I don’t want to subscribe to that. మన అంచనాలకు తగ్గట్టుగా అందులో తగిన అంచనాలు లేవు. It is a Constitutional Body and that was headed by none other than Sri Venu Gopal Reddy. He was never been influenced. దానికి ఒక సెటప్ గైడ్‌లైన్స్, ప్రొసీజర్స్ ఉన్నాయి. వాటి ప్రకారం కేటాయించారు. మనకు తక్కువ కేటాయించారంటే, మనము పిక్చర్ కరక్టుగా ఇచ్చామా, లేకపోతే మన Economy buoyancy ఉందనే పిక్చర్ ఇచ్చామా అనేది ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదనే అంశంపైన కేంద్రానికి పిక్చర్‌ని కరక్టుగా ఇవ్వగలిగామా అనేది నాకు అనుమానంగా ఉంది. రెండు, మూడు నెలలపాటు ఎటువంటి సమస్యలు లేకుండా ఉద్యోగులకు జీతాలను చెల్లించాము. ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు చెప్పాలి. ఏమీ ఇబ్బంది లేదు. 5 సంవత్సరములు లోటును భర్తీ చేస్తున్నాము. కాబట్టి, 14వ ఆర్థిక సంఘం కాదు, మనం ఫెయిల్ అయ్యాము అనేది నాకనుమానం.

అదే పద్ధతిలో మనం ఈ రోజు స్పెషల్ స్టేటస్‌ను ఎందుకు అడుగుతున్నామంటే, ఒక సందర్భంలో దీనిపైన చర్చ కూడా వచ్చింది. మరికొంతమంది స్పెషల్ స్టేటస్ ఎందుకు ఇవ్వలేమనేది చెప్పారు. స్పెషల్ స్టేటస్ ఇవ్వడానికి మన ఆంధ్రప్రదేశ్‌కి పూర్తిగా అర్హత ఉంది. ఏదో సరిహద్దు రాష్ట్రం కాదు, గిరిజన జనాభా ఎక్కువగా ఉండడం మొదలైనవి ఏవీ మన రాష్ట్రానికి లేవు. ఇందుకు సంబంధించి 14వ ఆర్థిక సంఘంలో ఒక అంశాన్ని కోట్ చేశారు. పెద్దలు ఎంతగా అబద్ధం చెపుతున్నారో సార్. పేజీ 131లో ఉంది. In the XIV Finance Commission it was mentioned that some of the features required for special status Hilly areas మనకు అంత పెద్దగా లేదు. Low population density or sizeable shade of Tribal Population మనకు అంత పెద్దగా లేదు. Strategic location among border neighbouring States మన రాష్ట్రం సరిహద్దు రాష్ట్రం కాదు. Both economical and infrastructural backwardness మనం మొత్తుకునేదే అది. మనది ప్రధానంగా వ్యవసాయక రాష్ట్రం. 13 జిల్లాలలో వ్యవసాయం ప్రధానంగా ఉంది. సుమారు 27.5 శాతం gross state domestic . నుంచి భాగస్వామ్యం ఉంది. సుమారు 65 నుంచి 48 శాతం మంది వ్యవసాయం మీదనే ఆధారపడి జీవి

స్తున్నారు. మనకు పరిశ్రమలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మొదలైన రంగాలలో మౌలిక సదుపాయాలు లేవు. కాబట్టి, మాకు సహాయం చేయమని అడుగుతున్నాము. ఇది 4th factor లో ఉంది. మరొక అంశం ఏమిటంటే, nonviable nature of debt finances, totally unviable ఆర్థిక మంత్రి కానీ, ముఖ్యమంత్రి కాని చెపుతున్నారంటే, State Finances are unviable. ఎప్పుడూ పదాలు తగ్గించకుండానే చెప్పారు. ఈ రెండు ఫ్యాక్టర్స్ ఉన్నప్పుడు, 14th Finance Commission వారు చెప్పిందే ఇక్కడ చేశారు. బలమైన రెండు కారణాలు పెట్టుకుని మనం ఎలా ఎలిజిబుల్ కాదు సార్?

నేను ఎందుకు దీనిపైన దృష్టి పెడుతున్నానంటే, under allocation, nonallocation వీటన్నింటికి కారణం ఆర్థిక పరిస్థితులే బావుండలేదు. అదే వస్తుంది. కాబట్టి, ఆర్థిక వనరులను ఏ విధంగా వృద్ధి చేసుకుని, ఎలా వాడుకుంటామనేది మన ప్రయత్నం. This Budget never reflected in the manifesto. అధికారంలో ఉండే పార్టీ మ్యానిఫెస్టోలో ఈ బడ్జెట్ రిఫ్లెక్టు కాలేదు. ఇది వాస్తవం. ఆ రీజన్స్ ఉన్నాయి. The Hon'ble Chief Minister might have been thought that it is not a priority. ముందు ఆయన చెప్పి ఉండవచ్చు కానీ, ఆ తరువాత ఆయన ఫీల్ అయి ఉండవచ్చు. లేదా ఆర్థికంగా స్వావలంబన ఉండే అవకాశం ఉండేది కాదు కాబట్టి, అది కూడా కారణం కావచ్చు. నేను ఎందుకు చెపుతున్నానంటే, మనం ముఖ్యంగా స్పెషల్ స్టేటస్‌ను సంపాదించాల్సిన అవసరం ఉంది. The Central Government have supported for division, but they have not taken into cognizance of the division. బడ్జెటులో అలొకేషన్ చేసేటప్పుడు విభజనను కేంద్రం గుర్తించలేదు. I am not blaming the XIV Finance Commission, since it is a Constitutional Body. కానీ, బడ్జెటు ప్రిపరేషన్‌లో మాత్రం మనకు తీరని అన్యాయం జరిగింది. They are fully aware and they have also promised. వాళ్లు ఎన్నికల సమయంలో అనేక సమావేశాల్లో అవి చేస్తాం, ఇవి చేస్తామని చెప్పారు. వీటన్నింటిని మించి సంకీర్ణ ధర్మం ఒకటి ఉంది. ఇవన్నీ ఉండి కూడా మనకు రానప్పుడు మేము ఎందుకు ప్రాకులాడుతున్నామంటే, మీరు రాజకీయ ప్రయోజనాలను ప్రక్కకు పెట్టేసి, రాష్ట్ర ప్రయోజనాలకు ముందు ప్రయారిటీ ఇవ్వండని మేము ముందు నుంచే అంటున్నాము. Because, conferring of the special status and achieving the features in the A.P. Re-organization Act, 2014 and it is the only finance to our economy. అది ఒకటే మనకు ఆధారం. అది తప్ప వేరేది లేదు. అది తెచ్చుకుంటే మనం సమృద్ధిగా కేటాయించవచ్చు. ముఖ్యమంత్రిగారి విజన్ ప్రకారం అన్నీ చేసుకోవచ్చు. ఇక్కడ మరొక అంశం ఉంది. చట్టం పెట్టలేదని అన్నారు. నిన్న సభలో శ్రీ వెంకయ్యనాయుడు గారు ఒక మాట అన్నారు. You quote one State, which has been conferred the status with an enactment. చట్టం చేసి, స్పెషల్ ఇచ్చిన రాష్ట్రం 11 రాష్ట్రాలలో ఏ ఒక్కటీ లేదు. The decision has been taken by the Cabinet. ఎన్‌డిసికి వెడితే, ఎన్‌డిసి ఎండార్స్ చేస్తుంది. అంతేకానీ, ఎక్కడా చట్టం లేదు. ఆ కారణాలు చూపిస్తే ఎలా? ఈ 11 రాష్ట్రాల్లో ఏరాష్ట్రానికి చట్టంలో స్పెషల్ స్టేటస్ ఇవ్వలేదు. ఇది చరిత్ర చెబుతోంది. కానీ, అదే కుంటిసాకు చూపిస్తున్నారు. నేను దానిని కూడా ఇన్‌క్లూడ్ చేశానంటే, ఇంకా మరింత సమయం పడుతుంది. గౌరవ మంత్రిగారు నాకు ఒక ఇండికేషన్ పంపించారు. కాబట్టి, నేను రెండింటికి కలిపి సమాధానం చెపుతానని అన్నారు. దీనిని బ్రేక్ చేస్తున్నాను.

MR. DEPUTY CHAIRMAN : Now, we will conclude the session and after the Lunch Break you will continue.

శ్రీ సి. రామచంద్రయ్య ః లేకపోతే తరువాత తీసుకోమంటారా?

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః నేను ఇప్పుడే ఒక స్టేట్‌మెంటును సభ్యులందరికీ పంపిణీ చేయిస్తాను. సభ్యులందరూ ఆమోదం తెలిపితే రెండు అంశాలకు సంబంధించి ఒకేసారి.. The copy of implementation of provisions contained in the Andhra Pradesh Re-organizatin Act, 2014 including special status should be circulated. ఇంక మిగిలిన సభ్యులు ఎవరైనా మాట్లాడదలచుకుంటే మాట్లాడితే రెండు అంశాలకు సంబంధించి గౌరవ ఆర్థిక శాఖామాత్యులు సమాధానం ఇస్తారు.

శ్రీ సి. రామచంద్రయ్య ః నాకు కూడా టైం కలిసివస్తుంది. నేను కూడా avoid చేస్తాను. తరువాత చర్చలో మాట్లాడతాను. ఆ తరువాత మొత్తం సమయాన్ని నాకు కేటాయించండి.

MR. DEPUTY CHAIRMAN : Okay, Sir, circulate it.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, మరొక అంశం ఏమిటంటే, అదే పేజీలో 3వ పేరాలో at the bottom of the para it was mentioned that “ The decision to bifurcate the State without even finalizing the capital city itself signifies an epitome of irresponsibility.” In the Act it was mentioned that we will constitute an Expert Committee and it will submit its report within six months. After considering the recommendations we will proceed further.

మ. 1.40

చట్టంలో ఏంచెప్పారు. We will constitute an Expert Committee and it will submit its report within six months. After considering the recommendations, we will proceed. రాష్ట్ర ప్రభుత్వం అంత తొందరపడి ఈ రాజధానిని నిర్ణయం చేయాల్సిన అవసరమేమిటి? అంత తొందరపడి రాష్ట్ర ప్రభుత్వం ఈ రాజధాని అంశాన్ని usurp చేయాల్సిన అవసరమేమిటి? సార్, నా దృష్టిలో, let me be very frank, the construction of a capital of 40 storied building is not a priority to the State of Andhra Pradesh now. That is not a priority. It is a luxury, which we can’t afford at this juncture. మనకు కనీసం పరిపాలనకోసం కావలసిన భవనాలు అవీ అవసరం. నేను వాటిగురించి మాట్లాడడంలేదు. మనం ఇక్కడ ఉండడానికి 10 సంవత్సరాల సమయమిచ్చారు. 1500 అడుగులుపోతే కానీ నీళ్ళులేవని ఇంతకుముందే మనం మాట్లాడుకున్నాం. ఇటువంటి భయంకరమైన వాతావరణముంది. రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తోంది. మనం కనీస వైద్య సౌకర్యాలను అందించలేకపోతున్నాం. ఇటువంటి వాతావరణంలో అవసరమైన వాటికి మనం ప్రాధాన్యాన్ని కల్పించాలి. అయితే వీటన్నింటికీ కేంద్రప్రభుత్వం నిధులు అందజేయాల్సి ఉండగా వారిని సంప్రదించకుండా, కేంద్రప్రభుత్వంతో ఏ ప్రమేయమూ లేకుండా చేశారు. What is the vested interest we have got? We should have deferred the decision. రెండు, మూడు సంవత్సరాల తరువాత ఆర్థికపరమైన బలం పుంజుకున్న తరువాత ఆ అంశాన్ని చేపట్టాల్సి ఉండాల్సింది. భూములు సేకరించిన రైతులకు పరిహారం క్రింద ఎకరాకు నెలకు రూ.2,500, సంవత్సరానికి రూ.30,000 వరకూ చెల్లిస్తామన్నారు. ఇదంతా చూస్తే తరువాత వందల కోట్ల రూపాయలు అవసరమవుతోంది. కాని మీరు రూ.90 కోట్లు మాత్రమే కేటాయించారు. ఆర్థిక

అసమతౌల్యత గురించి చెప్తున్నాను. అంతేకానీ విమర్శించడంలేదు. you kindly take it in proper stride, proper perception.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి : మీరు సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వాస్తవంగా ప్రధానమంత్రిగారే రాజధానిగురించి చెప్పారు. ప్రపంచంలోనే అత్యుత్తమమైన విధంగాను, ఢిల్లీని తలదన్నే విధంగాను రాజధానినగరం ఉండాలని ప్రధానమంత్రిగారే చెప్పారు. ఏదైనా చేస్తోంటే దానిని అడ్డుకుంటున్నారు. విజయవాడలో రాజధాని అందరూ ఒప్పుకున్న ప్రదేశం. అది బ్రహ్మాండమైన ప్రదేశం. మధ్యలో ఉన్న స్థలం. అక్కడ చుట్టూ 1000కి.మీల వరకూ ఉంది.

డా. ఎం.గేయానంద్ : మేము అనంతపురం నుండి విజయవాడ వెళ్ళాలంటే చాలాకష్టం.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి : విజయవాడలో రాజధాని నగరమంటే దానిగురించి చర్చ చేయలేదంటున్నారు మీరు.

శ్రీ సి.రామచంద్రయ్య : అధ్యక్షా, దానిపై చాలా చర్చ జరిగింది. ఇదేవిధమైన ఆలోచనతో మీరుంటే మేమేమీ అభ్యంతర పెట్టం. మేము అంతర్గతంగా సంతోషపడ్తున్నాం. మోడీగారు చెప్పినదానిని మీరు ఎందుకు సాధించలేకపోతున్నారు.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి : మేము 200శాతం సాధిస్తాం.

శ్రీ సి.రామచంద్రయ్య : మీరు రాజధాని కట్టద్దని నేను చెప్పడంలేదు. మీ fantasy mind తో ఉండే రాజధాని, involves a huge outlay, which the State at present cannot afford. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగాలేదు. రెండు, మూడు సంవత్సరాలు వాయిదా వేయండి. మీకు స్వావలంబన వచ్చి, మీ ఆర్థిక పరిస్థితి మెరుగైనప్పుడు చేయండి. నేను కాదనడంలేదు. 10 సంవత్సరాలు ఇక్కడ ఉండే వెసులుబాటు ఉన్నప్పుడు ఇప్పుడే ఎందుకు పెడతామంటున్నారు. రాష్ట్రంలోని ప్రజలందరి దగ్గరా పన్నుల రూపంలో వసూలు చేసిన నిధులను తీసుకుపోయి అక్కడ పెడ్తామంటే ప్రజలం మేము ఎక్కడ ఒప్పుకుంటాము. మేము మాట్లాడకూడదంటారు. గోపాలరెడ్డిగారంటే నాకు బలహీనత. ఏం చెయ్యాలి?

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు : ప్రభుత్వం నిర్ణయించినదానిని మేమందరమూ అనుసరిస్తున్నాం. ఎవర్ని సంప్రదించారు మీరు.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి : తప్పు ఏదైనా ఉంటే చెప్పండి.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు : తప్పు, రైటూ కాదు. తప్పైనా, రైటైనా దానిగురించి అడగాలనే సంప్రదాయం ప్రజాస్వామ్యంలో ఉన్నది కదా. మరి ఎవర్నీ అడగకుండానే విజయవాడ నిర్ణయించారు. విజయవాడ కాదనే మగాడు ఎవరున్నారని మా ముందర పెద్ద ప్రశ్నార్థకం పెడితిరి. సరే ఎందుకు తగాదాలే, పోనీలే అని సర్దుకున్నాము.

శ్రీ సి.రామచంద్రయ్య ః సార్, మేమేదో వివాదం చేయాలని లేదు. మీరు ఏ పద్ధతిగా ల్యాండ్ పూలింగ్ చేశారనేది చూడడానికి ఇక్కడి నుంచి విలేఖర్లతో ఇండిపెండెంట్ టీమ్‌ను అక్కడికి పంపించి విచారణచేసి నివేదికను అందచేయమని చెప్పండి. సార్, మొత్తం అక్కడి గ్రామాలన్నింటిలో తెలుగుదేశంపార్టీలోని మా మిత్రులు అక్కడున్నారు. ల్యాండ్‌పూలింగ్ ఏవిధంగా చేశారని వారి నుండి ప్రతిరోజూ నాకు ఫోన్లు వస్తుంటాయి. నేను ఆ విషయాలలోకి పోదలచుకోలేదు. మీరు ఎక్కడ కడ్తారో కట్టుకోండి. మీకు రాజ్యాంగం హక్కు ఇవ్వలేదు. ఏ.పి మాన్యువల్ ఇవ్వలేదు. మీరు తీసుకున్నారు. తీసుకుంటే తీసుకోండి. నేను దానిగురించి చెప్పట్లేదు. అయితే ఇది సరైన సమయంకాదు. ప్రస్తుతం ఇంత డబ్బులు ఖర్చుపెట్టి చేసేటటువంటిది కాదనే నేను చెప్తున్నాను. అంతేకానీ రాజధానిలేకుండా మనమెట్లా పరిపాలిస్తాం? అందువల్ల కేంద్రప్రభుత్వం ఎక్కడ జోక్యంచేసుకుని రోల్ తీసుకుంటుందోనని మీరు ముందుగానే ఆ అంశాన్ని లాక్కున్నారు. మళ్ళీ కేంద్రప్రభుత్వాన్ని నిందిస్తున్నారు. నేను దానిగురించే అడుగుతున్నాను. ఇక్కడ ప్రత్యేకంగా "epitome of irresponsibility" అని పెట్టారు కాబట్టే నేను అడుగుతున్నాను.

సార్, నాల్గవ పేరాలో, "I may also submit to the honorable members that United Andhra Pradesh, where second generation reforms under the leadership of Sri Nara Chandra Babu Naidu were initiated during 1995-96, had for almost a decade rigorously pursued economic reforms for stepping up economic growth and alleviating poverty." అని పేర్కొన్నారు. కానీ, ఆ విషయంలో, చంద్రబాబునాయుడుగారే నేను పొరపాటు చేశానని ఒప్పుకున్నారు. సెకండ్ జనరేషన్ రిఫార్మ్స్‌కు నేను ఫాస్ట్‌గా వెళ్ళాను. చాలా పొరపాటు చేశానని ఆయన ఒప్పుకున్నారు, because these reforms are without human face.

MR DEPUTY CHAIRMAN : Ahead of times అని అన్నారు.

శ్రీ సి.రామచంద్రయ్య ః నేను ఇప్పుడే రాజధాని విషయంలో కూడా ahead of time అని చెప్తున్నాను. మా మిత్రులు దానికి తప్పులు పడుతున్నారు. నేను దానిని తప్పు పట్టడంలేదు. ఆ సమయాన్ని తప్పు పడ్తున్నాను. సార్, సెకండ్ జనరేషన్ రిఫార్మ్స్ ఇంట్రడ్యూస్‌చేసి ఆంధ్రరాష్ట్రం చాలా అభివృద్ధి చెందిందని చాలా తప్పుడు పిక్చర్ ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు కూడా "You have created island of prosperity amidst ocean of poverty." అని చెప్పాను. అంటే ఈ బీదరికమనేటటువంటి రాష్ట్రంలో ఒక ఆర్థికంగా బలవంతమైన ఒక చిన్న ద్వీపాన్ని మాత్రం కట్టగలిగారు. అది ఏదంటే ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ. అయితే ఆ పక్కనేగల రంగారెడ్డి జిల్లాలో అక్షరాస్యత రేటు పెరగలేదు.

రైతుల కమ్యూనిటీకి సంబంధించి నేను డేటా ఇస్తాను. ఏ విధంగా ఉంది. రైతుల కమ్యూనిటీకి సంబంధించి నేను డాటా ఇస్తాను. ఎందుకంటే అక్కడ్నించి వచ్చినవాడ్ని ఎక్కువ మాట్లాడలేను. రెవెన్యూలోటు పరిశీలిస్తే, Revenue deficit indicates the strength of the economy. 1994-95 నుంచి 2003-04 సంవత్సరం వరకూ నిరంతరమూ వ్యతిరేకదిశలోలోటు ఉంది. 2003-04లో రూ.2962 కోట్లు, 2004-05లో రూ.2558 కోట్లు. అది వారసత్వంగా అలాగే వచ్చింది. 2005-06లో తుడిచిపెట్టుకు పోయింది. 2006-07 నుంచి మొత్తంగా పాజిటివ్. ఇది ఆర్థికవ్యవస్థమీద ప్రభావం చూపుతుంది.

ఇదేకాదు వ్యవసాయానికి సంబంధించిన అభివృద్ధి గురించి కూడా నేను ఫిగర్స్ ఇస్తాను. మైనస్ 17,18 పైన ఫిగర్స్ ఉన్నాయి. అయితే అక్కడ రెండు, మూడు సంవత్సరాలు తీవ్ర కరువు వచ్చింది. ఆ కరువులో మరీ లోపలికిపోయింది. అయినప్పటికీ ఓవరాల్‌గా పర్‌ఫార్మెన్స్ పూర్తిగానే ఉంది. అయినా నేను ఎక్కడ అడుగుతున్నానంటే ఈ సెకండ్ జనరేషన్ రిఫార్మ్స్ ప్రజలకు, రాష్ట్రాభివృద్ధికి ఎక్కడ మేలు చేసింది? తలసరి ఆదాయం గురించి చెప్తున్నాను. ఇంక దీనికి మించిన కొలమానంలేదు. It is only Rs.11,256/- in the year 2003-04. As against the same, the per capita income of Andhra Pradesh in March, 2015 is Rs.90,500/-. You see the growth rate within a span of nine years. These figures were given by our own people. పదకొండువేల చిల్లరకి తొంభైవేలు వచ్చింది. పర్‌ఫార్మెన్స్ ఏది బాగుంది? ఈ ఫిగర్స్ గురించే నేను చెప్తున్నాను. ఇంక వాళ్ళని ఇబ్బంది పెట్టాలని కాదు కానీ. అటువంటప్పుడు, you should be silent on this subject. అది మెన్షన్ చేయకూడదు దీంట్లో. మీరు లేనిదంతా అక్కడ పాజిటివ్‌గా ఇక్కడ పిక్చర్ ఇచ్చేసి మమ్మల్ని దీనిపైన కామెంట్ చేసేటటువంటి అవకాశం ఇచ్చారు. అదే నేను చెప్తున్నాను. అది తీసుకోకుండా రావలసింది.

మ. 1.50

Sir, in page 6, para 12, it has been mentioned that "We, however, propose to forge ahead undaunted by the above setbacks. We have plans to explore possibilities of increasing non-tax revenues as it will not impose any tax burden on the people." అంటే ఇవన్నీ ఇబ్బందులున్నప్పటికీ మేము పన్నులు వేయము అని చెబుతున్నారు. I only say that the Finance Minister in his reply has to assure the people of Andhra Pradesh that he will never tax the people during this year. ఇది చేయకముందే కొన్ని పన్నులు వేయడం ఈ ప్రభుత్వం మొదలుపెట్టింది. చాలా ఉత్పత్తుల మీద VATను పెంచారు. ఎక్సైజ్ ద్వారా రూ.4200కోట్లు రెవెన్యూ పెట్టారు. బెల్టు షాపులను కంట్రోల్ చేయడంలో కొంతవరకు బాగానే సక్సెస్ అయ్యారు. దానిని నేను ఒప్పుకుంటున్నాను. కాని ప్రతి రోజు ఎంత అమ్మకాలు జరిగాయి, ఎంత కలెక్షన్ వచ్చిందని Excise Superintendents వెంట పడుతున్నారు. మాకు టార్గెట్లు ఇచ్చారు. ఏమి చేయాలి సార్ అని వాళ్లు మొత్తుకుంటున్నారు. టార్గెట్లు ఇచ్చింది ఎక్కువ త్రాగించమని కదా. ఆ విధంగా వాళ్లకు టార్గెట్లు పెట్టారు. బెల్టు షాపులను కంట్రోల్ చేసినందువల్ల వచ్చిన ప్రయోజనం ఏమిటని అడుగుతున్నాను. మొదట్లోనే బాగా కంట్రోల్ చేశారు. దానిని నేను అబ్జర్వ్ చేశాను. దాదాపు రూ.1700కోట్లు విద్యుత్తు భారాన్ని ప్రజలపై వేయడానికి ప్లాన్లు సిద్ధం చేశారు. At any point of time it may be announced అని అనుకుంటున్నారు కాబట్టి దీనిపైన ఆర్థిక శాఖ మంత్రి గారు అస్యూరెన్స్ ఇవ్వాలని కోరుకుంటున్నాను.

రెండవది, విద్యుత్తు సరఫరా విషయానికి వస్తే.. రాష్ట్రానికి power availability చాలా బాగుంది. ఈ విషయంలో thanks to Government of India. వ్యవసాయానికి రోజుకు 7 గంటలు ఉచిత విద్యుత్తును ఇస్తున్నారు. కొన్ని చోట్ల బ్రేక్‌లు ఉండి ఉండవచ్చు. కాని, 9 గంటలు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు. 9 గంటలు విద్యుత్తును ఇస్తామని ఈ ప్రభుత్వం కమిట్ అయింది కాబట్టి 9 గంటలు విద్యుత్తును at one spell ఇవ్వమని మేము డిమాండ్ చేస్తున్నాము.

15 వ పేరాలో ఏమన్నారంటే... "The notable feature of the state economy is that the per capita income has been growing swiftly." There are so many

inconsistencies in this speech. ఫిగర్స్ చాలా ఉన్నాయి కాని నేను ఎక్కువ చెప్పడం లేదు. ఒక పవర్ సప్లయ్‌లోనే బడ్జెట్ స్పీచ్‌లో పవర్ కనెక్షన్ల మీద ఒక రకమైన ఫిగర్ ఇచ్చారు. అగ్రికల్చర్ బడ్జెట్‌లో ఒక రకమైన ఫిగర్ ఇచ్చారు. రెగ్యులర్ బడ్జెట్‌లో మరొక రకమైన ఫిగర్ ఇచ్చారు. క్వశ్చన్‌కు ఇచ్చిన ఆన్సర్‌లో మరొక రకమైన ఫిగర్ ఇచ్చారు.

అధ్యక్షా, ఒక క్వశ్చన్‌కు ముఖ్యమంత్రి గారి తరఫున మంత్రి గారు రిప్లై ఇస్తూ, అగ్రికల్చరల్ పంపుసెట్ల కనెక్షన్లు రాష్ట్రంలో 13,38,501 ఉన్నాయని చెప్పారు. అగ్రికల్చర్ బడ్జెట్‌లో 14.6 లక్షల కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. రెగ్యులర్ బడ్జెట్‌లో 14.85లక్షల కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. దాదాపు 1.50 లక్షల తేడా ఉంది. అంటే.. ఆఫీసర్లు ఫిగర్స్ ఇవ్వడం కరెక్ట్ కాదా లేక అకౌంటింగ్ సిస్టమే రాంగ్ ఉందా? లేక ప్రభుత్వ బ్యూరోక్రసీ పొలిటికల్ లీడర్ షిప్‌కు భయపడడం లేదా? ఇంత glaring గా దాదాపు 1.5 లక్షల తేడా ఇస్తే ఎలా?

అసలు గవర్నర్ స్పీచ్ ఏమిటి? తెలుగుదేశం మేనిఫెస్టోని తీసుకువచ్చి గవర్నర్ స్పీచ్‌లో పెడతారా? ఆ విధంగా పెట్టవచ్చా? Definitely it should have been prepared by some Officer. అంత జాగ్రత్త లేకుండా ఆఫీసర్లు గవర్నర్ స్పీచ్‌ను తయారుచేస్తారా? గవర్నర్ స్పీచ్ మీద మంత్రి వర్గ సమావేశంలో ఆమోదం తీసుకుంటారు కాని అక్కడ ఇదంతా చదవడానికి అవకాశం ఉండదు. దీనిని తయారు చేసిన ఆఫీసరైనా బాధ్యత తీసుకోవాలి కదా. తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ప్రింట్ అయిన రిజల్యూషన్‌ను తీసుకువచ్చి దీనిలో పెట్టినట్లు పొలిటికల్ పార్టీ మేనిఫెస్టో దీనిలో పెడతారా?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి : రాష్ట్రం విడిపోయిన తరువాత ఖమ్మం జిల్లాలోని 7 మండలాలు ఇటు వచ్చాయి. దానితో కొద్దిగా తేడా వచ్చి ఉండవచ్చు.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, తప్పులను రెక్టిఫై చేసుకోమని చెప్పుతున్నాను. మీరు assertive గా లేకుంటే, character maintain చేయకపోతే bureaucracy will loot this country. I dare to make that statement. వాళ్లు స్టీల్ ఫ్రేమ్ అయితే అయి ఉండవచ్చు. మీరు కనుక looseగా ఉంటే డెవలప్‌మెంట్ ఉండదు. అప్పుడు ప్రజలు ఇబ్బంది పడతారనేది చెబుతున్నాను. I am telling this with all impunity.

SRI B. GOPALA KRISHNA REDDY: Any Government has to depend on bureaucrats.

శ్రీ సి. రామచంద్రయ్య : నేను కాదనడం లేదు. కానీ, be careful, be alert, maintain the character, so that they can respect you and be in your control.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : భోజన సదుపాయాన్ని కల్పించడం జరిగిందని సభ్యులందరికి తెలియజేయడం జరిగింది. భోజన విరామం తరువాత సభ తిరిగి మధ్యాహ్నం 3.00 గంటలకు సమావేశమవుతుంది.

(Then, the House adjourned at 1.57 p.m.)

---

మ. 3.00

**AFTER LUNCH BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 3.00 P.M.**
**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, మేము స్పెషల్ స్టేటస్‌పైన కూడా మాట్లాడిన తరువాత ఆర్థిక మంత్రిగారిచేత రిప్లై చెప్పిస్తే బాగుంటుందేమోనని నేను అనుకున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః అలాగే, నేను చెప్పాను కదా. మీరు పూర్తి చేయండి. అన్నింటికి కలిపి మినిస్టరు గారు రిప్లై ఇస్తారు.

**(IV) లఘు చర్చ ః ప్రత్యేక హోదాతో సహా, 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్ట నిబంధనల అమలు.**

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, 15 పేరాలో it is mentioned that: "the notable feature of the State economy is that the per capita income has been growing swiftly. All efforts being made to improve inclusive growth avenues will result in upward surge in the per capita incomes of people in the state, promising better standards of living." ప్రభుత్వం వచ్చి 8 నెలలు అయింది. అంతకుముందు పది సంవత్సరాలు వేరే ప్రభుత్వం ఉన్నది. పర్ కాపిటా ఇన్‌కం swift lock జరిగిందంటే the performance of earlier Government was good అనేది ఇక్కడ అడ్మిట్ అయింది. అంతకుముందున్న పరిపాలన బాగుందనేది it is an admission by the Government. అందువల్లనే పర్‌కాపిటా ఇన్‌కం పెరిగింది. ఇంతకుముందు కూడా నాకు అవకాశం వచ్చినప్పుడు ఇన్‌క్లూజివ్ గ్రోత్ గురించి చెప్పాను. పర్‌కాపిటా ఇన్‌కం జిల్లా జిల్లాకు చాలా తేడా ఉంది. కడప జిల్లా 1/5 of the State. వంటి ఇన్‌క్లూజివ్ గ్రోత్ సార్? Of course నేను తెలుగుదేశం ప్రభుత్వాన్ని అంటున్నానని కాదు, successive Governments కూడా ఇన్‌క్లూజివ్ గ్రోత్ అని చెబుతున్నారు గానీ, జరగడం లేదు. ఇన్‌క్లూజివ్ గ్రోత్ అంటే ప్రజల ఇన్‌వాల్వ్‌మెంట్, రాజకీయ పార్టీల ఇన్‌వాల్వ్‌మెంట్, వాళ్ల empowerment ఇవన్నీ simultaneous గా జరగాలి. అసలు ప్రభుత్వం వేరే రాజకీయ పార్టీలను గానీ, వేరే పార్టీలను గానీ కన్సల్ట్ చేసే పరిస్థితి కనిపించడం లేదు. Even on the important issues like State Capital. అందులో ఏం ఇబ్బంది ఉందో ప్రభుత్వానికి నాకు అర్థం కావడం లేదు. ఒకపక్కనేమో కేంద్రప్రభుత్వం చాలా irresponsible గా డివైడ్ చేసి క్యాపిటల్‌ను కూడా మెన్షన్ చేయలేదు. కేంద్ర ప్రభుత్వం 6 నెలలు కమిటీని ఏర్పాటు చేసి కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత చేద్దామని వాళ్లంటే మీరు ముందుగానే ఆ నిర్ణయాన్ని లాక్కున్నారు. You are virtually used it. Have you ever consulted anybody in the State? Consult చేసి consensus ఉంటే ప్రభుత్వానికి ఇంత ఇబ్బంది ఉండదు కదా! ఇప్పుడు అక్కడ ఆత్మహత్యలు జరుగుతున్నాయి. నూజివీడులో నాకు తెలిసిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రేట్లను ఎందుకు inflate చేశారు? Speculations వచ్చాయి. నిర్ణయం తీసుకోకుండా రాజధాని రెండు చోట్ల, మూడు చోట్ల చెప్పారు. మామూలుగా ఆశపడి అక్కడ పొలాలు కొన్నారు. రాజధానిని ఒకచోటే పెడతారు కదా, మూడు, నాలుగు చోట్ల పెట్టలేరు. ఈ వాతావరణం రావడానికి కారణమేమిటి? Because, due to lack of consensus. ఇన్‌క్లూజివ్ అనే పదం I think that word is alien to the present Government. అదొకటే కాదు, పట్టిసీమ గురించి కూడా టెక్నికల్‌గా కొన్ని సందేహాలు ఉన్నాయి. దానినేదో చేస్తే రాయలసీమకు వస్తుందని కాదు. రాయలసీమ గురించి

ప్రాణాలకు తెగించి పోరాడినవాళ్లం మేము. అటువంటి వాళ్లం అక్కడ పట్టిసీమ పూర్తవుతూనే మా నెత్తిన నీళ్లు వచ్చి పడతాయని మేము ఫీలయ్యే పరిస్థితిలో లేము. సాధ్యాసాధ్యాలు ఏమిటని మాకు తెలుసు. అక్కడ రైతులతో, ఇతర రాజకీయ పార్టీలతో కూర్చొని మాట్లాడి ఉంటే ఇబ్బంది లేకుండా ఉండేది కదా! ఎందుకు ఈ ప్రభుత్వం ఉన్నట్లుండి జి.వో. ఇష్యూ చేశారు? Government should never be on delusion. అధికారం ఉందని ప్రతి ఒక్కటి ప్రజలు ఒప్పుకుంటారనేది కరక్ట్ కాదు. You have to consult? Consultation is a continuous process in a Parliamentary Form of Democracy. కన్సల్ట్ చేసి అభిప్రాయాలు తీసుకుని వాళ్ల అభిప్రాయాలు తీసుకుని, వాటికి ఏమైనా అమెండ్ చేసుకుని, మీ పాయింట్ ఆఫ్ వ్యూ చెప్పి ఒక నిర్ణయానికి వస్తే బాగుండేది కానీ, ఇన్‌క్లూజివ్ అనే పదం ఈ పుస్తకంలో ఉండడమనేది కరక్ట్ కాదు. ఇది చాలా చిన్న ఇష్యూ. పెద్దది కాదు.

నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఇంతకుముందు ఎమ్ఎల్ఏలకు, ఎమ్ఎల్‌సిలకు నిధులు ఇచ్చారు. ఇప్పుడు వాటిని తీసిపారేశారు. Why the Hon'ble Chief Minister is requesting for the Special Development fund? What is the message you are sending? మీరే ఆలోచించండి. Is it inclusive? యాక్షన్‌లో అటువంటిది ఉండకపోవచ్చు. కానీ, ఈ నిర్ణయమేమిటి? ఒక established tradition, procedure and convention లను తీసేశారు. ఇంతకుముందు మా ముఖ్యమంత్రి కూడా ఇదే పని చేశారు. ఇంత arbitrary గా ఉంటే ఎలా? పాలక వర్గాలు తీసుకునే నిర్ణయాలను ప్రజలు ఒప్పుకున్నారు. They have bought our ideas, they have bought our policies. అనేది కరక్ట్ కాదు. దయచేసి మీరు ఇది ఆలోచించండి.

ఇంతకుముందు విజన్ 2020 అన్నారు, ఇప్పుడు విజన్ 29 అయింది. The vision is only which I thought in the mind unless you have a comprehensive plan capacity to mobilize the resources and to gear up the machinery to implement it and to make the delivery system perfect. Then only it will be called as vision. Otherwise, it is nothing but a wish from the minds of the people. విజన్ 2020 ఎంతవరకూ సఫలమయిందో మనకు తెలుసు. 2020ని ఏ విధంగా impracticable… గా తయారు చేశారో మనకు తెలుసు. 2050 కూడా మనం ప్లాన్ వేశాము. ప్లాన్ వేసుకోవడం తప్పేమీ లేదు. కానీ, అది ప్రాక్టికల్‌గా వచ్చేటట్లు చూడండి. ప్రాక్టికల్‌గా రాకుండా ప్రజలకు ఎక్కువ కోరికలను చూపిస్తున్నారు. I am sorry to say, 2004లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకపోవడానికి కారణం సరిగా చేయలేకపోవడం వల్ల కాదు. Frankly, I have to admit. It is not that they have not done. They have not done, as per the expectations of the people. ప్రజలలో కోరికలను విపరీతంగా పెంచేశారు. ఏదైనా చేయగలుగుతారని అనుకున్నారు. దేనికైనా లిమిటేషన్స్ ఉంటాయి. Financial constraints ఉన్నాయి, Administrative constrains ఉన్నాయి, Legislative constraints ఉన్నాయి కాబట్టి ఈ constraints framework లోనే చేయాలి. ఇప్పుడు పెద్దగా financial constraints ఉన్నాయి. ఈ బడ్జెట్ విషయంలో I sympathize with the Hon'ble Finance Minister. అక్కడ ఆర్థికంగా లేనప్పుడు ఏం చేయగలుగుతారు? పోనీ, కేంద్రం వద్ద ఉన్నది అందరం వెళ్లి తెచ్చుకుందామంటే ఒప్పుకోరు. కేంద్రం wrong arguments పెడుతుంటే, వాటిని నమ్మి పోతున్నాము.

మిస్టర్ ఛైర్మన్ ః ఎగ్జామినేషన్‌లో గోల్డ్ మెడల్ తెచ్చుకుందామని అనుకుంటే, కనీసం ఫస్ట్ డివిజన్‌లో అయినా పాస్ కావచ్చు.

శ్రీ సి. రామచంద్రయ్య ః అంటే, అంత కెపాసిటీ లేని వాడు ఆ విధంగా ఆలోచిస్తే ఎలా? అది టార్గెట్ పెడితే ఇదన్నా వస్తుందనా? అసలుకే పోతారు సార్. It's a very poor planning.

MR. CHAIRMAN: It may be poor, but somewhere we have to adjust.

శ్రీ సి. రామచంద్రయ్య ః అడ్జస్ట్ కాదు సార్, ప్లానింగ్ పూర్‌గా ఉందని అంటున్నాను. సార్, ఇది మన పర్సనల్ లైఫ్ కాదు. One decision taken by the Government, will definitely have an impact on Lakhs of people across the State.

మ. 3.10

అధ్యక్షా, నేను ఒక నిర్ణయం తీసుకుంటే దానివల్ల నేనే బాధపడతాను. కానీ, వారు ఒక నిర్ణయం తీసుకుంటే దానివల్ల కోట్లమంది ప్రజానీకం బాధపడే ప్రమాదముంది. అందువల్లనే ఈ పార్లమెంటరీ డెమోక్రసీలో ఇంతమంది స్టేక్‌హోల్డర్లను పెట్టారు.

32 నుంచి 42 శాతం devolution of funds వర్టికల్‌గా పెంచడమనే దానికి మేము ముందునుంచి డిమాండు చేస్తూనే ఉన్నాము. మీ కమిట్స్‌మెంట్ ప్రకారం, ప్రజలకు ఉపయోగపడడం కోసం పథకాల అమలులో రాష్ట్రాలకు స్వేచ్ఛ ఎక్కువగా ఉంది. But, at the same time, even Finance Minister had also admitted, రాష్ట్రానికి రావలసిన నిధులు మొత్తంమీద పెరగలేదు. అవి ఈ సంవత్సరం ఇంకా తగ్గాయి. అయితే, మాకున్న సమాచారం ప్రకారం కేంద్రప్రభుత్వం స్పాన్సర్ చేసే సుమారు 35 పథకాలను వారు రద్దుచేయాలనే ఆలోచనలో ఉన్నారు. వాటిలో 8 పథకాలను ఈసారి తగ్గించారు. నేను ఆ అంకెలను గతంలో చదివాను. The Finance Minister should gear up to compensate the loss that he is going to incur for reduction from the Central Banks. ఐ.సి.డి.ఎస్., సర్వశిక్ష అభియాన్, మధ్యాహ్న భోజన పథకం, మహిళా, శిశు సంక్షేమం మొదలైన పథకాలకు కేంద్రం నుంచి వచ్చే తక్కువ కేటాయింపులను రాష్ట్రప్రభుత్వ బడ్జెట్‌తో కాంపెన్సేట్ చేయవలసిన అవసరముంది. మహిళా, శిశు సంక్షేమ శాఖకు రూ. 1000 కోట్లు కేటాయించినట్లుగా నిన్ననే మంత్రిగారు చెప్పారు. డ్వాక్రా క్యాపిటల్ ఫండ్ కూడా అదనంగా ఇస్తామని అన్నారు. నేను లెక్కకడితే అదే రూ. 5 వేలకోట్లు అవుతుంది. మీరు సంక్షేమ పథకాలకు ఇచ్చింది కేవలం రూ. 1000 కోట్లు. ఈ నిధులు ఏవిధంగా సరిపోతాయి? మనం ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నామనేది ఆర్థికశాఖామంత్రిగారు చెప్పవలసిందిగా నేను తమరిద్వారా కోరుతున్నాను.

పావలా వడ్డీ పథకాన్ని మేము వడ్డీ లేకుండా చేస్తామని చెప్పారు. దానికి కూడా వారు ప్రొవిజన్ ఇచ్చుకోవలసిన అవసరముంది. దానిని ఎంతవరకూ చేస్తున్నారు? బడ్జెట్ కేటాయింపులు లేని పథకాలు చాలా ఉన్నాయి. ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. ప్రతి సంవత్సరం డి.ఎస్.సి.ని నిర్వహించి టీచర్ పోస్టులు ఇస్తామని చెప్పారు. నిరుద్యోగ భృతి రూ. 2 వేల చొప్పున 3 సంవత్సరాలు ఇస్తామని చెప్పారు. ఇవేమీ చేయడంలేదు. ప్రతిదానికీ ఒకటే కారణం, నిధులు తక్కువగా ఉన్నాయి కాబట్టి మేము ఇలా చేస్తామనడం కరెక్టు కాదు. దానిని ప్రజలు కూడా అంగీకరించరు.

మార్చి, 2014వ సంవత్సరంలో రాష్ట్ర విభజన చట్టం గెజిట్ అయ్యింది. ఎన్నికలు మేనెల, 2014వ సంవత్సరంలో జరిగాయి. ఎన్నికల కంటే ముందు వారు మేనిఫెస్టో ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు 9 సంవత్సరాలకు పైగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, 10 సంవత్సరాల పాటు ప్రతిపక్ష నాయకులుగా పనిచేశారు. ఎకనమిక్స్‌లో ఆయన ఎం.ఫిల్ చేశారు. ఆయనను నేను తప్పుపట్టడం లేదు. నిన్ననే ఆయన అసెంబ్లీలోనే కాక ఇక్కడ కూడా 2 నుంచి 3 సార్లు తన అనుభవాన్ని క్లెయిమ్ చేశారు. ఆ అనుభవం ఏమైంది? ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉంటుందో వారికి తెలియదా? ఆర్థిక పరిస్థితి ఇంత బలహీనంగా ఉంటుందని తెలిసి కూడా వారు ఇష్టమొచ్చినట్లు పథకాలను ప్రకటించారు. రైతులకు రూ. 1 లక్షకోట్లు రుణమాఫీ పథకం, సుమారు రూ. 14 వేలకోట్లు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రుణమాఫీ, పెన్షన్లు కోసం రూ. 5 వేలకోట్లు, ఇవన్నీ ఏ విధంగా అనౌన్స్ చేశారు? Financial prudence లేక చేశారా లేక ఏదో విధంగా ప్రజలకు ఏదో ఒకటి చెప్పేసి అధికారం లాక్కునే తత్వంగా చేశారా? మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా ఘోరంగా ఉంటుందనేది వారికి తెలుసు. అన్నీ తెలిసి కూడా ఇవన్నీ ఎలా అనౌన్స్ చేశారు? వారిలో చిత్తశుద్ధి ఉందా? చిత్తశుద్ధి ఉంటే ఇటువంటి పథకాలను ప్రకటిస్తారా?

అధ్యక్షా, నేను కొన్ని అంశాలను ఆర్థికశాఖామంత్రిగారి దృష్టికి తమరిద్వారా తీసుకువస్తాను. Special Status is going to be a boon to all the evils of the economy of the State. మన రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్‌ను కనుక తెచ్చిస్తే బ్రహ్మాండంగా మన ఆర్థికపరిస్థితిని మెరుగుపరుచుకునే అవకాశముంటుంది. I have full confidence on him. ఉత్తరాఖండ్‌లో స్పెషల్ కేటగిరీ స్టేటస్ క్యాబినెట్ నిర్ణయంపై జరిగింది. దానిని జాతీయ అభివృద్ధి మండలికి పంపిస్తే, ఆ సంస్థ స్పెషల్ స్టేటస్‌ను అమలుచేసింది. ఏచట్టరీత్యా కూడా ఏ రాష్ట్రానికి స్పెషల్ కేటగిరీ స్టేటస్ ఇవ్వలేదు. నేను ఆ విషయాన్ని ప్రధానంగా చెప్పదలచుకున్నాను. దానికి అర్హత ఉందని economic un-viability, lack of infrastructure, మొదలైనవన్నీ ఉన్నాయని నేను ఉదయమే చెప్పాను.

అధ్యక్షా, మరొక విషయం, ఫైనాన్షియల్ గ్రాంటులతోనే ఇది ముడిపడి ఉందని చాలామందికి ఒక భావన ఉంది. అలా కాదు. It will confer with the State that the benefit of enjoying fiscal incentives పారిశ్రామికవేత్తలు పరిశ్రమలను నెలకొల్పడానికి ఆదాయపు పన్ను, ఎక్సైజ్ డ్యూటీ, సెంట్రల్ ఎక్సైజ్ గానీ అన్నింటిలో వారు ప్రోత్సాహకాలు ఇస్తారు. వారు ప్రోత్సాహకాలు ఇస్తేనే మనం పారిశ్రామికవేత్తలను మన రాష్ట్రాలకు స్వాగతించగలం. పరిశ్రమలను పెట్టకపోతే మన ప్రభుత్వానికి ఆదాయం ఉండదు. ఐ.టి.సెక్టార్‌లో మౌలిక సదుపాయాలు లేకుండా income generation ఉండదు. ఇదే పద్ధతిలో వెళతాము. అందువల్ల, మనం ఎట్టి పరిస్థితుల్లో మన రాష్ట్రానికి ప్రత్యేక హోదాను మనం సాధించవలసి ఉంది.

నిన్ననే కేంద్రమంత్రి శ్రీ సుజనాచౌదరిగారు మన రాష్ట్రానికి కేంద్రం రూ. 10 వేలకోట్ల ఆర్థికసాయం అందిస్తున్నట్లుగా చెప్పారు. I have seen the statement of Finance Minister. దీనిగురించి అక్కడకు వెళ్లి ఎవరో ఒక అధికారితో మాట్లాడడం, ఇక్కడకు వచ్చి ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి మనకు అంత వస్తుంది, ఇంత వస్తుందని చెప్పడం జరుగుతోంది. ప్రజల్లో దీనివల్ల కొంత కన్‌ఫ్యూజన్ కూడా ఏర్పడుతుంది. Therefore, there should be only one Authority. వాస్తవానికి ఆర్థికశాఖామంత్రిగారు మనకు ఎన్ని నిధులు వస్తాయని చెబుతారు. ప్రతి ఒక్కరూ దాని గురించి మాట్లాడుతున్నారు. నేను వారిని తప్పు పట్టడంలేదు. మనకు రూ. 10 వేలకోట్లు

రావడానికి అవకాశమే లేదు. ఆర్థికశాఖామంత్రి కన్నా వారికి బాగా తెలుసా? ప్రెస్ ముందుకు రావడం ఏదో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం బాగాలేదు. కరెక్ట్ పిక్చర్, కరెక్ట్ ఫిగర్ ఉంటే మనం వర్కవుట్ చేస్తాము.

నాకు తెలిసి మన రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వకున్నా అటువంటి ఆర్థిక సాయం మనం తెచ్చుకుంటామని చెప్పడం జరిగింది. The State of Andhra Pradesh will be able to access annual special grant from the Government of India, that should be made available to special categories. ఉదాహరణకు, ప్రతి రూ. 100 లలో, రూ. 30 లు ప్రత్యేకహోదా కలిగిన రాష్ట్రాలకు, మిగిలిన 70 శాతం నిధులు ఇతర రాష్ట్రాలకు కేటాయించడం జరుగుతుంది. ఈ 30 శాతంలో 90 శాతం స్పెషల్ స్టేటస్ వస్తే మనకు గ్రాంటుగా వస్తుంది. స్పెషల్ స్టేటస్ వల్ల మనకు ఎంత ప్రయోజనం ఉన్నదో ఒక్కసారి ఆలోచించమనండి. Even externally aided Projects విషయంలో కూడా వేరే దేశాలనుంచి మన రాష్ట్రంలో పెట్టడానికి నిధులు తెస్తే, కేంద్రప్రభుత్వం 90 శాతం గ్రాంటుగా ఇస్తుంది. We need not pay for that. 90 శాతం నిధులను మనం తిరిగి కట్టవలసిన అవసరంలేదు. స్పెషల్ స్టేటస్ వల్ల ఇన్ని రకాల ప్రయోజనాలున్నాయి. అందువల్లనే దీని గురించి మనం ప్రాకులాడుతున్నాము. స్పెషల్ స్టేటస్ తెచ్చుకోవడానికి మన రాష్ట్రానికి పూర్తి అర్హత ఉంది. కాబట్టి దానిని మనం తప్పకుండా సాధించుకునే దిశలో ప్రభుత్వం ముందుకు వెళ్లాలని తమరిద్వారా నేను కోరుతున్నాను.

ఆర్థికశాఖామంత్రిగారితో నేను ఉదయం ఒక విషయం గురించి చెప్పాను. 14 వ ఆర్థిక సంఘంలో మనకు అనుకున్నంత ప్రయోజనం కలగలేదు. బడ్జెట్ చూసిన తర్వాత మన ఎకానమీ చాలా ఆశాజనకంగా ఉంది. ఏమీ అంత బాగోనట్లుగా కనిపించలేదు. దీని గురించి ఆర్థికశాఖా మంత్రిగారు చెప్పాలి. నిజంగా అంత బాగున్నదా లేదా వాస్తవంగా మనం ఇబ్బందుల్లో ఉన్నామా? వారు ఇచ్చిన పిక్చర్ మాత్రం బయటి ప్రపంచానికి చాలా బాగుంది. దానికి తగినట్లుగా ముఖ్యమంత్రిగారు కూడా స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు. ఆయన సి.ఐ.ఐ. సమావేశానికి వెళితే ఒక పిక్చర్ ఇస్తారు, ఇక్కడకు వస్తే మరొక పిక్చర్ ఇస్తారు. వారు కరెక్ట్ పిక్చర్ ఇచ్చారా, లేదా అనే దానిలోకి నేను వెళ్లను కానీ మన పరిస్థితులు బాగాలేవని మాత్రం వారు పిక్చర్ ఇచ్చినట్లులేదు. అలా ఇచ్చి ఉంటే, things would have been different అనేది నా అభిప్రాయం అయినా కాకపోయినా, దీనిపై చాలా కథనాలు కూడా వచ్చాయి. Whether Andhra Pradesh has got the capacity to generate the amount instead of Rs.1,80,000. Here, the Finance Minister has shown such a huge amount, it will clearly show that there is a huge deficit. లోటు బడ్జెట్ ఉందని చెప్పారు. ప్రతి అభివృద్ధి చెందే ఎకానమీలో లోటు అనేది ఉంటుంది. దానిలో అనుమానమే లేదు. లోటు లేకుండా బడ్జెట్ ఉండదు. In fact, deficit Budget is also needed. లేకపోతే మనం అభివృద్ధి చెందలేము. నేను దానిని సీరియస్‌గా తీసుకోవడంలేదు. మనం ఇచ్చినటువంటి పిక్చర్ కరెక్ట్ పిక్చరా కాదా అనేటటువంటిది చూడాలి. నేను ఆయనను తప్పుపట్టడం లేదు.

మ. 3.20

అధ్యక్షా, Let him take the House into confidence and admit ఇది పద్ధతిలో వచ్చిందా, లేదా అని. నేను లోతుగా పోవడం లేదు. కొన్ని పాలసీల మీద గవర్నమెంట్‌ని క్లారిటీ

అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారి రిప్లైలో చూశాను, he is more concerned about farming sections. నేను కూడా ఆయనతోబాటు గతంలో పని చేశాను. 1985 నుండి ఇప్పటివరకు వారిని చూస్తే, ఇప్పటికైనా ఆయనకు రైతుల మీద ఇంత అభిమానం కలిగిందంటే నాకు చాలా సంతోషంగా ఉంది, provided if it is genuine.

రాయలసీమ గురించి కూడా చెప్పారు. నేను రాయలసీమ గురించి మాట్లాడాల్సిన అవసరముంది. అధ్యక్షా, మహానుభావులు స్వర్గీయ శ్రీ ఎన్టీ రామారావు గారు ఎన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు మొదలుపెట్టారు! ఆనాడు హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి చెప్పాలంటే, 18 దినాలు చల్లా సుబ్బరాయుడు గారు, కడపలో తెలుగు గంగ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు శివరామకృష్ణయ్య గారింట్లో కూర్చుని ప్రాజెక్టు డాక్యుమెంట్ ప్రిపేర్ చేసుకుని వచ్చారు. అప్పుడు, పెద్దాయన అందర్నీ పిలిపించి డిస్కస్ చేశారు. I don't know. మరిప్పుడు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, అందర్నీ పిలిపించి మాట్లాడుతున్నారో, లేదో నాకు తెలియదు గానీ, శ్రీ ఎన్టీ రామారావు గారు మాత్రం ఆ రోజున అందర్నీ పిలిపించి డిస్కస్ చేశారు. That is the Great quality of Sri.N.T. Rama Rao Garu. He appears to be a dictator, but he is more democratic. మహానుభావుడు ప్రతి ఒక్కర్నీ మాట్లాడించే వాడు. మా అభిప్రాయాలన్నీ తీసుకున్న తరువాత ఆయనేమన్నారంటే – అనంతపురంకు ఇచ్చే నీళ్లు కె.సి.కెనాల్‌కు ఇస్తాను బ్రదర్. ఆ ఆట్టిట్యూట్ డిఫరెంట్‌గా ఉంది. వాళ్లు మళ్లా తుంగభద్ర నుండి తీసుకోవాల్సి వస్తుంది. మీరు కావాలంటే శ్రీశైలం నుండి తీసుకోండి అనంటే, మా అందర్నీ కూర్చోబెట్టి రెండు రోజులు డెలిబరేషన్స్ చేసి, నచ్చజెప్పి అనంతపురంకు నీళ్లు ఇచ్చేశారు. తరువాత, డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చాక జీఓ ఇచ్చారు. మీరు జీఓ ఇవ్వకండి అన్న గారూ, మాకు ఇబ్బంది వస్తుంది, కాంగ్రెస్ నాయకులంతా రోడ్ల మీదకు వస్తారు అని మేము తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు చెప్పాము. ఆయన అట్లాగే చేశాడు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే, కాంట్రవర్సీ రాకుండా చేసిన ప్రయత్నం. మేము అప్పుడెక్కడ ఉన్నాము, ఇప్పుడెక్కడున్నాము, మా లిమిటేషన్స్ ఏమిటి, పాజిటివ్ ఏది, నెగటివ్ ఏది అన్నవి రెండూ చెబుతున్నాము. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే – ఆనాడు హక్కుపూర్వకంగా కడప, కర్నూలు జిల్లాలకు రావాల్సిన 10 టిఎంసీల నీటిని అనంతపురం జిల్లాకు ఇచ్చారంటే, ఆయనకు ఎంత ఖలేజా ఉందో చూడండి. ఆయనకు కాన్ఫిడెన్స్ ఉంది. అందువల్ల అందర్నీ కన్విన్స్ చేశారు. ఆ పద్ధతుల్లోనే ప్రయాణం చేయమని నేటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి కూడా చెబుతున్నాను. మీరు కావాలంటే అందర్నీ పిలిపించి మాట్లాడండి. మాకేమన్నా సమస్యలుంటే మేము చెబుతాము. ప్రభుత్వానికి కన్‌స్ట్రెయింట్స్ ఏమన్నా ఉంటే మాకు చెప్పండి. దానివల్ల వయామీడియాగా ముందుకు వెళదాం. అంతేతప్ప, ఏకపక్షంగా నిర్ణయాలు చేస్తే అవి ఆచరణసాధ్యం కాదు. ఇప్పుడు ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారినే చూడండి. భూసేకరణకు సంబంధించి ఆర్డినెన్స్‌లు పాస్ చేయించడానికి అందరి తలుపులు తడుతున్నారు. అంత మెజార్టీ వచ్చి కూడా అలా చేయాల్సొస్తోంది. పార్లమెంటరీ డెమోక్రసీలో ఇవన్నీ తప్పవండీ. ఫ్లోర్ మేనేజ్‌మెంట్–ఫ్లోర్ కోఆర్డినేషన్, ఇచ్చుకోవడం– పుచ్చుకోవడం, ఇంకా కొన్ని అమెండ్‌మెంట్స్ వంటివన్నీ ఉంటాయి.

సార్, ఒక్క విషయాన్ని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన అవసరముంది. కంటిన్యూయస్‌గా, irrespective of the Government యావరేజ్‌గా వరి పంట వేస్తే రూ.16,000/– నష్టం వస్తుంది. మా ప్రాంతంలో ఎకరాకు 20 క్వింటాళ్ల పంట వస్తుంది. అంత వస్తే, మా ప్రాంతంలో చాలా గొప్ప. అదే గోదావరి జిల్లాల్లో అయితే 40 నుండి 42 క్వింటాళ్లు కూడా

వస్తుంది. తమాషా ఏమంటే – ప్రభుత్వమే కేంద్రానికి బోనస్ ఇవ్వాలని రికమెండ్ చేస్తుంది. క్వింటాలుకు రూ.2200/– ఖర్చు అయితే, కేంద్రం రూ.1400/– మద్దతు ధర ప్రకటిస్తుంది. అంటే, క్వింటాలుకు కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్‌లో రూ.800/– నష్టం వస్తుంది. 20 క్వింటాళ్లు యావరేజ్‌గా తీసుకున్నా, ఎకరా వరికి రూ.16,000/– నష్టం వస్తుంది. అదే, షుగర్ కేన్‌కు ఐదారేళ్ల నుండి టన్నుకు రూ.2000/– పైచిలుకు ఉంటోంది. అది పెంచలేదు. ఇప్పుడేమన్నా ఆలోచించారేమో! షుగర్ కేన్ పండించాలంటే ఎకరాకు రూ.3000/– ఖర్చవుతుంది. ఈ విధంగా వెయ్యి రూపాయలు మెట్రిక్ టన్నుకు నష్టం. తెలంగాణా రాష్ట్రంలో రూ.350 మొన్ననే బోనస్‌గా అనౌన్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా రాలేదు. ఆ డీటేల్సులోకి పోకుండా, నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చాలాసార్లు రైతు సంక్షేమం కోసం, స్వామినాథన్ కమీషన్ రిపోర్టును అమలు చేయాలని అన్నారు. అందులో మొదటి రికమెండేషన్ ఏమంటే – Government should pay 1½ times the cost of production to the farmer అని చెప్పారు. మీరు దయచేసి, ఆ నిర్ణయం తీసుకోండి. మీరు ఇంతకన్నా రైతులకు చేసే మేలేముంది? My request to the Government is; if you are genuinely interested in the farming community, మీరు తప్పకుండా ఈ నిర్ణయం తీసుకుని రైతాంగానికి మేలు చేయాలనేది నా సూచన. కంటిన్యూయస్‌గా లాసెస్ వస్తున్నాయి. ఈ రోజు నేను ఎక్కువగా లోన్ వెయివర్ అంశాన్ని చెప్పదల్చుకోలేదు. ఇలాంటి పరిస్థితుల్లో లోన్ వెయివర్ గురించి చెప్పేందుకు నాకు నోరు కూడా రావడం లేదు. కానీ, తప్పేమంటే, లోన్ వెయివర్ చేయలేమని తెలిసి కూడా ప్రజలకు మాటలు చెప్పి, మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. అదొక్కటే బాధ.

శ్రీ జి.తిప్పేస్వామి ః (శాసనసభ నియోజక వర్గం) అనంతపురంలో లోన్ వెయివర్ చేశాం కదా? 75 పర్సంట్ చేశాము.

శ్రీ సి. రామచంద్రయ్యః ఏం చేశారు? అనంతపురం జిల్లాకు వెళ్లి చెప్పండి. రూ.50,000 లోపు రుణాలున్న వాళ్లకు 65 శాతం మందికి రుణాలు మాఫీ అయ్యాయి.

శ్రీ జి.తిప్పేస్వామిః అనంతపురం జిల్లాలో 75 శాతం మందికి లోన్ వెయివర్ చేయడం జరిగింది. మీరు అనంతపురం జిల్లాకు వస్తే తెలుస్తుంది.

శ్రీ సి. రామచంద్రయ్యః ఐదేళ్ల తరువాత బ్యాలెన్స్ షీట్ బ్రదర్. ఇప్పుడే కాదు. నా దగ్గర డేటా ఉంది. వ్యాపారస్తునికి బ్యాలెన్స్ షీట్ సంవత్సరానికొకసారి, పొలిటికల్ పార్టీకి ఐదేళ్లు. ఇప్పుడప్పుడే ఎలక్షన్లు లేవు.

అధ్యక్షా, తరువాత నేను రాజధాని విషయం మాట్లాడాలి. క్యాపిటల్‌ని గురించి చెప్పారు. మీరు రాజధాని కోసమని ల్యాండ్స్ తీసుకున్నారు. ల్యాండ్ పూలింగ్ చేశారు. పోలీసుల్ని వాడారు. ఆర్డీఓలను వాడారు. ఎట్లా వాడారో, ఏదో రకంగా భూములు తీసుకున్నారు. ఈ రోజుక్కూడా దాని మీద ఎజిటేషన్ ఉంది. నేను మార్నింగ్ కూడా చెప్పాను. అప్పుడు ఫైనాన్స్ మినిస్టర్ గారు లేరు. The scale of amount, which you are planning to spend on that is a luxury. మీరు రాజధానిని కట్టండి. తరువాత, మనకుండే ఆర్థిక నిధుల్ని దృష్టిలో పెట్టుకుని ఆ పద్ధతుల్లో ముందుకు వెళ్లండి. ఆ తరువాత మీకు ఆర్థిక స్వావలంబన వచ్చిన తరువాత, మీ మేధస్సులో ఏ

విధంగా ఉందో, ఆ పద్ధతుల్లో వెళ్లండి. మేం కూడా కాదనం. కానీ, ఇప్పుడు మీరు ఆ పద్ధతుల్లో ఆలోచించడం లేదే! Let's not build castles in the air. గాలిలో మేడలు కట్టడం మాత్రం మనం వదిలేద్దాము. కొద్దిగా కాళ్లు భూమిపైన పెడదాము. ప్రజల సమస్యలు చూద్దాము. ప్రజలు ఏం అడుగుతున్నారు, వాళ్ల అవసరాలేమిటి అనే ప్రాధాన్యాలు డిసైడ్ చేసి, మనకుండే precious ఫండ్స్‌తో ముందుకు పోదాము గానీ, విలాసాలకు పోవడం మంచిది కాదని నేను ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను.

సిఆర్‌డిఏ విషయానికి వస్తే, భూములిచ్చిన రైతులకు 1000 గజాల రెసిడెన్షియల్ సైటు, 200 గజాల కమర్షియల్ సైటు, కొంచెం రివర్ బెల్ట్‌కు దగ్గరగా ఉండే రైతులకు 450 గజాలు కమర్షియల్ సైటు ఇస్తున్నారు. కోటి రూపాయల విలువుంటుందని నేను అడిగితే అక్కడి రైతులు చెప్పారు. అప్‌ల్యాండ్ ఏరియాస్‌లో కూడా మేము భూములిచ్చే దానికి సిద్ధంగా ఉన్నాము, మాకు కోటి రూపాయలు డబ్బు వస్తుందని అక్కడి రైతులు కొందరు అన్నారు. Sir, what is the financial stability regarding this CRDA? Why don't you guarantee this? Let the Government of Andhra Pradesh guarantee that amount. మీరెవరో ప్రైవేటు పార్టీలతో అగ్రిమెంట్లు ఎంటరయ్యి, డెవలప్‌మెంట్ చేసుకుని, బ్యాంకులకు పోయి లోన్లు తెచ్చుకుని, వీళ్లందరి భూములు మార్ట్‌గేజ్ చేసి, రైతులకు రేపు డబ్బు రాకపోతే వాళ్లకు ఎవరు దిక్కు? మీరొక్కసారి ఆలోచన చేయండి. వాళ్లకేదన్నా చట్టపూర్వకంగా ఒక హక్కు వచ్చేలా చేయండి. Let the Government guarantee that amount. ఐదేళ్ల తరువాత మీకు ఇంత అమౌంట్ వస్తుందని గానీ, మీకు కోటి రూపాయలు ఇంత కాలం తరువాత మీకు వస్తుందని గానీ, Let the Government of India underwrite it. లేకపోతే, దీనికి శాంక్టిటీ ఏముంది? పాపం అన్యాయంగా వాళ్ల భూముల్ని తీసుకుని, లేదా మీరేదో పేపరిచ్చి ఆ పేపర్‌ని భద్రంగా పదేళ్లు పెట్టుకోమని చెబితే, వాడు బ్రతుకుతాడో, చస్తాడో, లేక వాళ్ల కొడుకులకే పోతుందో అది వేరే విషయం. But, how to enforce that right? CRDA is only a small Company that you have promoted. ప్రభుత్వం సృష్టించిన ఇటువంటి కంపెనీలు ఎన్ని ఫైనాన్షియల్‌గా డోల్ డ్రమ్స్‌లో లేవు. చాలానే ఉన్నాయి. In the interest of the farmers, రైతుల ప్రయోజనాలను మీరు దృష్టిలో పెట్టుకుని, గ్యారంటీ ఇవ్వండి. ఒక్కసారి ఆ విషయాన్ని కూడా మీరు ఆలోచించండి.

మ. 3.30

ప్రభుత్వం వారు సిన్సియర్‌గానే ఉన్నామంటున్నారు. వాళ్లు ఆ రకంగా బెనిఫిట్ అవుతారని మీకు తెలుసు. మీరు చెబుతున్నారు. వాళ్లకు గ్యారెంటీ ఇవ్వండి. కేంద్రప్రభుత్వంను అండర్ రైట్ చేయమనండి. ఎజిటేషన్స్ సగం తగ్గిపోతాయి. ఎక్కడ మెజర్స్ తీసుకుంటే వివాదాలలోకి పోకుండా ఉంటామో దానిని అమలు చేయండి. వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం 365రోజులు ఇస్తామన్నారు. అది ఎంతవరకు అమలు చేస్తారనేది తెలియాలి. అది ఇంప్లిమెంట్ చేసినప్పటికీ, ఒక రైతు కూలీ రోజుకు నాలుగైదు వందల రూపాయలు సంపాదిస్తున్నాడు. It is not an exaggeration. అంత affiliate farming జరుగుతోంది. నేను ఎక్కడా చూడలేదు. అది రూరల్ ఏరియా కాదు. అర్బన్ ఏరియా. అర్బన్ ఏరియాలో ఉపాధి హామీ పథకం అమలు జరుగుతుందా? అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్‌కు, మిగతావాళ్లకు డిస్క్రిమినేషన్ ఉంది. I have referred a Supreme Court Order recently, compensation that is being paid to the assigned lands and the patta holders, there should not be any discrimination. ఇది ఈ మధ్యనే

దాదాపు ఒక సంవత్సరం క్రితం వచ్చింది. అక్కడ భూమి విలువ కోటి రూపాయల నుండి నాలుగు కోట్ల రూపాయల వరకూ ఉంది. మీరు నాలుగైదు ప్రాంతాలు రాజధానికి అనుకూలంగా ఉన్నాయని ప్రకటించారు, ఆ ప్రాంతాలన్నింటిలో కూడా భూమి విలువ విపరీతంగా పెరిగిపోయింది, ఆ ప్రాంతాలలో వాళ్లు కొని పెట్టుకున్నారు. రాజధాని రాని ప్రాంతాలలో మళ్లీ ధరలు పడిపోయాయి. కొన్నవాళ్లు నష్టపోయి, వారి తంటాలేవో వాళ్లు పడుతున్నారు. రిజిస్ట్రేషన్ విలువ రూ. 4 లక్షల నుండి రూ.6 లక్షల వరకూ ఉంది. గత నాలుగు నెలల నుండి ట్రాన్సాక్షన్స్ జరుగుతున్నాయి. కోటి రూపాయల నుండి నాలుగు కోట్ల రూపాయల వరకూ జరుగుతున్నాయి. మాకు వచ్చిన సమాచారం కరెక్ట్‌గా లేదు, రికార్డ్స్ మా దగ్గర లేవు, రూ. 10 నుండి 12వేల కోట్ల రూపాయలు ఈ నాలుగు నెలల్లో జరిగాయనేది subject to correction. మరి ప్రభుత్వం ఎంత స్టాంప్ డ్యూటీ పోగొట్టుకుంది? రాష్ట్రానికి నిధులు లేవని ఒకప్రక్క మనం ఇబ్బంది పడుతున్నాము. 7 నుండి 8 శాతం వరకూ స్టాంపు డ్యూటీ ఉంటే మనం ఎంత స్టాంపు డ్యూటీ పోగొట్టుకున్నాము? ఇదంతా ఎవరికోసం చేశారు? రెండవది కోటి రూపాయలే వేసుకుంటే రూ. 96లక్షల బ్లాక్ మనీని ప్రోత్సహించారు. You have generated black money. ఈ రూ. 12వేల కోట్లలో more than 90 per cent నల్లధనంను బయటకు తెస్తామని కేంద్రప్రభుత్వ కాబినెట్ అమోదించి పార్లమెంటుకు పంపించింది. మనం ఇక్కడ చూస్తే నల్లధనాన్ని జనరేట్ చేస్తున్నాము. Are we not deserved to be punished even the Government? మనం ఇది చేయవచ్చా? ఒక తప్పుని కప్పిపుచ్చుకోవడానికి చాలా తప్పులు చేయాల్సి వస్తుంది. Let us not do the mistakes. ట్రాన్స్‌పరెంట్‌గా ఉండండి. ఎవరు అడ్డుపడుతున్నారు. మేము ఏం చేసినా ప్రజలు ఒప్పుకుంటారనే delusion లో మీరు ఉన్నారు. మీరు చేసేదేదో ట్రాన్స్‌పరెంట్‌గా చేయండి. మేమేమీ అడ్డుపడలేదే? మీరు పోలీసులను పెట్టి కవాతులు నడిపినా కూడా మేము అడ్డుపడలేదు. అక్కడ తోటలు కాల్చి మూడు నెలలు గడచినప్పటికీ ఇంతవరకూ ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయలేదు. నిందితులను అరెస్ట్ చేయలేదు. దానిని బట్టే ఇది ఎవరు చేశారో తెలిసిపోతుంది. భూమిని తీసుకోవడానికి ఇన్ని exercises చేసి, ఆర్మీ, పోలీసుల కవాతులు కట్టారు. ప్రతీరోజూ ఇలా జరుగుతున్నదని నాకు ఫోన్ కాల్స్ వస్తున్నాయి. ఎందుకు ఇవన్నీ? Most imprudent, in-experienced persons ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలు ఇవన్నీ. దయచేసి ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాను, మంచి సలహాలు, ప్రాక్టికల్‌గా ఆలోచించేవాళ్లను దగ్గర పెట్టుకుని వాళ్ల సలహాలు తీసుకోండి. ఒక చిన్న కథ చెబుతాను సార్. I should be allowed, with the permission of the Finance Minister. సార్, మహాభారత యుద్ధం ముగిసిన తరువాత అంపశయ్య పైన భీష్ముడు ఉంటాడు. భీముడు దుర్యోధనుడిని చంపేస్తాడు. యుద్ధం ముగుస్తుంది. అర్ధరాత్రి కృష్ణుడు ధర్మరాజుని భీష్ముని వద్దకు తీసుకువెడతాడు.

మిస్టర్ ఛైర్మన్ః భీష్ముడు చెప్పాడు కానీ చేయలేదు.

శ్రీ సి. రామచంద్రయ్య ః నేను చెప్పకముందే మీరు చెప్పేస్తే ఎలా సార్? భీష్ముడిని కృష్ణుడు అడుగుతాడు సార్.

మిస్టర్ ఛైర్మన్ః అందరికీ తెలిసిన స్టోరీనే అది. భీష్ముడు చేయడు కానీ, అందరికీ చెబుతాడు.

శ్రీ సి. రామచంద్రయ్య : కృష్ణుడు భీష్ముడి దగ్గరకు వెళ్లి నువ్వు మూడు తరాలు రాజ్యపరిపాలన చేశావు, నీమనవడు చక్రవర్తి అవుతున్నాడు ఎలా పాలించాలో చెప్పు అని అడిగితే, అందుకు భీష్ముడు నీకు తెలియనిది ఏముంది అని అన్నాడు. అందుకు కృష్ణుడు నాకు తెలుసు కానీ నీ అంత అనుభవంతో తెలియదని చెబుతాడు. అనుభవంతో తెలిసినది చాలా విలువైనది. భీష్మునికి చాలా అనుభవం ఉంది కాబట్టి ధర్మరాజుకి రాజధర్మాల గురించి చెప్పమంటాడు. అప్పుడు ఒక రాజు యుద్ధాలు వచ్చినప్పుడు ఎలా ఉండాలి, తన కింద పనిచేస్తున్న ఉద్యోగులకు ఏ విధంగా జీతాలు ఇవ్వాలి, కరువు వచ్చినప్పుడు ఏం చేయాలనేది అన్నీ భీష్ముడు వివరిస్తూ, చివరగా ఒక సలహా ఇస్తాడు. నీ మంత్రివర్గంలో నలుగురిలో కనీసం ఒక్కడైనా నీ అభిప్రాయానికి 'నో' అని చెప్పగలిగే ధైర్యం ఉన్నవాడిని తీసుకోమని చెబుతాడు. అటువంటి వారే నిజమైన సలహాలు ఇస్తారు. సలహా ఇస్తే పనిష్ చేస్తారనే భావన ఉన్నవాడు నిర్భయంగా చెప్పలేడు. I don't admit that there is lack of talent in the Cabinet వాళ్లు ఫ్రీగా చెప్పగలిగే వాతావరణం ఉండాలి. మీరు delegate చేయండని ముఖ్యమంత్రి గారికి చెప్పాను. అందుకు ఆయన నేను ఫుల్‌గా delegate చేశానని చెప్పారు. గౌరవసభ్యులు శ్రీ రామకృష్ణుడు లాంటి అనుభవజ్ఞులు ఉన్నారు. ఏం చేస్తే బాగుంటుంది, ఏం చేస్తే బాగోదనే విషయం తెలుసు. సార్ గవర్నమెంట్ పాలసీల గురించి నాకు ఎక్కువగా తెలియదు. ముఖ్యమంత్రి గారు ఏది చెబితే అది పాలసీగా ఉంటుంది. What is our policy on categorization? ఏం ఆలోచిస్తున్నారు? ఇంతకుముందు మీరు చేసినదానికి కొన్ని ఇబ్బందులు వచ్చాయి. నాకు ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్స్ చూస్తే చాలా ఆశ్చర్యంగా ఉంది. He was strong supporter of family planning. మనం వెల్త్‌ని ఎంతగా జనరేట్ చేసినప్పటికీ పాపులేషన్ పెరిగిపోతోంది. కాబట్టి షేరింగ్‌లో తక్కువ వస్తోంది. పాపులేషన్ కంట్రోల్ చేయమని గతంలో చెప్పారు. ఈ మధ్య బిడ్డల్ని ఎక్కువగా పుట్టించండని చెబుతున్నాడు. Is it the policy of the Government? మొన్న ముఖ్యమంత్రిగారు ఒక పెళ్లికి వెళ్లారు. నేను కూడా అక్కడే ఉన్నాను. కానీ ముఖ్యమంత్రిగారి ఎదుట పడలేదు. ఎక్కడ ఎదురుపడితే పలకరిస్తారో మీడియావాళ్లు ఏదో ఒకటి రాస్తారని భయపడి వెనకనే ఉండిపోయాను. రాజకీయ వారసత్వం ప్రోత్సహించాలంటున్నారు. ఇది ఏం స్టేట్‌మెంట్‌సార్? ముఖ్యమంత్రిగారి నుండి ఇటువంటి స్టేట్‌మెంట్‌లు రావచ్చా ? మీరే ఆలోచించండి. ఫైనాన్స్ మినిస్టర్‌గారు దీనికి సమాధానం చెప్పలేరు. వారిని ఎక్కువగా ఇబ్బంది పెట్టదలచుకోలేదు. సార్ ultimate గా ఒకటే చెప్పదలచుకున్నాను. It's not a criticism. Unless you involve all the people, all the political parties and all the stake holders in the development process, your Government will never be an inclusive Government. మీరు తప్పకుండా చేయమని సలహా ఇస్తున్నాము.

గౌరవసభ్యులు పట్టిసీమ గురించి చెప్పారు. రాయలసీమకు నీళ్లు ఇస్తామంటే మేము ఎందుకు వద్దంటాము? నీటికోసం యుద్ధాలు చేసి, రోడ్లమీద పడుకున్నవాళ్లం. 26 రోజులు శ్రీ రమణా రెడ్డి గారు హంగర్ స్ట్రైక్ చేస్తే రాయలసీమ అంతా తిరిగాము. అప్పుడు పెద్దాయన పంపించి విత్‌డ్రా చేయించమంటే చాలా ఫోర్స్‌ఫుల్‌గా విత్‌డ్రా చేయించిన సంఘటనలున్నాయి. నీళ్లు ఇస్తామంటే మేము వద్దనం. కానీ you have to prove your bonafides ప్రాక్టికల్ గా ఇంప్లిమెంట్ అవుతుందో కాదో చూడండి. పోలవరం పూర్తయ్యే లోపల మీకు పట్టిసీమ పూర్తి చేస్తానన్నారు. పోలవరం పూర్తి చేయడానికి అడ్డంకులు వస్తాయని సలహా ఇస్తుంటే రాయలసీమకు నీళ్లు ఇస్తామంటే వద్దంటారేంటి అంటున్నారు. మేము వద్దని చెప్పం. నాలుగుచుక్కలు వచ్చినా కూడా తీసుకుంటాము. అటువంటి పరిస్థితిని పొరపాటున కూడా మీరు అనుకోవద్దు. కానీ నేను

ఎక్కువగా కాంట్రవర్సిలోకి పోదలచుకోలేదు. What is the amount that has been spent during Babu's regime? గాలేరు-నగరి, హంద్రీనీవాకు ఎంత ఖర్చుపెట్టారు? రూ. 25కోట్లు కూడా ఖర్చుపెట్టలేదు. తరువాత 10 సంవత్సరాలలో వందల కోట్లు ఖర్చు పెట్టారు. లింకేజెస్ ఉన్నాయి, బాటిల్‌నెక్స్ ఉన్నాయి. మీరు ఇవన్నీ పూర్తి చేసినప్పటికీ పోతిరెడ్డిపాడు డౌన్ స్ట్రీమ్‌కు నీళ్లు ఎలా వస్తాయి? వస్తాయంటే మనం నమ్మగలుగుతామా? కనీసం రూ. 2వేల కోట్లు ఖర్చుపెట్టి లింకేజెస్, రిజర్వాయర్స్ అన్నీ క్రియేట్ చేయకపోతే నీళ్లు ఎలా వస్తాయి? ఉన్న వాస్తవాలు చెబితే రాయలసీమకు వ్యతిరేకం అంటున్నారు. మేము వ్యతిరేకమా? రాయలసీమ మూవ్‌మెంట్‌లోనే మా రాజకీయాలు పుట్టాయి. పెద్దాయన శ్రీ యన్.టి రామారావుగారిని ఆ రోజున అడిగాము. గుడ్డోడికి చూపించి మంచోడు నీళ్లు తెచ్చుకున్నట్లు తీసుకుంటారంటే అటువంటిది మా లైఫ్‌లో జరగనివ్వమని అన్నాం. అప్పుడు ఇచ్చిన కమిట్‌మెంట్స్ ఇవన్నీ కూడా. కాబట్టి ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. రాయలసీమ వాళ్లకు నీళ్లు ఇస్తామని చక్కలిగిలి పెట్టి మీ అజెండా ఏమి ఉందో అది చేసుకుంటూ పోతే ఎలా? మాకు నీళ్లు ఇస్తామంటే తప్పకుండా తీసుకుంటాము. కానీ జరగదు. పోలవరం ప్రాజెక్టును కూడా ఎందుకు డిలే చేస్తారు? దానికి ఎందుకు అడ్డంకులు క్రియేట్ చేస్తారు? అది శాంక్షన్ అయితే ఆటోమేటిక్‌గా మాకు నీళ్లు వస్తాయి. మాకు నీళ్లు ఇవ్వమని అడుగుతున్నాము.

3.40 PM

కానీ రాయలసీమకు నీళ్ళు ఇవ్వడం జరుగదు. జరిగే పోలవరం కూడా ఎందుకు డిలే చేస్తారు. ఎందుకు అడ్డంకులు సృష్టిస్తారు. అది శాంక్షన్ అయితే ఆటోమేటిక్‌గా మా నీళ్లు మాకు వస్తాయి. మాకు ఆ నీళ్లివ్వండని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి నన్నపునేని రాజకుమారి : శుభం పలకరా అంటే ఏదో అన్నాడంట.

శ్రీ సి.రామచంద్రయ్య : శుభమే అమ్మా, శుభం కోసమే బాధ ఇది. మాకు నీళ్లు ఇస్తానంటే మేము ఎందుకు వద్దంటాము.

శ్రీ సింగం బసవపున్నయ్య : సభ్యులు రామచంద్రయ్యకు తెలుగుదేశం మీద సానుభూతి ఉంది.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, బడ్జెటు మీద రిప్లై ఇవ్వడానికి నాకు సమయం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు. నేను సభలో లేకపోయినప్పటికి సభ్యులందరూ సహకరించారు, అంతేగాక గౌరవసభ్యులు సర్వశ్రీ చంగల్‌రాయుడు గారు, పి.జె. చంద్రశేఖర్ గారు, డి.వి సూర్యనారాయణరాజు గారు, యం.వి.యస్ శర్మ గారు, రుద్రరాజు పద్మరాజు గారు, అంగర రామమోహన్ రావుగారు, మేకా శేషుబాబు గారు, ఐలాపురం వెంకయ్య గారు, రెడ్డప్పరెడ్డి గారు, పీరుకట్ల విశ్వప్రసాద్ గారు, సింగం బసవపున్నయ్య గారు, శ్రీమతి పి. శమంతకమణి గారు, శ్రీ ఎం. సుధాకర్ బాబు గారు, వాకాటి నారాయణరెడ్డిగారు, శ్రీ ఎం. గేయానంద్ గారు మరియు శ్రీ సి. రామచంద్రయ్య గారు మాట్లాడారు. నేను లేనప్పుడు వీళ్లందరూ మాట్లాడడం చాలా బాధాకరమైన విషయం. శాసనసభలో బిజినెస్ ఉండడం వల్ల నేను రాలేక పోయాను. కాకపోతే వాళ్లందరూ మాట్లాడిన విషయాలు నా దగ్గర ఉన్నాయి. ఇంచుమించు రామచంద్రయ్య గారు భోజనానికి ముందు ఏమి మాట్లాడారో తెలియదు గానీ,వాటిలో కూడా రెండు విషయాలు

ఉన్నాయి. పోస్ట్‌లంచ్‌లో నేను కూడా ఉన్నాను. చాలా విషయాలు మాట్లాడారు. దీనిలో ప్రధానంగా చూసినట్లయితే స్టేట్ ఫైనాన్సెస్‌లో రామచంద్రయ్యగారు కూడా ఆడిటర్. సభ్యులందరూ కూడా చాలా నిబ్బరంగా చెప్పడం జరిగింది. స్టేట్ ఫైనాన్స్‌లో కూడా చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. మేమే కాకుండా సభ్యులు రామచంద్రయ్య గారు కూడా చెప్పాలి. నాన్ ప్లాన్ రెవెన్యూ గ్యాప్ ఎద్దైతో ఉందో, ఎందుచేతంటే అది భారత ప్రభుత్వానికి చేశాము. అదేవిధంగా పద్నాలుగవ ఆర్థిక సంఘానికి కూడా చేశాము. యూనియన్ గవర్నమెంటుకి కూడా చేశాము. అదేవిధంగా చేసే ముందు అన్ని లెక్కలు వేస్తారు. నేను లెక్కలు వేయకపోవచ్చు కాని, డిపార్టుమెంటు వారందరూ కలిసి డిటేల్డ్‌గా స్టడీ చేసిన తరువాత చేస్తారు. ఇక్కడ మూడు స్టేజీలు ఉన్నాయి. ఇచ్చింది కరెక్టా, ఫైనాన్స్ ఇబ్బందుల్లో ఉందా? లేదా? అని ఎల్‌ఒపి రామచంద్రయ్య గారు అడిగారు. అలాంటి అనుమానం అన్ని ప్రతిపక్షాలకు కూడా వస్తుంది. ఎందుకంటే మేము ఏమీ లేదని భారతప్రభుత్వం దగ్గర బీద అరుపులు అరుస్తున్నామన్న అనుమానం అందరికీ వస్తుంది. అటువంటి అనుమానాలు ఎవరికి ఉండవలసిన అవసరం లేదు. ఎందుచేతనంటే finance are finance. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండే లెక్కలు మేము చేస్తాము. కేంద్రప్రభుత్వంలో ఉండే పద్ధతిలో కేంద్రప్రభుత్వం వారు చేయవచ్చు. అదేవిధంగా 14 వ ఆర్థిక సంఘం చేయాలంటే అదే చేయవచ్చు. ఒకటి, రెండు అక్కడక్కడ తేడా ఉండవచ్చుకానీ, by and large whatever I have stated that should be given. అనేది మా వాదన. రెవెన్యూ గ్యాప్ ఏదైతే పదిహేను వేల కోట్లు ఉందో, అది మేము వచ్చిన తరువాత చూపింది కాదు. బహుశా ఇది సభ్యులు రామచంద్రయ్య గారి ప్రభుత్వ హయాంకి, గవర్నరు గారి పరిపాలనకు మధ్య వచ్చింది. ఈ నాన్‌ప్లాన్ రెవెన్యూ ఉందనే విషయం గురించి గవర్నరు గారు అప్పుడే భారతప్రభుత్వానికి కూడా రాశారు. గవర్నరు గారి పరిపాలనలో ఉన్న ఫిగర్‌నే మేము ఇప్పటికి కూడా ఫాలో అవుతున్నాము. That is one clarification. అందుచేత మాకంటే ఎక్కువ సభ్యులు రామచంద్రయ్యగారికే దాని గురించి తెలుసుండాలి. ఎందుకంటే వారి ప్రభుత్వ హయాంలో నుండి వచ్చిన ఫిగర్లే అవన్నీకూడా. కాంగ్రెస్ పార్టీ పాలనకు, తెలుగుదేశం పార్టీ పాలనకు మధ్య గవర్నరు పరిపాలన ఉంది. అందుచేత గవర్నరు పరిపాలనలో ఉన్న దానినే 14 వ ఆర్థిక సంఘానికి, భారతప్రభుత్వానికి expose చేశాము. వాళ్లు మాకు ఇవ్వాల్సి ఉంది. ఇస్తే మేము జాగ్రత్తగా చేసి, ఆర్థికంగా గాలి పీల్చుకుంటామని చెప్పడం జరిగింది. ఇదంతా రాష్ట్ర విభజన వల్ల వచ్చిన బాధ. రాష్ట్రం కలిసి ఉంటే వేరే విధంగా ఉండేది. కలిసి ఉన్నప్పుడు మనది సర్‌ప్లస్ స్టేట్. నాకు తెలిసినంత వరకు దాదాపు 1990 లో మాత్రమే మనది సర్‌ప్లస్ స్టేట్. తరువాత ఇంచుమించు, 2002,2003 వరకు ప్రభుత్వానికి ప్రాబ్లమ్స్ ఉండేవి. తరువాత సర్‌ప్లస్ బడ్జెటులోకి వచ్చింది. సర్‌ప్లస్ బడ్జెటులోకి వచ్చిన తరువాత చాలా కాలం వరకు సర్‌ప్లస్‌లోనే ఉంది. రాష్ట్రవిభజన జరిగిన తరువాత తెలంగాణా రాష్ట్రంలో సర్‌ప్లస్ బడ్జెటుఉంది, ఆంధ్రలో డెఫిసిట్ బడ్జెటు ఉంది. అందుచేత ఇవన్నీ కూడా గవర్నరు పరిపాలనలో estimate చేశారు. గవర్నరు పరిపాలనలో ఉన్న ఫిగరే ఈ 15 వేల కోట్ల పై చిలుకు ఈ నాన్‌ప్లాన్ రెవెన్యూ గ్యాప్. దానినే భారత ప్రభుత్వానికి చేశాము. ఇది మాకు ఇస్తే వెసులుబాటు ఉంటుందని చెప్పాము. దానిని ఎందుకు ..... చేశామంటే రి ఆర్గనైజేషన్ యాక్ట్ 2014లో స్పష్టంగా నాన్‌ప్లాన్ రెవెన్యూగ్యాప్ ఎంతవుంటే, అంత ఇస్తామని చెప్పారు కాబట్టి వాళ్లకు ఆ రోజు గవర్నరు గారు ప్రెజెంట్ చేశారు, మేము దానినే ప్రెజెంట్ చేశాము. కానీ ఇప్పటి వరకు కూడా పెద్దగా మార్పు ఏమీ రాలేదు. మేము ఇచ్చిన ఫిగర్ ఎప్పటి నుంచో ఉంది. కానీ 14 వ ఆర్థిక సంఘానికి ఒక ఫిగర్ ఉండవచ్చు, భారతప్రభుత్వానికి ఒక ఫిగరు ఉండవచ్చు, లేకపోతే ఎక్కువ ఇవ్వవలసి వస్తుందని కూడా వాళ్లు తక్కువ చేయవచ్చు, అవన్నీ వేరే విషయాలు. కానీ రాష్ట్రప్రభుత్వంలో ఉన్న పద్ధతి ప్రకారం మనకు ఉన్న ఇబ్బందులను ప్రాజెక్టు

చేయడం జరిగింది, ఇది గవర్నరు పరిపాలనలో జరిగింది మా ప్రభుత్వంలో కాదు. రెండవది వచ్చేప్పటికి ఈరోజు పరిస్థితి చూస్తే ఇప్పటికే డెఫిసిట్‌తో ప్రారంభించాము. అదే డెఫిసిట్‌తో 2014-15 బడ్జెటులో కూడా ప్రెజెంటు చేశాము. ఆరోజు కంబైండ్ రాష్ట్రంగా ఉండడం వల్ల దానిలో రెండు నెలలు include అయింది. దానితో కొంచెం ఫిగర్లు ఎక్కువగా కనబడతాయి. ఈ సంవత్సరానికి మొత్తం 100 శాతం బడ్జెటుని ఈ పదమూడు జిల్లాలకు మేము ప్రవేశపెట్టాము. ఇంతకుముందు కూడా మేము బడ్జెటు ప్రవేశపెట్టాము కాబట్టి మేము దాన్ని చాలా ప్రాక్టికల్‌గా పరిశీలించాము. మాకు విడిపోవడం వల్ల వచ్చిన ఇబ్బందులు తరువాత మనకు రాబోయే ఇబ్బందులను బేరీజు వేసుకుని, ప్రాక్టికల్‌గా ఉండాలనే ఉద్దేశంతో నాన్‌ప్లాన్ expenditure ఏదైతే ఉందో దానిని తగ్గించుకోవాలని చూశాము. దానిలో దాదాపు ఏడుశాతం వరకు నాన్‌ప్లాన్ expenditure తగ్గించాము. అందువల్ల మాకు కొంచెం సేవింగ్ వచ్చింది. అదేవిధంగా రెవెన్యూ expenditure ని కూడా తగ్గించాము. ఎందుకంటే మిగతా దుబారా ఖర్చులన్నీ తగ్గించమని సెక్రెటరీలందరికి చెప్పడం జరిగింది. వాళ్లు కొంత ప్రపోజల్ ఇచ్చారు. మేము కొంత తగ్గించాము. ఎందుకంటే ఉన్నదానితో సర్దుకోవాలనే ఉద్దేశంతో నాన్‌ప్లాన్ expenditure లో ఏడుశాతం అలాగే రెవెన్యూ expenditure లో రెండు శాతం తగ్గించుకోవడం జరిగింది.

మ. 3.50

దీని వలన సమస్య ఎక్కడ వస్తుందంటే ప్లాన్ ఎక్స్‌పెండీచర్ దాదాపు పెరిగింది. అదే విధంగా capital expenditure కూడా పెరిగింది. ఇవి దాదాపు రూ.1013వేల కోట్లు ఈనాడు బడ్జెట్‌ను తయారు చేసాము. దీంట్లో రెవెన్యూ లోటును చూస్తే 1.21శాతం మొత్తం జి.ఎస్.డి.పిలో వచ్చింది. అదే విధంగా fiscal deficit చూసినట్లయితే 3శాతం మొత్తం జి.ఎస్.డి.పిలో వచ్చింది. అదే విధంగా debt లో చూసినట్లయితే 25 శాతం జి.ఎస్.డి.పిలో రావడం వచ్చింది. అందుచేత ఈ రోజు fiscal discipline కావాలి రామచంద్రయ్య గారికి బాగా తెలుసు.

డా. ఎం. గేయానంద్ః 7 శాతం కట్ చేశాము అని అంటున్నారు. అవి ఎక్కడ ఖర్చు చేయడం జరిగింది.

శ్రీ యనమల రామకృష్ణుడుః మాకు ఎక్కడ వెసులుబాటు ఉంటే అక్కడ కట్ చేసాము. జీతాల మీద కట్ చేయలేదు. ప్రజల మీద కట్ చేయలేదు. పింఛన్ల మీద కట్ చేయలేదు. ఇచ్చినటువంటి 2 సంవత్సరాల extension of service మీద కట్ చేయలేదు. ఉద్యోగులకు ఇచ్చినటువంటి 42శాతం మీద కట్ చేయలేదు. ప్రజలకు ఎక్కడ అవకాశం ఉంటే ప్రభుత్వానికి వెసులు బాటు ఉన్న చోట కట్ చేసాము. తప్పకుండా దానికి మేము capital expenditure ఖర్చుపెడుతున్నాము. అదే విధంగా plan expenditure ఖర్చుపెడుతున్నాము. ఉదాహరణకు మీకు Administrative expenditure ఏదైతే ఉందో దాంట్లో చాలా వరకు కట్ చేసాము. అదే విధంగా టాక్స్ collections ఎక్కడైతే ఎక్కువగా ఉంటే అక్కడ కట్ చేసాము. These are the two examples. అందుచేత ప్లాన్‌ను పెంచుకోగలిగాము. Capital expenditure ను పెంచగలిగాము. అందుచేత fiscal discipline లేకపోతే భవిష్యత్తులో సమస్య ఉంటుంది. భవిష్యత్తులో అన్నింటికి కూడా మనకు అడ్డంకులు వస్తాయి. ఎందువల్ల అంటే మనకు investments కూడా రావు . అందుచేత బయట చూసేటప్పటికి వీళ్ల గ్రోత్ ఎలా ఉంది. ఇప్పుడు ఈ రోజున జి.ఎస్.డి.పి గ్రోత్ చూస్తే మనకు 7.21 శాతం ఉంది. 2004-2005 ప్రకారం చూస్తే 7.21 శాతం ఉంది. అదే

విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చూస్తే 7.4శాతం ఉంది. ఇది according to the new series. మేము న్యూ సిరీస్‌కి అప్లై చేశాము. ఆ మెథడాలజీ మాకు వచ్చినట్లైతే మా ఎక్స్‌పెక్టేషన్ ప్రకారం దాదాపు 8.4 శాతానికి గ్రోత్ రేటు ఉండవచ్చు. ఇది కేంద్రప్రభుత్వం కంటే ఎక్కువ ఉండవచ్చు. గ్రోత్ రేట్‌ని, ఫిస్కల్ డెఫిసిట్‌ని మెయింటెన్ చేయాలి, ఎఫ్ఆర్‌బిఎమ్ పరిధిలో ఉంటేనే ఫిస్కల్ పారామీటర్స్ కరక్ట్‌గా ఉన్నాయనే అర్థం వస్తుంది. అదుంటేనే ఇన్వెస్ట్‌మెంట్స్ మనకు రావడానికి అవకాశం ఉంటుంది. అందుచేత ఈవైపుగా కరక్షన్లు మొదలు పెట్టాము. ఈ రోజే ఫిస్కల్ కరక్షన్ చేస్తున్నామని నేనడం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా ఫిస్కల్ కరక్షన్ చేయాలి, ఫిస్కల్ కన్సాలిడేషన్ చేయాలి, ఫిస్కల్ పారామీటర్ ప్రాపర్‌గా ఉండాలని మేము ప్రయత్నం చేస్తున్నాము. కొన్ని చోట్ల కట్ చేశాము, కొన్ని చోట్ల ప్రయారిటీ ఇచ్చాము. మరికొన్ని చోట్ల యథాతథంగా నడపడం జరిగింది. రామచంద్రయ్య గారు చెప్పినట్లు సిఎస్ఎస్‌లన్నీ మూడు క్యాటగిరీలుగా చేశారు. 14వ ఆర్థిక సంఘం వారు చెప్పిన ప్రకారం 31 స్కీముల మొత్తం ఖర్చును వాళ్లు బేర్ చేస్తారు. 8 స్కీమ్సును పూర్తిగా డీలింక్ చేసి రాష్ట్రప్రభుత్వం భరాయించుకోవాలి. అందులో ప్రధానమైన రెండు స్కీములు ఉన్నాయి. పోలీసు మాడ్రనైజేషన్ ఒక స్కీము, అలాగే, వెనకబడిన తరగతుల అభివృద్ధి స్కీము ఉన్నాయి. ఇవి చెయ్యాలా వద్దా అంటే అందులో కొన్ని ముఖ్యమైనవి కూడా ఉన్నాయి. డీలింక్ చేసిన స్కీములు కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరాయించుకోవాలి. దానిపై ఇంకా ఏమీ నిర్ణయం తీసుకోలేదు. రఫ్‌గా 24 స్కీములు షేరింగ్‌లో ఉన్నాయి. వీటిల్లో ప్రభుత్వం పాత షేరింగ్ మెయింటెయిన్ చేస్తుందా, కొత్తగా షేరింగ్ పెడతారా 50:50 పెడతారా 70:30 పెడతారా అనేది ఇంకా మాకు ఇన్టిమేషన్ రాలేదు. అది పెట్టిన తరువాత రాష్ట్రప్రభుత్వం మీద భారం పడుతుంది. ఒకవైపు 8 స్కీములు, 25 స్కీముల పరంగా భారం పడుతుంది. 31 స్కీములను వాళ్లు సొంతంగా భరాయించుకుంటారో వాటి మీద మనకు కొద్దిగా భారం తగ్గవచ్చు. ఇవన్నీ క్యాలిక్యులేట్ చేయాలంటే కొంత సమయం పడుతుంది. ఆ విధంగా 14వ ఆర్థిక సంఘం చేసిన సిఎస్ఎస్‌లో ఉన్న మార్పులు ఇవి. ఓవరాల్‌గా చూస్తే, బిజినెస్ స్టాండర్డ్ గానీ, మిగతా ఏ పేపర్ చూసినా 13 ఆర్థిక సంఘం, 14వ ఆర్థిక సంఘాన్ని పోల్చి చూస్తే, 13వ ఆర్థిక సంఘం సమయంలోనే 2 శాతం అధికంగా వచ్చింది అని అర్థమవుతుంది. 14 ఆర్థిక సంఘాన్ని మనం ప్రాజెక్ట్ చేసినప్పుడు కూడా అనుకున్న దానికంటే తక్కువ వస్తోంది తప్ప ఎక్కువ రావడం లేదు. చట్టంలో స్పెషల్‌గా ఏమైనా పెట్టాలని కూడా ఉంది. కానీ, 14 వ ఆర్థిక సంఘం అవన్నీ పట్టించుకోలేదు. మొదట్లో 42 శాతం పెంచగానే చాలా బాగుందనే అభిప్రాయం అందరికీ కలిగింది. లోతుగా పరిశీలిస్తే, 13వ ఆర్థిక సంఘం చేసిన రికమండేషన్లు చాలా మేలుగా ఉన్నాయనే ఆలోచన వస్తున్నది. గ్రాంట్స్ రావడం వల్ల ఓవరాల్‌గా చూస్తే, ట్రాన్స్‌ఫర్స్, డివల్యూషన్స్ వంటివన్నీ చూస్తే 13వ ఆర్థిక సంఘం చేసినవే బాగున్నాయని తెలుస్తున్నది. 14 ఆర్థిక సంఘం వల్ల పెద్దగా మేలు జరిగేటట్లు కనబడడం లేదు. విభజన ముందు, తరువాత కూడా ఆర్థిక సంఘం మన రాష్ట్రానికి వచ్చినప్పుడు రాష్ట్ర విభజన ముందు నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేనే స్వయంగా మెమొరాండం పట్టుకెళ్లి ఇచ్చాను. విభజన తరువాత ముఖ్యమంత్రితో కలిసి నేను తిరుపతి వెళ్లి వాళ్లతో మాట్లాడి మాకు న్యాయం చేయమని చెప్పడం జరిగింది. రెవెన్యూ గ్యాప్ ఏదైతే ఉందో అది కూడా ఇమ్మని అడగడం జరిగింది. మనం అనుకున్న పరిధిలో ఆ రికమండేషన్లు రాలేదు. నోటబుల్ పాయింట్ ఏమిటంటే, అర్జున్ సేన్ ఒక మెంబర్ ఆయన ఒక డిస్సెంట్ నోట్ ఇచ్చారు. అందులో చాలా క్యాటగారికల్‌గా ఉన్నది. ఫిగర్స్ అన్నీ రామచంద్రయ్యగారికి బాగా తెలుసు. 38 శాతం చేసినట్లయితే మనకు 16వేల కోట్లు ఎక్కువ వస్తుంది. కానీ, 42 శాతం చేసి అన్నీ దాంట్లో చేస్తే ఆ 16 వేల కోట్లు లెస్ అవుతుంది. కమిటీలో ఉండే మెంబరే చాలా స్పష్టంగా చెబుతున్నారు. There is a

difference in the XIII Finance Commission. 42 శాతం వల్ల పెద్దగా లాభం లేదని అతనే చెబుతున్నాడు. విభజన వల్ల వచ్చే ఇబ్బందులేవైతే ఉన్నాయో, వాటిని కరక్ట్ చేయమని మనం మొదటి నుండి చెబుతున్నాము. స్పెషల్ డెవలప్‌మెంట్ ప్యాకేజీ, క్యాపిటల్ సిటీ, పోలవరం వంటివి యాక్టులో పెట్టడం జరిగింది. వాటిని ఫాలోఅప్ చేస్తున్నాము. ఇప్పటివరకూ కేంద్రం నుండి రూ. 850కోట్లు తప్ప పెద్దగా ఇండికేషన్ ఏమీ రాలేదు. It's a continuous process. మేము పర్స్యూ చేస్తున్నాము. స్పెషల్ స్టేటస్ తప్పకుండా వస్తుందనే ఆశతో ఉన్నాము. ఇంతకుముందు సభ్యులు కేంద్ర మంత్రి గురించి మాట్లాడినప్పుడు నేను ఖండించాను. Unless a communication is sent to the Government of Andhra Pradesh from the Government of India. మనం ఏదీ క్యాటగారికల్‌గా చెప్పలేము. Because, we are in the Government. మంత్రిగారిని వారు పర్సనల్‌గా కలిసినప్పుడు ఏమైనా చెప్పి ఉండవచ్చు. But, that is not correct Sir. But, still we are pursuing with the Government of India to get special status and other benefits, according to the A.P. Re-organization Act,2014. విభజన వల్ల ఆంధ్రప్రదేశ్‌కు ఇబ్బంది కలిగింది. వీటిని 14వ ఆర్థిక సంఘం ఎలాగూ మీట్ అవుతుంది కాబట్టి వాళ్లు రిపోర్టు ఇచ్చే సమయం కూడా వచ్చింది కాబట్టి వాళ్లను కూడా అడిగాము. 14 వ ఆర్థిక సంఘం రిపోర్టు పార్లమెంట్‌లో పెట్టే సమయంలో చూస్తే మొదట అడ్వాంటేజీగా ఉన్నట్లు అనిపించినా కూడా ప్రాక్టికల్‌గా పెద్దగా అడ్వాంటేజి లేదు.

సా. 4.00

అందువలన అక్కడ ఆంధ్రప్రదేశ్‌కి పెద్దగా న్యాయం జరగలేదు. తరువాత యూనియన్ గవర్నమెంటుకు తరచు చెపుతూనే ఉన్నాము. యూనియన్ గవర్నమెంటు ద్వారా ముఖ్యమంత్రిగారికి రెప్రజెంట్ చేశాము. వాళ్లు కూడా చూస్తాము, చేస్తాము అని చెపుతూ వస్తు న్నామని అన్నారు. మేము కూడా ఆశతోనే ఉన్నాము. మేము ఆశతో లేమని అనడం లేదు. రోజు విడిచి రోజు తరచుగా ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రితోను, ఆర్థిక మంత్రితో మాట్లాడుతు న్నారు. We are hoping that we will get benefit out of our proposals. అందుచేత 14వ ఆర్థిక సంఘం కూడా అయిపోతే, వారు కూడా ఒక నివేదిక పెట్టారు. ఆ తరువాత యూనియన్ బడ్జెట్ వస్తే, మేము దాని మీద కొంత ఆశలు పెట్టుకున్నాం. ఆ బడ్జెట్‌లో కొంత ఇచ్చారు కానీ, అవి అంతగా లేవు. ఆ నివేదికలన్నీ గౌరవసభ్యులు కావాలంటే ఇస్తాము. వారు బడ్జెట్ ఇవ్వడం వలన మనకు అంత కాంక్రీట్‌గా మనం అడిగిన ప్యాకేజీలకు, పనులకు అంతగా రాలేదు. అవి కూడా రూ.500కోట్లు ఒకటి, రూ.350కోట్లు ఇచ్చారు. అలాగే, పోలవరానికి సుమారు రూ.100కోట్లు పెట్టారు. అప్పుడే కొన్ని రియాక్షన్లు వచ్చాయి. పోలవరానికి వాళ్ళు డబ్బులు పెట్టినప్పుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. పోలవరానికి మళ్ళీ నిధులు ఇస్తామని అంటున్నారు. మన బడ్జెటులో పోలవరానికి సుమారు రూ.1,000కోట్లు పెట్టాము. ఎందుచేతనంటే, ముందుగా మనం ఖర్చు పెట్టాక తరురవాత రీయింబర్స్ చేస్తామని అంటారు కాబట్టి, అంత మొత్తానికి పెట్టాము. We are hoping that we will get total amount for the construction of Polavaram Project.

ఈ విధంగా మనం అనుకున్నంతగా యూనియన్ గవర్నమెంటులో కూడా పెద్దగా బెనిఫిట్ రాలేదు, రేపు వస్తుందనే ఆశతోనే ఉన్నాము. ఎందుచేతనంటే 2014-15కు సంబంధించి- నంతవరకు ఇంకా మార్చి నెల 31 వరకూ ఉంది కాబట్టి, సప్లిమెంటరీ బడ్జెటులో కొన్ని చూపించారు

కాబట్టి, నిన్నో మొన్నో CST compensation కూడా రూ.13,000కోట్లు ఇస్తామని అన్నారు. అందులో మనకు సుమారు రూ.700 నుంచి రూ.800కోట్లు వస్తుంది. ఎందుచేతనంటే, ఆర్థిక మంత్రుల సమావేశంలో కూడా జెట్లీ గారు "I am going to give Rs.13,000 crores during this year against CST compensation." చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అది మనకు వస్తుంది. We have got right to get it. అందుచేత అటువంటి అమౌంట్సు కొన్ని మనకు రావాలి. ఈ నెల మార్చి 31లోపల మనకు కొంత సహాయం అందుతుంది. ఆ సహాయం అందితే బాగుంటుందనే ఆలోచన చేస్తున్నాము. ప్రతిపక్ష నాయకుడికి ఒక అనుమానం వచ్చింది. ఈ సంవత్సరం ఫైనాన్షియల్ పొజిషన్ బావున్నట్లుగా ఉందని అన్నారు. It is a good fiscal situation అన్నట్టుగా. లేదు అధ్యక్షా, ఇప్పుడు ways and means మీద నడుస్తున్నాం. రేపో, ఎల్లుండో ఓ.డి.కి వెళ్ళే పరిస్థితి వచ్చింది. ఓ.డి.కి వెడుతున్నామంటేనే బండి బాగాలేదనే అర్థం.

అదేవిధంగా ways and means కు వెళ్ళామంటే అప్పుల్లో తిరుగుతున్నామనే అర్థం.

శ్రీ సి. రామచంద్రయ్య : ఓ.డి. మనకు మొదటిసారి కాదు, ఇంతకు ముందు చాలాసార్లు తీసుకున్నాము.

శ్రీ యనమల రామకృష్ణుడు : మీరు ఉన్నప్పుడు కాదు, నేను ఉన్నప్పుడే వెళ్ళాము. ఓ.డి.కి రోజు విడిచి రోజు వెళ్ళేవాళ్ళం. 2003వ సంవత్సరానికి మొత్తం అంతా స్ట్రైట్ చేశాం. 2003వ సంవత్సరం నాటికి సర్‌ప్లస్‌లోకి వచ్చి, కంఫర్టబుల్‌లోకి వచ్చిన తరువాత 2004వ సంవత్సరంలో క్రొత్త ప్రభుత్వం వచ్చింది. కొంతకాలం పాటు శ్రీ కె. రోశయ్యగారు ఓ.డి.కి, వేస్ అండ్ మీన్స్‌కి వెళ్ళలేదు కానీ, తరువాత మళ్ళీ మొదలు పెట్టారు. ఈసారి రాష్ట్ర విభజన వల్ల మళ్ళీ ఆ పరిస్థితి వచ్చింది.

శ్రీ బి. చెంగల్ రాయుడు : 2003-04లో సుమారు 19,000కోట్లు మైనస్‌లో ఉంది. మీ రికార్డుల్లో చూడండి.

శ్రీ యనమల రామకృష్ణుడు : ఓ.కె. I am not denying it. ఇంతకు ముందు మీరు సభలో లేరు. మన రాష్ట్రంలో 1993లో ఒకసారి సర్‌ప్లస్ ఉంది. ఆ తరువాత మళ్ళా కొన్నాళ్ళకు సర్‌ప్లస్‌లోకి వచ్చింది.

శ్రీ. సి. రామచంద్రయ్య : ఆర్.డి.నా, ఎఫ్.డి.నా ?

శ్రీ యనమల రామకృష్ణుడు : ఆర్.డి. ఎఫ్.డి. ఎప్పుడూ డెఫిసిట్‌లో ఉంటుంది.

శ్రీ సి. రామచంద్రయ్య : ఆర్.డి. 2003-2004లో రూ.2,962కోట్లు ఉంది. 2004-05లో రూ.2,558కోట్లకి ఉంది. ఆ మరుసటి సంవత్సరానికి రూ.42కోట్లకి వచ్చింది.

SRI YANAMALA RAMA KRISHNUDU: That's why I am saying.. నేను 2000 సంవత్సరంలో మొదటి ఆర్థిక శాఖ మంత్రినయ్యాను. అప్పుడు జీతాలు ఇచ్చే పరిస్థితి

కూడా లేదు. కొన్నిసార్లు జీతాలు లేవని ఉద్యోగస్తులను ఆగమన్నాము. ఆ తరువాత జీరో బేస్డ్ బడ్జెట్ పెట్టి, సమగ్రంగా ఎక్సర్‌సైజ్ చేసి, మొత్తం అంతా స్ట్రెయిట్ చేసేటప్పటికి సుమారు 2003వ సంవత్సరానికి సెట్ అయింది. 2003లో సమృద్ధిగా వచ్చి, సర్‌ప్లస్‌లోకి వచ్చాము. నాకు అంకెలు గుర్తు లేదు కానీ, సుమారు రూ.100కోట్లకి సర్‌ప్లస్‌లోకి వచ్చాము. రోశయ్యగారి హయాములు కొంతకాలం సర్‌ప్లస్‌లో ఉండేది. ఆ తరువాత మళ్ళీ డెఫిసిట్‌లోకి వచ్చింది. ఆ డెఫిసిట్‌లోకి రావడం రావడం విభజన వలన మన రాష్ట్రం డెఫిసిట్‌లోకి రావడం, తెలంగాణ రాష్ట్రం సర్‌ప్లస్‌లోకి వెళ్ళడం జరిగింది. అందుచేత ఏమిటంటే, తెలంగాణకు, మనకు ...

SRI C. RAMACHANDRAIAH: I am sorry, రాష్ట్రం సమైక్యంగా ఉన్నంతవరకూ మనం సర్‌ప్లస్‌లోనే ఉన్నాము. విభజన జరిగిన తరువాత డెఫిసిట్‌లోకి వచ్చాము.

శ్రీ యనమల రామకృష్ణుడు : నేను అదే అంటున్నాను. విభజనకి ముందు సర్‌ప్లస్‌లోనే ఉన్నాము. విభజన జరిగాకే డెఫిసిట్‌లోకి వచ్చాము. దానికి కారణం ఏమిటంటే, బాగా కష్టాలు పడి, అన్నీ స్క్రూటినైజ్ చేసి, స్ట్రీమ్‌లైన్‌లోకి తీసుకువస్తే మెయింటైన్ చేశారు. రోశయ్యగారు కొంతవరకు మెయింటైన్ చేశారు. విభజన వల్ల సమస్య వచ్చింది. అది కూడా ఈ సమస్య కేవలం ఆంధ్రప్రదేశ్‌కే వచ్చింది కానీ, తెలంగాణకు రాలేదు. అందువలన కేంద్రాన్ని మనకు న్యాయం చేయమని అడిగాము. ప్రస్తుతం మనకు వచ్చిన నివేదికలను చూస్తే ఎక్కడా వచ్చినట్లు కనిపించడం లేదు. కేంద్రం ఏం చేస్తుందో చూడాలి. ఈరోజున 2, 3 అంశాలను రెయిజ్ చేయడం జరిగింది. అందులో inclusive growth గురించి, per capita income గురించి చెప్పారు. Per Capita Income మనవలనే పెరిగిందని నేను అనడం లేదు. We never claimed. గత సంవత్సరం రూ.83,000, రూ.84,000కోట్లు ఉండేది. ఇప్పుడు రూ.90,000 ప్లస్ అయింది. ఈ 10 నెలలో అందుకు సంబంధించిన నివేదికలు చూస్తే, 2012-13లో తక్కువ ఉంటుంది. 2013-14లో ఎక్కువ ఉంటుంది. అదేవిధంగా, 2014-15లో ఎక్కువగా ఉంటుంది. ఈ విధంగా హెచ్చుతగ్గులు ఉంటూ ఉంటాయి. In terms of money చూస్తే ఎక్కువ కనిపిస్తుంది. కానీ, అభివృద్ధిని చూసినట్లయితే, హెచ్చుతగ్గులు కనిపిస్తూ ఉంటుంది. అలాగే, పిసిఐ, జిఎస్‌డిపిలో హెచ్చుతగ్గులు ఉంటూ ఉంటాయి. ఆ హెచ్చుతగ్గులు ఎవరి వలన వచ్చిందనే దాని కంటే, దానిని stabilize చేయవలసిన పరిస్థితి మాత్రం ఈ ప్రభుత్వం పైన ఉంది. మేము వచ్చేటప్పటికే దాదాపు 90,000 పై చిలుకు ఈనాడు పిసిఐ ఉంది. ఆ పర్ క్యాపిటా ఇన్‌కం ఇంకా పెరిగుతుందని మేము అంచనా వేస్తున్నాం. 2018-19 నాటికి రెట్టింపు అవ్వాలనేది మా వ్యూహం. ఎప్పుడైతే పర్ క్యాపిటా ఇన్‌కం పెరుగుతుందో, అప్పుడు సామాన్య మానవునికి సేవింగ్ కెపాసిటీ పెరుగుతుంది. ఇది ఒక్కటే మేము చూడడం లేదు. మొత్తం 13 జిల్లాల పర్ క్యాపిటాని మేము చూడడం లేదు. రూరల్ పర్ క్యాపిటా ఇన్‌కం వేరుగా ఉంటుంది, అర్బన్ పర్ క్యాపిటా ఇన్‌కం వేరుగా ఉంటుంది. ఇవన్నీ మా డిపార్టుమెంటుకు ఆదేశాలు ఇచ్చాము. Rural per capita income mostly belongs to farming sector and labour. అందుచేత ఆ ప్రాంతాలలో అక్కడ అక్కడ పరిశ్రమలువున్నా, that is a different matter. అందుచేత farming sector లో ఉండే పర్ క్యాపిటాని తీసుకోవాలి. అలాగే, అర్బన్ సెక్టార్‌లో ఉండే పర్‌క్యాపిటాని తీసుకోవాలి. దేనివల్ల వస్తుందో చూడాలి. సేవింగ్ కెపాసిటీ పెరిగితే, వారికి ఇన్‌వెస్ట్‌మెంటు కొంత రిలీఫ్ ఉంటుంది. మనకు ప్రభుత్వం ఇచ్చే వివిధ పథకాలను pumping చేస్తున్నప్పుడు ఈ పర్ క్యాపిటా ఇన్‌కం కూడా పెరిగితే, పెట్టుబడులు పెట్టే సామర్థ్యం పెరుగుతుంది. ఆ సామర్థ్యం పెరిగినప్పుడు చిన్న చిన్న షాపులలో, చిన్న చిన్న కంపెనీలలో ఎక్కడైనా

పెట్టుబడి పెడితే, అప్పుడు వారికి జిఎస్‌డిపిలో భాగస్వామ్యం వస్తుంది. అందుచేత దానిలో వీరికి జిఎస్‌డిపి వచ్చే ఉత్పత్తి అంతా విలువలుగా మారుస్తారు కాబట్టి, జిఎస్‌డిపిలో వచ్చినప్పుడు వారికి inclusive growth రావాలనేది ప్రభుత్వం యొక్క ఆలోచన.

ఈనాడు inequalities పెరుగుతున్నాయి. ఈ విషయం ప్రతిపక్ష సభ్యులు శ్రీ సి. రామ చంద్రయ్య గారికి కూడా తెలుసు. విపరీతంగా పెరుగుతున్నాయి. Economic reforms వచ్చిన తరువాతే, inequalities లో ఆ స్కేల్ పైకి వెడుతుంది తప్ప, తగ్గడం లేదు. ఇది మన రాష్ట్రంలోనే కాదు, ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశమైన అమెరికాలో, చైనాలో, రష్యాలో కూడా అసమానతలు పెరుగుతున్నాయి. అలాగే, మన దేశంలోనూ, మన రాష్ట్రంలో కూడా పెరుగుతున్నాయి. అందుచేత ధనిక, పేద వారి మధ్య అంతరం ఎక్కువగా పెరుగుతోంది. దీనిని తగ్గించవలసిన అవ సరం ఉంది. ధనిక వర్గాలని పేదలుగా చేయలేము కానీ, పేదవారిని ధనికులుగా చేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఎంతవరకూ చేయగలం, ఎంతలో చేయగలం అనేది that is a different matter. But we are attempting. ఎవరైతే పేదవారు ఉన్నారో, వారి పేదరికాన్ని తీసివేసినట్లయితే, poverty free State ను ఏర్పాటు చేయడం, అసమానతలను తగ్గించడానికి కావలసిన ఏర్పాట్లు చేయాలి. అలాగే వారిని ఇన్‌క్లూజివ్ గ్రోత్‌లోకి తీసుకురావలసిన అవసరం ఉంది. ఇది మాకు ఒక్కటే కాదు, మన్‌మోహన్ సింగ్ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పటి నుంచి ఈ ఇన్‌క్లూజివ్ గ్రోత్ నడుస్తోంది. కానీ, ఇప్పటివరకూ ఎక్స్‌క్లూజివ్ గ్రోతే తప్ప, ఇన్‌క్లూజివ్ గ్రోత్ పెద్దగా రాలేదు. కానీ, మా ప్రభుత్వం ఇప్పుడు దాని కోసం ప్రయత్నం చేస్తోంది. దీనికి సంబంధించి రెండు రకాలైన చర్యలు ఈ బడ్జెటులో రిఫ్లెక్టు అవుతున్నాయి. నేను అంకెల జోలికి పోను.

ఇంక వ్యవసాయ రంగానికి సంబంధించి చూసినట్లయితే, ప్రైమరీ సెక్టార్‌లో ప్రైమరీ మిష న్‌ని ఏర్పాటు చేశాము. అందుచేత, ప్రైమరీ సెక్టారును టాప్ ప్రయారిటీగా తీసుకున్నాము. ప్రైమరీ సెక్టారులో ఉండే అన్ని సబ్ సెక్టార్లను తీసుకోలేదు. వాటిని తీసుకుంటే, అందులో ఒకటి జీరో గ్రోత్ ఉంది. మరొకటి 1 శాతం అభివృద్ధిలో ఉంది. వాటిల్లో ఎక్కువ అభివృద్ధి కనిపించడం లేదు. రాయలసీమ ప్రాంతంలో వేరుశనగ పంట అభివృద్ధిలో ఉంది. మరికొన్ని చోట్ల మేజ్, మరికొన్ని ప్రాంతాలలో పాడి పరిశ్రమ ఈ విధంగా కొన్ని సబ్‌సెక్టార్లను తీసుకుని, వాటిని మరింత ప్రోత్సహించాలనేది ప్రభుత్వ ఆశయం. ఈరోజున వ్యవసాయ రంగంలో కూలీలు ఎక్కువగా పని చేయడం లేదు. వారందరూ పట్టణ ప్రాంతాలకు వలస వచ్చేస్తున్నారు. అందుచేత మెకనైజ్డ్ వ్యవ సాయం చేయాలనే ఉద్దేశంతో వ్యవసాయ బడ్జెటులో సుమారు రూ.500కోట్లు నిధులను కేటా యించడం జరిగింది. వాటివలన వ్యవసాయ రంగానికి సంబంధించిన పనిముట్లను కొనుక్కో వడానికి వారికి కావలసిన పాడీ నాట్లు వేసుకోవడానికి కావలసిన యంత్ర సామగ్రిని కొనుక్కోవడా నికి అవకాశం ఉంటుంది. మరొక వైపు వ్యవసాయ కూలీల ఇంట్రస్టును సంరక్షిస్తూనే, కూలీలు దొర కని ప్రాంతాలలో మెకనైజేషన్ చేయాలనే ఆలోచనతో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది. అందుచేత డా. స్వామినాథన్ గారు చెప్పిన విషయాలను మేము ఎప్పుడూ రిపీట్ చేస్తున్నాము. అందులో రెండవ ఆలోచన లేదు. ఆయన చెప్పినవన్నీ ఒకటొకటిగా పరిశీలిస్తున్నాం. అందుచేత వ్యవసాయ రంగం అంతా లాభసాటిగా ఉండాలి. అది అల్టిమేట్‌గా డా. స్వామినాథన్‌గారు చెప్పింది కూడా వ్యవసాయం లాభసాటిగా ఉంటే తప్ప, ఈ దేశం యొక్క ఉత్పత్తి పెరగదు. వ్యవసాయం బాగుంటే పేదరికం తగ్గదనేది చాలా బ్రాడ్‌గా చెప్పిన విషయం. ఇన్‌పుట్ కాస్ట్‌కి ఎంత సబ్సిడీ ఇవ్వాలి, లేకపోతే ఏ విధంగా చేయాలనేది కూడా చెప్పారు. వాటన్నింటిని పరిధిలోకి తీసు కుంటున్నాం. ఇవన్నీ ఇంప్లిమెంట్ చేస్తున్నాం. We are at the beginning, we are not at the end, we will try to involve, we will try to implement all the recommendations that

have been given by Dr. Swaminathan. అందులో భాగంగా, ముందుగా ఈ సంవత్సరం వ్యవసాయ బడ్జెటును ప్రత్యేకంగా పెట్టి, ముఖ్యమైన అంశాలకు ఎక్కువ అలొకేషన్సు కూడా నిధులు కేటాయిస్తున్నాము. వాటిల్లో సాయిల్, విత్తనాలు ఏ విధంగా ఉండాలి వీటన్నింటికి బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేయడం జరిగింది. డిమాండ్లకు సంబంధించి వ్యవసాయ శాఖ మంత్రిగారు వివరంగా చెపుతారు.

ఇరిగేషన్‌కు సంబంధించి పట్టిసీమ గురించి చెప్పారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో కూడా చెప్పారు. పట్టిసీమ తప్పకుండా వస్తుంది. అంటే, రామచంద్రయ్యగారు పట్టిసీమ రాదు అంటే మళ్ళీ తప్పుడు మీనింగ్స్ వస్తాయి. పట్టిసీమ ప్రాజెక్టు రావాలంటే ఆయనతో పాటు మేము కూడా మా ఎఫర్ట్స్ చేస్తాం. మాతోపాటు ఆయన కూడా సహాయం చేస్తే తప్పకుండా ఆ ప్రాజెక్టు వస్తుంది.

శ్రీ సి. రామచంద్రయ్య : పట్టిసీమ ప్రాజెక్టు రాకూడదని కాదు, రావాలనే మా ఉద్దేశం.

శ్రీ యనమల రామకృష్ణుడు : శ్రీ సి. రామచంద్రయ్యగారు ముందు పట్టిసీమ రావాలని అంటారు. తరువాత రాదని అంటారు. అందుచేత రెండవ మాట అనకూడదు అధ్యక్షా. ఇప్పుడు యాజిటేషన్ చేసిన వాళ్ళు ఎక్కడైనా, ఎప్పుడైనా ....

శ్రీ సి. రామచంద్రయ్య : ఇది రాంగ్ ఇన్‌ఫర్‌మేషన్‌లోకి వెళ్ళి రికార్డులలోకి వెడుతుంది. నాకు ఒక్క నిముషం సమయం ఇవ్వాలి. ఎందుకంటే, ఇది తప్పుగా వెడుతుంది.

శ్రీ యనమల రామకృష్ణుడు : ఓ.కె.

SRI C. RAMACHANDRAIAH: Sir, any project which will provide water to the parched areas of Rayalaseema, we well come it and we have been fighting for it. అందులో అనుమానం లేదు. మేము కూడా కోరతాం. కానీ, మాకు కూడా అంతో, ఇంతో ఇరిగేషన్‌లో అనుభవం ఉంది. నీళ్ళు లేక రహదారుల వెంట పరిగెత్తి, పోరాటం చేసి, ఇరిగేషన్ గురించి బాగా అధ్యయనం చేశాము. అందులో ఎన్ని లొసుగులు ఉన్నాయంటే – అంటే, అందులో ఆర్థిక లొసులుగులు, కరప్షన్ల గురించి అందులోకి నేను పోవడం లేదు. అది ఏదో రచ్చ జరుగుతోందని మీకు తెలుసు. జరిగేది జరుగుతుంది. నేను దాని గురించి చెప్పడం లేదు. అందులో most impracticable అంశాలన్నీ పెట్టారు. నేను అది చెపుతున్నాను. ఇప్పుడు ప్రతి ఒక్కరికీ రెండు ఇంటూ రెండు నాలుగే అవుతుంది. మీకు ఎనిమిది కాదు, నాకు నాలుగు కాదు. మీకు కూడా నాలుగే అవుతుంది.

04.10 PM

కానీ మీరు ఎనిమిది అంటే నేను ఎట్లా ఒప్పుకుంటాను. మీరు దానిపైన ఇంత హడావిడి చేస్తున్నారు. మీరు పట్టిసీమ ప్రాజెక్టుని పూర్తి చేసి, రాయలసీమకు నీళ్లివ్వండి. ఏడెనిమిది నెలల్లో మీరు కంప్లీట్ చేస్తామంటున్నారు. ఈ ఇయర్‌లో కంప్లీట్ చేసి మాకు నీళ్లు ఇవ్వండి. అయితే, దానితోబాటు, మాకు పోలవరం ద్వారా హక్కుపూర్వకంగా వచ్చే నీటిని కూడా ఇవ్వమని

అడుగుతున్నాను. ఈ పట్టిసీమ ప్రాజెక్టును మీరు రెండేళ్లలో పూర్తి చేస్తారు. జీఓలో కూడా మీరు అదే చెప్పారు. అంటే, పోలవరం పూర్తికాగానే, పట్టిసీమ ప్రాజెక్టుని తీసివేస్తామన్నారు.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, కౌన్సిల్ సభ్యునిగా ఎల్‌ఓపీ గారికి ఇంకా సమయముంది. నాక్కూడా సమయముంది. మా ముఖ్యమంత్రి గారు సంవత్సరంలోపు పట్టిసీమని పూర్తి చేస్తామన్నారు. అందుచేత, కావాలంటే సంవత్సరం తరువాత డిస్కస్ చేద్దాము. పట్టిసీమ రాదని మీరంటే, మీ మీద రాంగ్ ఇంప్రెషన్ వస్తుంది. రాయలసీమకు నీళ్లు కావాలని మీరంతా ఎజిటేషన్ చేశారు. ఇప్పుడు మేము నీళ్లిస్తామని అంటున్నాము. అలాంటప్పుడు, మీరు రాయలసీమకు నీళ్లు వస్తే బాగుంటుందని అనాలే తప్ప, రావు అనంటే డిఫరెంట్ మీనింగ్ వస్తుంది.

శ్రీ సి. రామచంద్రయ్యః మీకు నమ్మకముంటే మీరు ఇవ్వండి. నీళ్లు మీరు ఇవ్వకుంటే ప్రజలు ఎట్లాగూ విమర్శలు చేస్తారు. కానీ, మీరిస్తామంటున్న నీటికి అదనంగా, పోలవరంలో మాకు పర్మినెంట్‌గా రావాల్సిన నీళ్లని కూడా ఇవ్వమని అడుగుతున్నాము.

శ్రీ యనమల రామకృష్ణుడుః ఆ విషయంలో మీకేమీ అనుమానాలు అక్కర్లేదు. పర్మినెంట్‌గా రాయలసీమకు నీళ్లిచ్చే బాధ్యత ఈ తెలుగుదేశం ప్రభుత్వానిది. After one year, you can raise the same issue on the Floor of this August House. అందుచేత, ఆ విషయాలన్నీ అప్పుడు చూద్దామండీ. తప్పకుండా రాయలసీమకు నీళ్లిస్తాము. Here, Polavaram Project is different. పోలవరం కూడా కంప్లీట్ చేస్తాము. On Polavaram Project, the Government of India is very particular and it was kept in the enactment itself. అందుచేత, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు కూడా దీని ఇంపార్టెన్స్ తెలుసు. దాని గురించి కూడా తప్పకుండా పర్స్యూ చేస్తాము. అందుకనే, అపోహలు తొలగించేందుకు భారత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు రూ.100 కోట్లు కేటాయించింది. మేము ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా రూ.1000 కోట్లు కేటాయించాము.

శ్రీ సి. రామచంద్రయ్యః మీరు ఆల్‌రెడీ పట్టిసీమ ప్రాజెక్టుకు నిధులు కేటాయించారు. పోలవరం మెయిన్ ప్రాజెక్టు. అయినా దానికి మీరు కేటాయింపులు చేయలేదు.

శ్రీ యనమల రామకృష్ణుడుః పోలవరం ప్రాజెక్టుకు కూడా రూ.1000 కోట్లు కేటాయించామండీ. పట్టిసీమకు రూ.1300 కోట్లు కేటాయించాము. ఏదైతే రూ.4000 కోట్లు ఇరిగేషన్ కోసం మా బడ్జెట్లో కేటాయించామో, అందులోనే ఈ మొత్తం వచ్చింది. అందువల్ల, రూ.1000 కోట్లు పోలవరం ప్రాజెక్టుకు కేటాయించడం జరిగింది. మీరంతా పట్టిసీమ ప్రాజెక్టు రావాలని కోరుకుంటే, తప్పకుండా దాన్ని తీసుకువచ్చే బాధ్యత మన ముఖ్యమంత్రి గారు తీసుకున్నారు. అందులో డౌట్ లేదు.

అదేవిధంగా సిఆర్‌డిఏ విషయానికి వస్తే, It is being supported by the Enactment passed in both the Houses. అందుచేత, సిఆర్‌డిఏకి స్టాట్యూటరీ సపోర్టు ఉంది. సిఆర్‌డిఏ యాక్టు ప్రకారమే మనం ముందుకు వెళుతున్నాం. రైతులెవ్వరూ భూములివ్వడంలో ఇబ్బందులున్నాయని చెప్పడం లేదు. ఒకరిద్దరో, లేక పది మంది రైతులో అలాంటి వారు ఉంటే

ఉండొచ్చు. అది కూడా అక్కడుండే కొన్ని ఏరియాల్లో మాత్రమే. కానీ, ఈ రోజున 33,000 ఎకరాలు ల్యాండ్ పూలింగ్‌లో మేము తీసుకున్నామంటే, it is not a small one.

కొంతమంది సభ్యులు రైతులకిచ్చే పేమెంట్ గురించి అడిగారు. పేమెంట్ రెండు రకాలుగా చేస్తున్నాము. ఒకటేమంటే – లోపలికి ఉన్న భూముల వారికి సంవత్సరానికి రూ.30,000 చొప్పున పంటనష్టంగా ఇస్తామన్నాము. కొంతమందికి రూ.50,000 చొప్పున పంటనష్టం ఇస్తామన్నాము. డెవలప్ చేసిన భూమిని తిరిగిచ్చే విషయంలో రైతులను కొన్ని బ్యాచ్‌లుగా చేసి, ప్యాకేజీ ప్రకటించడం జరిగింది. అంటే, ఒక బ్యాచ్‌కి 1100 గజాలు, ఇంకో బ్యాచ్ అయితే 1300 గజాలు ఇస్తామన్నారు. ఆ వివరాలన్నీ మున్సిపల్ శాఖ మంత్రి గారు చెబుతారు. రెసిడెన్షియల్ సైట్‌తోబాటు, కమర్షియల్ సైట్ కూడా వాళ్లకు ఇస్తున్నారు. ఈ కార్యక్రమాలన్నీ కూడా ఆల్‌రెడీ జరుగుతూనే ఉన్నాయి. మొన్ననే రూ.60 కోట్లు రిలీజ్ చేశాము. ఇంకా వాళ్లకి రూ.160 కోట్లు కావాలన్నారు. ప్రతి సంవత్సరం రూ.120 నుండి రూ.130 కోట్లు పంట నష్ట పరిహారం చెల్లించడానికి ఖర్చు చేయాల్సి ఉంటుంది. దానికి ఏవిధమైన ఇబ్బందులు లేవు. ఆల్‌రెడీ పేమెంట్ స్టార్ట్ చేశారు.

ఏదైతే 1100 గజాలు, 1300 గజాల భూమిని తిరిగి రైతులకిస్తున్నామో, దానికి ప్రభుత్వం ఆథరైజేషన్ ఇవ్వాలని మీరు అడుగుతున్నారు. We have taken care of all the problems in the CRDA Act. Hence, there will be no problems for the farmers to get their land registered. ల్యాండ్ డిపాజిట్ చేసిన తరువాత, వాళ్లకిచ్చే జోన్స్ చూపిస్తాము. ఆ జోన్స్‌లో వాళ్ల ల్యాండ్‌కు దగ్గరగా ఉన్న భూమిలోనే వాళ్లకు ల్యాండ్ ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ వాళ్లిచ్చిన ల్యాండ్‌కు దగ్గర్లో లేకపోతే, వేరే జోన్లో ఎక్కడన్నా కోరుకున్నట్లయితే, అక్కడ కూడా ఇవ్వడానికి అవకాశముంటుంది. దానికి లీగల్ బ్యాకింగ్ కూడా ఉంది. ఎవ్వరికీ పైసా నష్టం లేకుండా, ఇస్తామన్న మేరకు ఇస్తున్నాము కాబట్టే, ఈ రోజు 33,000 ఎకరాలు ప్రభుత్వం చేతికి వచ్చింది. అందులో భూమిని డివైడ్ చేస్తున్నారు. ఏమేమి ఎక్కడెక్కడ రావాలనే దానికి సంబంధించి మాస్టర్‌ప్లాన్ కూడా తయారు చేస్తున్నారు. అంటే, castles in the air కాదు. క్యాజిల్స్ ఎక్కడో కట్టుకోవాలన్నది కాదు. ఇక్కడే మన రాష్ట్రంలో ఆకర్షణీయమైన ప్రపంచశ్రేణి రాజధాని నిర్మాణం చేయాలన్నది మా ఆలోచన. ఎక్కడోచోట వెళ్లి ఉండాలనుకుంటే గుడిసెలో కూడా ఉండొచ్చు. అలా అనుకుంటే, శ్రీ వేంకటేశ్వర స్వామి ఏడుకొండలపైన ఉన్నారు. ఆయన్ని ఏడు కొండలపైన ఎందుకున్నావు, ఒక్క కొండపైనే ఉండొచ్చు కదా అనంటే బాగుంటుందా? It has no meaning at all. ఇతర దేశాల్లో క్యాపిటల్స్ చూస్తే, అవన్నీ బ్రహ్మాండంగా ఉన్నాయి. అంతకంటే, మంచి క్యాపిటల్ మనం కట్టుకోవాలి. అయితే, క్యాపిటల్ నిర్మాణానికి అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని మాత్రం స్టేట్ గవర్నమెంట్ ప్రొవైడ్ చేస్తోంది.

శ్రీ సి. రామచంద్రయ్య: అదేదో మీ దగ్గర డబ్బులున్నప్పుడు కట్టండి సార్. లేనప్పుడు ఎందుకు? మీ పైన సింపతీతోనే ఈ మాట చెబుతున్నాను.

SRI.YANAMALA RAMAKRISHNUDU: I am coming to that point. క్యాపిటల్ బిల్డింగ్స్ నిర్మాణానికి మనం డబ్బులు పెట్టడం లేదు. మనం చేసేదల్లా ఏమిటంటే – ల్యాండ్ పూలింగ్ చేసి, రైతులకు చెల్లించాల్సిన పంట నష్ట పరిహారాన్ని సంవత్సరాల వారీగా యాన్యువిటీ పద్ధతిలో ఇచ్చే రూ.120 కోట్లో, రూ.130 కోట్లో మనమిస్తున్నాము. రెండవదేమంటే, క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడానికి, బహుశా రూ.500 కోట్లో, రూ.600 కోట్లో ఖర్చవుతుంది. అది

ఫేజ్డ్ మ్యానర్‌లో మనమిస్తాము. ఓవరాల్‌గా చూస్తే, మొత్తం క్యాపిటల్ కన్‌స్ట్రక్షన్‌కు అవసరమైన నిధులు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారివ్వాలి. ఈ రోజు మనం ఏం కట్టినా కూడా డబ్బులివ్వమని కేంద్రాన్ని అడుగుతున్నాము. వాళ్లు అనేదేమంటే – రీఆర్గనైజేషన్ యాక్టులో ఉంది కాబట్టి, మేము అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ బిల్డింగ్స్ కట్టడానికి నిధులిస్తామన్నారు. అలా కాదు, మొత్తానికి నిధులివ్వమని మనం చెప్పాము.

అలాగే, ప్రైవేటు సెక్టార్‌లో మనకు ఏదైతే గవర్నమెంట్ ల్యాండ్ వచ్చిందో, అది జోన్స్‌లో ప్రైవేట్ వాళ్లకు ఇచ్చినట్లయితే, వాళ్లు కూడా బ్రహ్మాండంగా కన్‌స్ట్రక్షన్ చేసి, వాళ్ల డబ్బులు వాళ్లు వసూలు చేసుకోవడానికి అవకాశముంటుందనేది ఆలోచిస్తున్నాము. ఇంకా ఏదీ ఫైనలైజ్ కాలేదు. అందువల్ల, 100 శాతం మనమే భరాయించి, మనమే పెద్ద క్యాపిటల్ కట్టాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన కాదు. కావాల్సినటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని మనమే ప్రొవైడ్ చేసి, కేంద్ర ప్రభుత్వం నుండి డబ్బులు తెచ్చుకుని ఖర్చు పెట్టి క్యాపిటల్ కట్టాలనేది మా ప్రయత్నమని గౌరవ సభ్యులకు తెలియపరుస్తున్నాను. ఇది ఒక క్లారిఫికేషన్.

అధ్యక్షా, ఫ్యామిలీ ప్లానింగ్ గురించి చెప్పారు. అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి పాలసీ. మా ఆలోచన ఏమంటే, దీని మీద కూడా డిస్కస్ చేశాము. ఈ రోజు జపాన్, చైనా, అమెరికా, యూరోప్ వంటి దేశాలను తీసుకుంటే, జపాన్‌లో యంగర్ జనరేషన్ లేక చాలా ఇబ్బందిపడుతున్నారు. వాళ్లంతా దూరదృష్టితో ఫ్యామిలీ ప్లానింగ్ సరిగ్గా చేయలేదేమో గానీ.. మనం కూడా గతంలో అనుకున్నదేమంటే, జనాభా పెరిగిపోతోంది కాబట్టి, పాపులేషన్ గ్రోత్ రేట్ తగ్గించాలనుకున్నాము. గతంలో మేము అధికారంలోకి వచ్చేటప్పటికి, 2.3 శాతం యాన్యువల్ గ్రోత్ రేట్ ఉండేది. దాన్ని మేము 1.3 శాతానికి తీసుకువచ్చాము. ఎందుచేతనంటే, పాపులేషన్ పెరిగితే సమస్యలు కూడా పెరుగుతాయన్న ఉద్దేశంతో గ్రోత్ రేట్ తగ్గించాలనుకున్నాము, అలాగే తగ్గించాము. కానీ, ఈ రోజు కొన్ని పశ్చిమ దేశాలను చూసిన తరువాత, ముఖ్యంగా అమెరికా, జపాన్, చైనా వంటి దేశాలను చూశాక అక్కడంతా యంగర్ పాపులేషన్‌కు షార్టేజీ ఉంది. రామచంద్రయ్య గారికి ఈ విషయాలన్నీ తెలుసు. అడగాలని అడుగుతున్నారు గానీ, జపాన్‌లో ఫ్యూచర్ జనరేషన్‌లో యంగర్ పాపులేషన్ లేకపోవడం వల్ల కంట్రీ ఎకానమీ దెబ్బతిని, చివరికి దేశమే దెబ్బతినే పరిస్థితి వస్తోంది. ఇప్పుడు, చైనా వాళ్లు ఫ్యామిలీ ప్లానింగ్ మళ్లీ రివైజ్ చేస్తున్నారు. జపాన్ కూడా రివైజ్ చేస్తోంది. ఈ రోజున చూస్తే, ఇండియాలో 35 శాతం యంగర్ పాపులేషన్ ఉంది. కానీ, 20 సంవత్సరాల తరువాత చూస్తే, 19, 20 శాతానికి ఆ రేట్ పడిపోతుంది. అప్పటి పరిస్థితులను బట్టి చూస్తే, దేశ ప్రయోజనాలు దెబ్బతింటాయని మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడారే తప్ప, ఫ్యామిలీ ప్లానింగ్‌కు వారు వ్యతిరేకమని అర్థం కాదు. అది కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయం. మనం కేవలం మన అభిప్రాయాలను చెప్పామే తప్ప, మరొకటి కాదు. అదేవిధంగా, రాజకీయ వారసుల గురించి మాట్లాడామే తప్ప, కుటుంబ వారసుల గురించి మేం మాట్లాడటం లేదు.

డా.ఎం.గేయానంద్ః అలాంటప్పుడు, పీహెచ్‌సీల్లో ఫ్యామిలీ ప్లానింగ్ టార్గెట్స్ ఎందుకు పెడుతున్నారు?

శ్రీ యనమల రామకృష్ణుడుః అందుకే, విజన్ 2029లో అన్నీ కూడా కాంప్రెహెన్సివ్‌గా ఉంటాయి. ఆ విజన్ 2029లో రాబోయే రోజుల్లో రాష్ట్రంలో పాపులేషన్ కూడా ఎలా ఉండాలనేది డిస్కస్ చేశాము. అందుచేత, 2050 నాటికి దేశంలో మన రాష్ట్రమే నెంబర్ వన్ స్టేట్‌గా ఉండాలనేది మా ఆలోచన. నంబర్ వన్ స్టేట్ అంటే, పాపులేషన్ అనేది ప్రొడక్షన్ బేస్డ్‌గా చూడాలి. పాపులేషన్ పెరగడమంటే కేవలం వృద్ధులు పెరుగుతుంటే సరిపోదు. వృద్ధులు పెరిగిన కొన్ని దేశాలు చూస్తే, పేదరికం పెరిగింది. ఎందుకంటే, వృద్ధులను గవర్నమెంట్ పోషించాల్సి వస్తుంది. యంగర్ జనరేషన్ ఉంటే ప్రొడక్టివ్‌గా ఉంటారు. అందువల్ల, యంగర్ జనరేషన్ పెరగడానికి ప్రయత్నం చేస్తున్నామే తప్ప, మరొకటి కాదు.

ఇకపోతే, సిఆర్‌డిఏలో అసైన్డ్ ల్యాండ్స్‌కు సంబంధించి డిస్క్రిమినేషన్ ఏమీ లేదు. బహుశా మీరు లేరేమో! డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆ బిల్లు తీసుకువచ్చారు. పేదవాడి భూమిని తీసుకుంటే, తిరిగి మళ్లీ పేదవాడికే ఇవ్వాలి. నిజంగా అప్పటివరకు అసైన్డ్ ల్యాండ్స్ ఎవ్వరూ తీసుకోవడానికి వీల్లేదు. తీసుకున్నా మళ్లీ పేదవాడికే ఇవ్వాలి, ఆ విషయం సభ్యులు శ్రీ పి.జె.చంద్రశేఖర రావు గారికి బాగా తెలుస్తుంది. డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చాక, ఒకవేళ ఎవరైనా పేదల నుండి అసైన్డ్ ల్యాండ్ తీసుకున్నా గవర్నమెంట్ ఇష్టప్రకారం ఇవ్వొచ్చని, కంపెనీలకు ఇవ్వడం మొదలుపెట్టారు. అది కూడా ఎందుచేతనంటే, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కావాలనే ఉద్దేశంతోనే. అందువల్ల, రైతులతో సంబంధం లేదు. రైతులవి సొంత భూములు. అసైన్డ్ ల్యాండ్స్ అనేవి గవర్నమెంట్‌వి. వాళ్లకు కూడా సిఆర్‌డిఏ ఏరియాలో కాంపెన్సేషన్ ఇస్తున్నాము.

శ్రీ సి.రామచంద్రయ్యః సేమ్ రేటా?

శ్రీ యనమల రామకృష్ణుడుః సేమ్ రేట్ కాదండీ. కొంత డిఫరెన్స్ ఉంది.

శ్రీ సి.రామచంద్రయ్యః ఆ డిస్క్రిమినేషన్‌కే సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది.

SRI.YANAMALA RAMAKRISHNUDU: I will look into that Judgment. రామచంద్రయ్య గారు, కన్సల్టేషన్ గురించి చెప్పారు. ఎస్.. ఇప్పుడు మిమ్మల్ని కన్సల్ట్ చేస్తున్నాము. ఏమైనా సలహాలుంటే గవర్నమెంట్‌కు ఇవ్వండి. మీరు సలహాలిస్తే, గవర్నమెంట్‌లో కూడా తప్పకుండా ఆలోచన చేస్తాము. We have no objection to receive any consultation. కన్సల్టేషన్‌లో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

4.20 PM

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, సీనియర్ సభ్యులైన బసవపున్నయ్య గారికి ఒక కోరిక ఉంది. అదేమిటో ఆయన చెబుతారు.

శ్రీ సింగం బసవ పున్నయ్య : అధ్యక్షా, లెజిస్లేటర్స్‌కు ఇవ్వాల్సిన ఇంపార్టెన్స్ బడ్జెట్‌లో ప్రత్యేకంగా కనపడాలి. మరొకటి, రిటైర్ అయిన తరువాత సభ్యులు గౌరవంగా బ్రతకాలంటే.. చక్కని కాలనీ కట్టించండి. అక్కడ గుడి కట్టి భారత మాత విగ్రహం పెట్టించండి. ఆమె చేతిలో

Constitution of India Book పెట్టండి. రోజు వెళ్లి కొబ్బరికాయ కొడుతూ ఉంటాం. పోతే బ్రతకడానికి పూర్వం లాగా కాకుండా రూ.50వేలకు తక్కువ కాకుండా పెన్షన్ ఉండాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఎల్ఓపి గారు SDF గురించి చెప్పారు. ప్రభుత్వానికున్న ఆర్థిక ఇబ్బందుల వల్ల గత సంవత్సరమైతే ACDP క్రింద నిధులు ఇవ్వలేదు. SDF కూడా ఇవ్వలేదు. ACDP అనేది ఎప్పటి నుండో వస్తుంది కాని SDF అనేది బహుశా రాజశేఖర్ రెడ్డి గారో లేకపోతే కిరణ్ కుమార్ రెడ్డి గారో పెట్టినట్లున్నారు. ఇది తెలుగుదేశం ప్రభుత్వంలో మొదలుపెట్టింది కాదు. కాకపోతే, ఆర్థిక సమస్యల వల్ల గత సంవత్సరం మేము ఇవ్వలేకపోయాం. ఇప్పుడు రూ.174కోట్లు SDF ఉంది. అది before last yearకు సంబంధించింది. అదే విధంగా, ACDP కి సంబంధించి రూ.108 కోట్లు బాకీ ఉంది. ఆ రూ.108 కోట్లను SDFలో నుండి ఇవ్వమని రీసెంట్‌గా ఫైల్‌ను సర్క్యులేట్ చేశాము. ఆ విధంగా ఇచ్చిన తరువాత మిగిలినది ఏమైనా ఉంటే మిగతా వాళ్లకు పంచడానికి అవకాశం ఉంటుంది. బసవపున్నయ్య గారికి శుభవార్త ఏమిటంటే.. ఈ సంవత్సరం అంటే.. 2015-16 లో ACDPలో గ్రాంట్లు లేవు. SDF ఉంటుంది.

శ్రీ సింగం బసవ పున్నయ్య : పెన్షన్ల గురించి చెప్పండి.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, మెంబర్ల జీతాలను పెంచడానికి కాని, పెన్షన్లను పెంచడానికి కాని ఎమినిటీస్ కమిటీ ఉంటుంది. ఎమినిటీస్ కమిటీ డిస్కస్ చేసి వాళ్ల సిఫారసులు మీ ద్వారా ప్రభుత్వానికి వస్తే పరిశీలించడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : ఎమినిటీస్ కమిటీలో ఎంఎల్‌సీలను మెంబర్లుగా తీసుకోలేదు. It is a plan.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, తమరు స్పీకర్ గారితో టేకప్ చేయవచ్చు కదా. నేను కూడా మాట్లాడతాను.

MR. CHAIRMAN: I have also sent the names. మీరు టేకప్ చేయండి.

SRI YANAMALA RAMAKRISHNUDU: I will talk with the Hon'ble Speaker.

MR. CHAIRMAN: Please, correct it.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ప్రత్యేక హోదా, అలాగే చట్టంలో మనకు కల్పించినటువంటి కొన్ని యూనివర్శిటీలు కాని, విద్యా సంస్థలు కాని, స్టీల్ ప్లాంట్ కాని, దుగ్గరాజ పట్టణంలో పోర్టు మొదలైనవి ఏర్పాటు చేస్తామని చట్టంలో చెప్పడం జరిగింది. కేంద్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చినటువంటి వాళ్లు మొన్న రెండవ బడ్జెట్‌ను కూడా ప్రవేశ పెట్టడం జరిగింది. కేంద్ర బడ్జెట్‌లో వీటికి సంబంధించి క్లారిటీ ఏమీ లేదు. మనకు అవసరమైన కేటాయింపులు కాని, ప్రొవిజన్స్ కాని ఏమీ లేవు. అలాగే, ప్రత్యేక హోదాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంలో ఉన్న మంత్రులు కాని, తెలుగుదేశం పార్టీలో ఉన్న ముఖ్యమైన నాయకులు, అసలు కేంద్రంలో మేమే చక్రం తిప్పుతున్నామని చెప్పే మంత్రులు చెప్పే మాటలను చూస్తుంటే ప్రత్యేక హోదా

సాధ్యపడదేమోనని అనిపిస్తోంది. రూల్సు అనుమంతించవేమో, లేకపోతే చట్టంలో పొందుపరచడం జరగలేదు, అది యూపిఏ–2 ప్రభుత్వం తప్పు అనే పద్ధతిలో ఈ ప్రత్యేక హోదా వచ్చేటటువంటి విషయం అనుమానాస్పదంగా ఉండేటటువంటి పరిస్థితిలో మనం ఉన్నాం. ఈ విషయం మన అందరికి తెలుసు. మీతో సహా అందరూ ఆందోళన చెందుతున్నారు. అయితే, ప్రభుత్వం యొక్క వైఖరి ఏ విధంగా ఉన్నదంటే.. ప్రత్యేక హోదా గురించి కేంద్రంతో మా పద్ధతులలో మేము చర్చలు జరుపుతున్నామని, రాజకీయంగా ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పరుస్యూ చేస్తామనే ఒక పాసివ్ లేక పాజిటివ్ రియాక్షన్ వస్తూ ఉందో ఇది రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలకు, ప్రజా సంఘాలకు, రాజకీయ పార్టీలకు తీవ్రమైన ఆందోళకరంగా ఉన్నటువంటి నేపథ్యంలో అదే సందర్భంలో, మీరు ఏమన్నారంటే.. the consultation is no problem, consent is the only problem.

కాని, మేము విచారిస్తున్నది దేనికంటే.. ప్రజాస్వామ్యంలో consent is the key element for a Democracy**.** It is not the consultation. Kings, Kingdom & Federal వ్యవస్థ ఉన్నప్పుడు వాళ్లు కన్సల్టేషన్ చేసేవారు. కాని, consent ను allow చేయడం, consentను తీసుకురావడమనేది డెమోక్రసీలో ఉన్న కీ పాయింట్. ఎవరైనా వచ్చి పేపర్ ద్వారానో, ఉత్తరం ద్వారానో, లేక ఆఫీసుకి వచ్చే మాకు ఏదైనా సలహా చెప్పండని అంటే.. అది కన్సల్టేషన్ క్రిందకు రాదు. ఇట్లా మనకు సమస్య ఉంది, ఏమి చేద్దామని మీరు (ప్రభుత్వం) రాజకీయ పార్టీలను సమావేశాలకు పిలిచి అడగవచ్చు. లేకపోతే, మీ అభిప్రాయాలు ఏమిటని అడిగితే వారు చెప్పవచ్చు. ప్రభుత్వం ఇప్పుడు వివరించినటువంటి వాటిని ఇంకా డీటైల్డ్‌గా డాక్యుమెంట్ రూపంలో అందరికి ప్రెజెంట్ చేయవచ్చు. వారు ఇచ్చే సూచనలను , సలహాలను స్వీకరించవచ్చు. లేక తిరస్కరించవచ్చు. Ultimately, you are in the driver seat and you have to drive the vehicle properly. కనీసం పాసెంజర్స్‌గా నైనా మేము ఉండాలి కదా. బస్సులో కూర్చొనే జనం క్రింద అయినా ఉండాలి కదా. డెమోక్రసీకి ఉన్నటువంటి విస్తృతమైన పరిధిని మీరు narrow చేసినటువంటి పరిస్థితి కనపడుతోంది. Not only in politics and also in working out the consent. కన్సల్టేషన్స్‌లో కూడా అనేకమంది మంత్రులున్నారు. ఆయా మంత్రిత్వ శాఖలకు సంబంధించిన ఉద్యోగ సంఘాలను కాని, మేధావులను కాని, ప్రజా సంఘాలను కాని, రాజకీయ పార్టీలను కాని, నిపుణులతో కాని మీరు తలచుకుంటున్నవంటి మిషన్ల గురించి కాని, మోడ్స్ గురించి కాని, ప్లాన్స్ గురించి కాని, స్టేట్ గురించి కాని వారిని పిలిచి మీ అభిప్రాయాలు ఏమిటో చెప్పండి. This is what we are planning and this is what we are wishing. న్యాయ నిపుణులతో కూడా మాట్లాడవచ్చు. ఇలా చట్టం ఉంది. ఆ చట్టం ప్రకారం చేయవలసినవి కేంద్రం చేయడం లేదు. కేంద్రం ఇలా చేస్తుంది. We are hoping but what else could be done అని మీరు అడగవచ్చు. కాని, ఎందుకనో, ఇది మాకు సంబంధించింది అనే ప్రత్యేకమైన monopoly అనే అభిప్రాయంతో ఈ ప్రభుత్వం ఉండడమనేది రాష్ట్రానికి, ప్రజలకు తీరని నష్టాన్ని కలిగించడమే కాకుండా మీకు కూడా నష్టమే జరుగుతుంది. ఎందుకంటే.. ఒక సంవత్సరం తరువాత మీరు (ప్రభుత్వం) expect చేసిన పద్ధతిలోనో, అనుకున్నటువంటి పద్ధతిలోనో కేంద్రం రియాక్ట్ కాకపోతే, కేంద్రం స్పందించకపోతే దాని యొక్క చెడ్డ పేరు కాని, దాని వల్ల జరిగే నష్టాన్ని గాని ప్రభుత్వం, ప్రభుత్వంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలు భరించవలసి వస్తుంది. కాబట్టి, మేము again and again మామూలుగా రిప్రజెంటేషన్ల ద్వారా, గొడవలు చేయడం ద్వారా, ఆందోళనలు చేయడం ద్వారా చెబుతున్నప్పటికి కూడా ప్రభుత్వం ఈ రకమైన ఏకపక్ష దృక్పథంతోటి, మా ఇష్టం అనే

పద్ధతిలో ముందుకు పోవడమనేది మంచిది కాదు. ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని జిల్లాకు రూ.50 కోట్లు మాత్రమే ఇచ్చారు. జిల్లాకు రూ.200 కోట్లో, 300 కోట్లో, 500 కోట్లో ఇస్తే ఆ ప్రత్యేక హోదా పేరుతో ఆయా జిల్లాలలో ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం ఉంటుంది కాని రూ.50 కోట్లు ఇస్తే అది దేనికీ సరిపోదు. అవి వెనుకబడిన జిల్లాలను అభివృద్ధి చేయడానికి ఏ విధంగాను ఉపయోగపడవు. ఇటువంటి వాటన్నింటిలో కూడా ప్రజలను మనం confidence లోకి తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఇవ్వనప్పుడు, వాళ్లు మనలను లక్ష్య పెట్టనప్పుడు , లేకపోతే మనకు ఇచ్చే ఉద్దేశం వాళ్ల దృష్టిలో లేనప్పుడు, వాళ్లకు ఏమైనా లిమిటేషన్లు ఉన్నప్పుడు ప్రజలకు అర్థమయ్యేటట్లు మనం చెప్పాలి. కేంద్రం పట్టించుకోకపోతే ప్రజల యొక్క సహకారం తీసుకొని కేంద్రం మీద ఒత్తిడి తీసుకువచ్చి చట్ట ప్రకారం కల్పించినటువంటి హక్కులను సాధించాలి. వాటిని సాధించుకోవడానికి ప్రజల సహకారం తీసుకోవడానికి మీరు వెనుకాడుతున్నటువంటి పరిస్థితులలో, కేంద్ర ప్రభుత్వంతో మీకున్నటువంటి స్నేహ బాంధవ్యాల గురించి మీరు ఎక్కువగా ఆలోచిస్తున్నటువంటి పరిస్థితులలో, ఎవరైతే ప్రజలు మిమ్ములను అధికారంలో కూర్చోపెట్టారో, వాళ్లకు దూరమై పోతున్నారనే విషయాన్ని గమనించాల్సిన అవసరముంది. స్నేహాలు, రాజకీయాలు ఏ విధంగా ఉన్నా అది మీ ఇష్టం. కాని, మీకు, మాకు, అందరికి concern ఉండాలి. అసలు కన్సర్న్ ఉండాల్సిన ప్రజల యొక్క ఆలోచనలను ప్రభుత్వం పట్టించుకోకపోతే కష్టమవుతుంది. అది మీకు నష్టం కలిగిస్తుంది. మేమందరం కూడా ప్రజల వైపు నిలబడి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించవలసిన పరిస్థితులు, ఆందోళనలు చేయాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. ఆల్‌రెడీ వచ్చాయి. మిమ్ములను రెక్వెస్ట్ చేస్తున్నాం. మీ దగ్గర నుండి expect చేస్తున్నాం. మీరు రియాక్ట్ కావాలని, అందరి సహకారం తీసుకోవాలని. అందరి సహకారాన్ని తీసుకొని కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి ఎట్టి పరిస్థితులలోనూ ప్రత్యేక హోదాను, చట్టంలో పేర్కొన్నటువంటి వాటిని టైంబౌండ్‌గా స్పెసిఫిక్‌గా కేంద్ర ప్రభుత్వం నుండి మనం తీసుకోకపోతే ప్రభుత్వం చేసే ప్లానింగ్‌లు కాని, ప్రభుత్వం ప్రతిపాదించే మిషన్లను అమలు పరచడం కష్టమవుతుంది. ప్రభుత్వం దగ్గర అద్భుతమైన ప్లానింగ్, మోడ్స్ ఉన్నాయి. కాని వాటిని అమలుపరచడానికి అవసరమైన డబ్బు కాని, ప్రణాళిక కాని, కావలసిన సహకారం కాని లేదు. మనకేమైనా లోన్ ఇస్తున్నారా? మనకేమైనా గ్రాంటు ఇస్తున్నారా? లేకపోతే కేంద్రం వసూలు చేసే పన్నులలో వాటా ఇస్తున్నారా? లేక డైరెక్ట్‌గా ఇన్వెస్ట్‌మెంట్ చేస్తున్నారా? లేక ప్రపంచ బ్యాంకు లోను ఇస్తుందా? Where we are getting the funds to a tune of Rs.1.13 lakh crore tell me?

4.30 PM

ప్రభుత్వం జీరో బేస్డ్ బడ్జెట్, పన్నులు వేసే బడ్జెట్ లేదన్నారు. పన్నులు వేయక, కేంద్రం సహాయం చేయక, గ్రాంట్స్ రాక, ఈ లక్షా పదమూడు వేల కోట్లను ఎలా సమీకరిస్తారనేదానిపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. As there is a big gap. ఆ గ్యాప్‌లను ఫిలప్ చేయకపోతే, పిట్టలదొర చెప్పిన కథ మాదిరిగా – అక్కడ చెరువు కట్టిస్తా, ఇక్కడ మసీదు, పక్కన గుడి, రేపు గంట కొడతా, వర్షం పడుతుందనే విధంగానే ఉంటుంది. దీనికి assist చేస్తూ, support చేస్తూ, ఒక projection గనక మనం ఇవ్వలేకపోతే, మనం ఎక్కడనుండి expect చేస్తున్నామనేది ప్రజలకు చెప్పలేకపోతే ఇంతకుముందు నేను చెప్పిన మాదిరిగానే ఉంటుంది. కాబట్టి, నేను కోరేదేమంటే, ప్రత్యేక హోదా గురించి గానీ, ఇచ్చిన హామీల గురించి గానీ స్పష్టంగా చెప్పాలి. అసలు బడ్జెట్ లోటు అనేది చట్టంలోనే ఉన్నది కదా! గవర్నరుగారు చెప్పినదాంట్లో రూ.15,000కోట్లు ఇస్తామన్నారు కదా! ఆ బడ్జెట్‌లోనూ ఇవ్వలేదు, ఈ బడ్జెట్‌లోనూ ఇవ్వలేదు. మనం అంత తేలికగా

కనబడుతున్నామా? అసలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమంటే కేంద్రానికి లెక్కలేదా? కేంద్ర ప్రభుత్వం మనలను ఇంత అవమానం చేస్తుంటే, సహించి కూర్చోవాల్సిన అవసరం ఉందా? మీరు ముందు ఉండండి, వెనక మేముంటామని చెబుతుంటే కూడా ఈ ప్రభుత్వం ముందుకెళ్లడానికి సిగ్గు పడుతుంటే ఏం చేస్తామధ్యక్షా? ఈ ప్రభుత్వం మీద మాకు సందేహాలు వస్తున్నాయి. మీ మీద మాకు, మా మీద మీకు సందేహాలు వస్తే పెద్ద ఇబ్బంది లేదు, నష్టపోయి, రాష్ట్రం విడిపోయి, వెనకబడిపోయి రాష్ట్రం దిక్కు దివాణం లేకుండా ఉన్న ఈ రాష్ట్రం ఈశాన్య రాష్ట్రాల స్థాయికి వెళ్లిపోతుందోనని మరేమవుతుందో తెలియదు. దక్షిణాది రాష్ట్రాలలో మన రాష్ట్రం పూర్తిగా వెనకబడిన రాష్ట్రంగా ఉండే పరిస్థితి ఏర్పడుతున్నది.

బిసిలలో కాపులను కూడా కలుపుతామని చెప్పారు. ఇప్పుడు సుప్రీంకోర్టు జాట్లకు సంబంధించిన అంశాన్ని కొట్టివేసింది. మరి బిసిల సంగతేమిటి? ఇదంతా ఎన్నికలు, ఓట్ల సందర్భంగా రాజకీయ నాయకులు చేసిన వాగ్దానాలు, వ్యవహారంగా ఉన్నది. Unscientific గా మారుతున్న modern systems, economic systems లను దృష్టిలో పెట్టుకోకుండా ఎన్నికల రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని చేసేవి చెల్లనేరవు అని జాట్లకు సంబంధించిన అంశాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. మరి ఇప్పుడు బిసిలకు సంబంధించినది ఏం చేద్దాము? Public Private Partnership తో ఒకటి, కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులతో ఒకటి, ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ వస్తే ఒకటి, ఇటువంటి వాటితో మనం ముందుకు పోవాలని అనుకున్నాము. కేంద్రప్రభుత్వం ఆల్రెడీ బొక్క పెట్టేసింది. ప్రత్యేక హోదా ఇవ్వకపోతే పిపిపి విధానంలో ఎవరూ ముందుకు రారు. వాళ్లకేమైనా ఇన్‌కంటాక్స్‌లో కన్సెషన్ ఉందా, కాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌లో కన్సెషన్ ఉందా, లేదా సేల్స్ టాక్స్‌లో కన్సెషన్ ఉందా? ఇటువంటి కన్సెషన్స్ ఏమీ లేనప్పుడు why should he come here? మనమే పెట్టుబడిదారులమైతే, మనమే ఇన్వెస్ట్‌మెంట్స్ చేసేవాళ్లమైతే ఆంధ్రా ప్రాంతం నుండి వచ్చి అంతా హైదరాబాదులో ఎందుకు పెట్టుబడి పెట్టారు? విశాఖపట్టణంలోనో, విజయవాడలోనో, తిరుపతి, అనంతపురంలోనో పెట్టి ఉండవచ్చు కదా! నా పాయింట్ ఏమిటంటే, ప్రభుత్వం ఇచ్చే క్లారిఫికేషన్లలో, ప్రకటనలలో స్పష్టత ఉండాలి.

చివరిగా ఆర్థిక మంత్రిగారికి నేను మనవిచేసేదేమంటే, ఎమ్ఎల్ఏల పరిస్థితి ఎలా ఉందో నాకు తెలియదు కానీ, ఎమ్ఎల్‌సిల పరిస్థితి ఘోరంగా ఉన్నది సార్. జిల్లా సమావేశాలన్నీ రద్దు చేశారు. పాలసీ నిర్ణయం అన్నారు బాగానే ఉంది. ఇక మేము ఎక్కడకు పోవాలి, మమ్మల్ని ఎవరు పిలుస్తారు? ఎవరూ పిలిచే ప్రసక్తే లేదు. జిల్లాలలో ఉండే అడ్వైజరీ కౌన్సిల్స్, లాండ్ అలాట్‌మెంట్ కమిటీలలో కూడా మాకు స్థానం లేకుండా ఉంది. Constituency Development Fundకి సంబంధించి ప్రభుత్వం ఒక విషయాన్ని గమనించాలి. ఎందుకంటే, గతంలో ఇరు పార్టీల వారు అటు ఇటు కూర్చున్నప్పుడు తెలుగుదేశం పార్టీ వారు ఏమన్నారంటే, కేంద్రంలో ఉండే ఎమ్.పి.లకు రూ.5 కోట్లు మనకు ముష్టిగా కోటి రూపాయలు ఇస్తారా, ఎట్టి పరిస్థితులలో వీలు కాదు, మూడు కోట్లు ఇచ్చి తీరాల్సిందేనని బల్లలు గుద్ది మరీ చెప్పారు. అప్పుడు కుడివైపు కూర్చున్న కాంగ్రెస్ పార్టీ వారు కూడా చప్పట్లు కొట్టారు. అందరం సంతకాలు పెట్టి అప్పుడున్న ముఖ్యమంత్రిగారికి ఇచ్చాము. ఇవన్నీ చేసి, ఇప్పుడు తెలుగుదేశం పార్టీనే అధికారంలోకి వచ్చి, గరిటె మీ చేతికి వచ్చిన తరువాత ఈ విధంగా చేస్తే ఎలా? కోటి రూపాయలు కాకపోతే పది లక్షలు ఇవ్వండి, అసలు మొత్తానికే ఎత్తేస్తే ఎలా? ఇది అన్యాయం కదా! ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నిటికీ తరువాత కమిటీలు వేసి కత్తెరలు పెట్టేశారు. అదేమంటే, ఖాళీ పాత్ర చూపించారు. గతంలో తెలుగుదేశం పార్టీ

మా పక్కన ఉన్నప్పుడు చేసిన డిమాండ్లన్నీ ఇప్పుడు మేము అడుగుతుంటే మొత్తానికే తిప్పి చూపిస్తున్నారు. ఇదెట్లా సార్? ఎమ్ఎల్ఏ, ఎమ్ఎల్సిలకు గత ప్రభుత్వంలో ఉన్నవాటిని కొనసాగించకపోతే, మమ్మల్ని ఎవరూ రూపాయి అడిగేవాడు లేడు, ఏ ఆఫీసరూ మమ్మల్ని పిలిచేది లేదు. ఈ పరిస్థితి మాకు అవమానకరంగా ఉన్నది కాబట్టి ప్రభుత్వం తప్పనిసరిగా ఈ విషయంపై ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : సార్, ఇక్కడ రెండు విషయాలు. One is status and the other is financial matter. స్టేటస్కు సంబంధించినంతవరకూ ఎమ్ఎల్ఏలకు ఏవిధమైన స్టాటస్ ఉంటుందో, ఎమ్ఎల్సిలకు కూడా అదే స్టేటస్ను maintainచేయడానికి తప్పకుండా consider చేస్తాము. పాజిటివ్గా ఆలోచిస్తాము. Financial status కూడా చూస్తే, financial benefits ఎమ్ఎల్ఏలకు లేవు, ఎమ్ఎల్సిలకు కూడా లేవు. ఈ సంవత్సరం ఇవ్వదల్చుకోలేదు. అందులో అనుమానం లేదు. గతంలో నేను ఉన్నప్పుడు ఎప్పుడు అడిగారో నాకు తెలియదు. నేను ఉన్నప్పుడు అడగలేదు. నేను సపోర్టు చేయలేదు. Financialగా strength ఉంది కాబట్టి అప్పుడు ACDP స్కీము పెట్టారు. ఇప్పుడు ACDP కష్టంగా ఉంది. అందుకనే SDF పెట్టారు. దానిని ఆ ప్రభుత్వం కూడా పెట్టింది దానినే కంటిన్యూ చేస్తున్నాము. గత సంవత్సరం అది కూడా ఇవ్వలేదు. రెండవ విషయం బిసిల కేటగిరీలో కాపులను ఇన్క్లూడ్ చేయడం గురించి గౌరవ సభ్యులు ప్రస్తావించారు. In principal కాపులను బిసిలలో ఇన్క్లూడ్ చేయవలసిన అవసరం ఉంది, చేస్తాము. మా ముఖ్యమంత్రిగారు పదేపదే చెప్పారు. కానీ, దీనికి ముందు ప్రొవిజన్ ఏమంటే, బిసి కమీషన్ వేయాలి. బిసి కమీషన్ సైంటిఫిక్గా ఎగ్జామిన్ చేయాల్సిన అవసరం ఉంది. బిసి కమీషన్ను constitute చేయడానికి ఫైల్స్ మూవ్ అవుతున్నాయి. కమీషన్ను వేసిన తరువాత వాళ్లు ఎగ్జామిన్ చేస్తారు. కొద్దిగా డిలే అయింది. కాదనడం లేదు. అయితే, ఇందుకు రిటైర్డ్ హైకోర్టు జడ్జి కావాలి. అందుకు సంబంధించి హైకోర్టు పంపించిన తరువాత కమీషన్ వేస్తాము. Financial implications తక్కువ ఉంటాయి కానీ, inclusions, exclusions చేయాలంటే రాజ్యాంగ ప్రకారంగా ఒక కమీషన్ వేయవలసిన అవసరం ఉంది. ఆ కమీషన్ సైంటిఫిక్గా, లీగల్గా కూడా ఎగ్జామిన్ చేసిన తరువాత రిపోర్టు ఇచ్చిన తరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

శ్రీ సింగం బసవపున్నయ్య : సాధారణంగా బడ్జెట్ పూర్తయిన తరువాత అందరికీ గిఫ్టులు ఇస్తారు. ఈసారి కూడా అవన్నీ ఉన్నాయా?

శ్రీ యనమల రామకృష్ణుడు : ఎవరి గిఫ్ట్ వాళ్లు తెచ్చుకోవడమేనండీ. ఏ గిఫ్ట్ లేదు. గిఫ్టులు లేవు, భోజనాలు లేవు. ప్రత్యేక హోదా గురించి సభ్యులు అడిగారు. ఇది hypothetical division. అందుచేత ప్రత్యేక హోదా తెచ్చుకోవాలని మాకూ ఉంది. కేంద్రానికి కూడా సహకరించాలని ఉన్నది. మా ఎమ్.పి.లు కూడా పార్లమెంట్లో ఉన్నారు. నిన్న, మొన్న బిజెపి వాళ్లు ఉన్నారు. వారు కూడా పర్స్యూ చేస్తున్నారు. మేము కూడా పర్స్యూ చేస్తున్నాము. ప్రతిపక్షం వారిది కూడా నేషనల్ పార్టీనే. రాజ్యసభలో, లోక్సభలో కూడా వారి మెంబర్స్ ఉన్నారు. వారు కూడా పర్స్యూ చేయవచ్చు. సోనియాగాంధీ గారు నిన్న స్టేట్మెంట్ ఇచ్చారు. అందుచేత ఎవరికి వారే పర్స్యూ చేస్తున్నారు. Hypothetical గా రాలేదని అనుకోవడం కంటే వస్తుందనే hope ఉన్నప్పుడు దాని గురించి పెద్దగా ఆలోచించవలసిన అవసరం లేదు. పట్టిసీమ మీద రామచంద్రయ్యగారిని కన్సెంట్ ఇవ్వమంటే ఇస్తారా? ఆయన పాలసీ ఆయనకుంది, మా పాలసీ మాకుంది.

శ్రీ సి. రామచంద్రయ్య : నీళ్లిస్తామంటే తప్పకుండా ఇస్తాము.

శ్రీ యనమల రామకృష్ణుడు : కండిషన్ పెడుతున్నారాయన. పొలిటికల్ పార్టీ కన్సెంట్ అనేది కష్టమైనటువంటిది. Consultation చేయడమనేది ప్రజాస్వామ్యంలో it's a normal practice.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again on 20th March, 2015 at 10.00 a.m.

(The House, then adjourned at 4.38 p.m. to meet again at 10.00 a.m. on Friday, the 20th March, 2015).

* * *